RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :209 బుధవారం , నవంబర్ 19, 2025, పేజీలు -20 వెల :5/-

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

## ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత హిడ్మా హతం
## ఎదురుకాల్పుల్లో మొత్తం ఆరుగురు మావోల హతం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేకమంది లొంగిపోగా, పలువురు అగ్రేతలు పోలీస్ తూటాలకు బలయ్యారు. తాజాగా మరో అగ్రనేత హిడ్మా సైతం నేలకొరిగాడు. వచ్చే మార్చి లోగా నక్సల్స్‌ను అంతం చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనకుఅనుగుణంగా ఆపరేషన్ కగార్‌తో బలగాలు దూసుకు పోతున్నాయి. తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో -మిగతా2లో

# తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చడమే నా లక్ష్యం



●అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో కీలక ఒప్పందం..
●భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కృషి..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారతదేశమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్ 2047 అనుగుణంగా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా దేశాన్ని తీర్చిదిద్దాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ని కోరారు. అనుమతులు వేగంగా జారీ చేయాలి.. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన అనుమతులు వేగంగా జారీ చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఇవాళ(హైదరాబాద్)లో అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టర్స్ రీజనల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్, గోదావరి జలాల తరలింపు, మూసీ ప్రక్షాళనతో పాటు వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర మిగతా2లో

# తెలంగాణకు మరోసారి జాతీయ స్థాయిలో అవార్డుల పంట

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు - 2024లో జాతీయ స్థాయిలోతెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం- 2024లో ప్రారంభించినఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 2లో

# నేరడిగొండలో కొనుగోలు కేంద్రాల పరిశీలన

## అధైర్యపడకండి... అన్నదాతలకు అండగా ఉంటాం
## మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్న కేటీఆర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రైతులు ఎవరూ అధైర్య పడకండి, మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఎల్లవేళలా అండగా ఉంటామని రైతులకు కేటీఆర్ ధైర్యం చెప్పారు. మళ్ళీ బీఆర్ఎస్సే అధికారంలోకి వస్తుంది.. రైతుల సమస్యలు పరిష్కారం చేస్తామని ఆయన అన్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని కేటీఆర్ గుర్తుచేశారు.ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ -మిగతా2లో

# ఆల్మట్టి ఎత్తు పెంచితే తెలంగాణ ప్రయోజనాలకు దెబ్బ: ఉత్తమ్ కుమార్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జలశక్తి మంత్రిత్వశాఖలో తెలంగాణకు చెందిన పలు ప్రాజెక్టులు పెండింగ్ ఉన్నాయని.. వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరినట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమయ్యారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కి 90 టీఎంసీల నీరు కేటాయించాలని గతంలో కోరామని చెప్పారు. తొలి దశలో మైనర్ ఇరిగేషన్ల ప్రాజెక్టుల కింద ఉన్న 45 టీఎంసీలకు వెంటనే అనుమతులు ఇవ్వాలి కోరామన్నారు.సమ్మక్క - సాగర్ ప్రాజెక్టుపై లేవనెత్తిన అభ్యంతరాలను ఇప్పటికి నివృత్తి చేశామని.. అందుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని-2లో






# పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

ఢిల్లీకి వెళ్లి పత్తి సమస్యలు ప్రధానికి తెలిపాలి లేదంటే సిఎం ఇంటిముందే పత్తిపోసి ధర్నా చేస్తా
వరంగల్ ఎనుమాముల మార్కెట్ సందర్శించిన హరీష్ రావు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతు -మిగతా12లో

# తుమ్మల లాంటి నేతలను వదులుకోవడం తప్పే



అందుకే బిఆర్ఎస్ మూడోసారి మట్టి కరిచింది
తెలంగాణలో ప్రతిపక్షం అన్నింటా ఫెయిల్
ఇప్పుడా బాధ్యతను జాగృతి పోషిస్తుంది
ఖమ్మంలో మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించటంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరావును బీఆర్ఎస్ వదులుకోవడంతోనే మూడోసారి అధికారంలోకి రాకుండా పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. తుమ్మల బయటకు వెళ్లడంతోనే రాష్ట్రంలో గులాబీ పార్టీ పరిస్థితి తలకిందులైందన్నారు. తుమ్మల లాంటి నేతను బీఆర్ఎస్ వదులుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పే అని అన్నారు.తెలంగాణలో ప్రతిపక్షం ఫెయిల్ అయ్యిందని.. తన బాధ్యతను నిర్వర్తించలేకపోతోందని వ్యాఖ్యలు చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను భవిష్యత్తులో తాము పోషించబోతున్నామన్నారు. కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. 12లో

# చిన్న పిల్లల మిస్సింగ్ కేసులు

దత్తత నిబంధనలు సరళీకరించాలని సుప్రీం సూచన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇటీవల పలు రాష్ట్రాల్లో చిన్నారుల మిస్సింగ్ పై మీడియాలో వార్తలు సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో చిన్నారుల మిస్సింగ్‌పై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతి ఎనిమిది నిమిషాలకొక చిన్నారి మిస్ అవుతున్నారనే వార్తలు వస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న తెలిపారు. 2లో

# రాజధాని ఢిల్లీలో మరోమారు బాంబు బెదరింపులు

పాటియాల కోర్టు తదితర ప్రాంతాల్లో స్క్వాడ్ తనిఖీలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. రాజధానిలోని పలు కోర్టులు, పాఠశాలలే లక్ష్యంగా బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. సాకేత్ కోర్టు, పాటియాలా హౌస్ కోర్టు, తీస్ హజారీ కోర్టు సహా ఇతర జిల్లా కోర్టులకు మంగళవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి 2లో

# ఆత్మాహుతని సమర్థిస్తూ సంచలన వీడియో

బయటపడ్డ డాక్టర్ ఉమర్ నబీకి చెందిన వీడియో

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఢిల్లీ పేలుడు కేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీకి చెందిన సంచలన వీడియో బయటకు వచ్చింది. పేలుడుకు ముందు అతడు సూసైడ్ బాంబింగ్ గురించి -మిగతా2లో

# అర్బన్ నక్సల్స్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**



అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. వారిని చూసి మోసపోవద్దంటూ ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు. వారి మాటలు నమ్మి అమాయక,పేద ప్రజలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారకులని తెలిపారు. నక్సల్స్‌కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులని అభివర్ణించారు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. మరో 4 -మిగతా2లో




# హైదరాబాద్‌లో మరోమారు ఐటి దాడులు

పాస్తాహౌజ్, షాగ్ హౌజ్, మెహిఫిల్ హోటల్ లో అక్రమాలు
ప్రముఖ హోటల్ యజమానుల ఇళ్లల్లో సోదాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నగరంలో మరోసారి ఐటీ దాడులు కలకలం రేపింది. ప్రముఖ హోటళ్ల చైర్మన్‌లు, డైరెక్టర్ ఇళ్లలో సోదాలు చేపట్టారు. హైద్రాబాద్ కేంద్రంగా నడుస్తున్న హోటల్స్ బిజినెస్‌పై ఐటీ సోదాలు నిర్వహించారు. మొత్తం 30 చోట్ల ఏకకాలంలో ఇన్కమ్ టాక్స్ అధికారులు సోదాలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగ్ మౌస్, మేహిఫెల్ హోటల్లో యజమానుల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. -మిగతా2లో

## నేరడిగొండలో కొనుగోలు కేంద్రాల పరిశీలన

-మొదటిపేజీ **తరువాయి:** ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, రైతుల సమస్యలను పరిష్కరిస్తుందని కేటీఆర్ అన్నారు. రైతులు అధైర్య పడకూడదని, రైతులకు అండగా బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేసీఆర్ ఎల్లావేళలా అండగా ఉంటారని అన్నదాతలకు ధైర్యం చెప్పారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని గుర్తుచేశారు. పండించిన పంట కొనే దిక్కులేక, పట్టించుకొనే నాథుడు లేక సంక్షోభంలో చిక్కుకున్న రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. మద్దతు ధర అందక దగాపడ్డ రైతులకు భరోసా ఇచ్చేందుకు పోరుబాట పట్టేందుకు సన్నద్ధమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో రాష్ట్రంలో రైతులు పడుతున్న అష్టకష్టాలను ఎలుగెత్తి చాటాలని నిశ్చయించింది. ఇందులో భాగంగా కేటీఆర్ ఆదిలాబాద్ పత్తి మార్కెట్ యార్డును సందర్శించారు. బోథ్ నియోజకవర్గంలోని నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, బాల్క సుమన్, దివాకర్ రావు, కోనేరు కోనప్ప తదితరులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లల మిస్సింగ్ కేసులు

-మొదటిపేజీ **తరువాయి:** ఈ క్రమంలో దత్తత నిబంధనలు సరళీకృతం చేయాలని సూచించారు. పిల్లల దత్తత నిబంధనలు కఠినతరంగా ఉండటం వల్ల అక్రమ పద్ధతుల్లో దత్తత తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు నాగరత్న. చిన్నారుల మిస్సింగ్ అంశంపై జిల్లాకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని గత విచారణలో సూచించింది సుప్రీంకోర్టు. తెలంగాణలో అక్రమ దత్తత వ్యవహారంలో పలు కేసులు బయటకు వచ్చాయని న్యాయవాది గుర్తుచేశారు. ఈ విషయంపై అన్ని రాష్ట్రాలతో సమావేశాలు నిర్వహించేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరారు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి.

## రాజధాని ఢిల్లీలో మరోమారు బాంబు బెదిరింపులు

-మొదటిపేజీ **తరువాయి:** అంతేకాదు నగరంలోని ద్వారకా, ప్రశాంత్ విహార్ ప్రాంతాల్లోని సీఆర్పీఎఫ్ పాఠశాలలను లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బృందాలుగా విడిపోయి కోర్టులు, పాఠశాలల ప్రాంగణాలకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కోర్టు ప్రాంగణాలతోపాటూ పాఠశాలలను ఖాళీ చేయించిన అధికారులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అంతేకాదు, నగరంలోని అన్ని జిల్లా కోర్టుల్లోని సిబ్బందిని అప్రమత్తం చేసి భద్రతా తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఈ బెదిరింపు మెయిల్‌పై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజధానిలో భారీ ఉగ్ర కుట్రకు ప్లాన్ అంటూ వార్తలు వస్తున్న వేళ బాంబు బెదిరింపులు కలకలం రేపాయి.

## ఆత్మాహుతని సమర్థిస్తూ సంచలన వీడియో

-మొదటిపేజీ **తరువాయి:** ఢిల్లీ పేలుడు కేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీకి చెందిన సంచలన వీడియో బయటకు వచ్చింది. పేలుడుకు ముందు అతడు సూసైడ్ బాంబింగ్ గురించి మాట్లాడాడు. అందులో అతడు ఆత్మాహుతి దాడిని సమర్థిస్తూ మాట్లాడాడు. సూసైడ్ బాంబింగ్ గురించి అందరూ తప్పుగా అర్థం చేసుకుంటారని.. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. 'ఆత్మాహుతి బాంబు దాడికి వ్యతిరేకంగా అనేక వాదనలు ఉన్నాయి. మరణంపై ఉన్న సహజ అంచనాలకు వ్యతిరేకంగా ఓ వ్యక్తి నిర్దిష్ట సమయంలో, నిర్దిష్ట ప్రదేశంలో కచ్చితంగా చనిపోతాడని భావించడాన్ని బలిదాన ఆపరేషన్ అంటారు' అంటూ ఉమర్ ఆ వీడియోలో వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వీడియో సంచలనం రేపుతోంది.

## హైదరాబాద్‌లో మరోమారు ఐటి దాడులు

-మొదటిపేజీ **తరువాయి:** నగరంలో మరోసారి ఐటీ దాడులు కలకలం రేపింది. ప్రముఖ హోటళ్ల చైర్మన్‌లు, డైరెక్టర్ ఇళ్లలో సోదాలు చేపట్టారు. హైద్రాబాద్ కేంద్రంగా నడుస్తున్న హోటల్స్ బిజినెస్‌పై ఐటీ సోదాలు నిర్వహించారు. మొత్తం 30 చోట్ల ఏకకాలంలో ఇన్కమ్ టాక్స్ అధికారులు సోదాలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగ్ హౌస్, మేహిఫెల్ హోటల్లో యజమానుల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగౌస్ , మేహిఫెల్ హోటల్స్ ప్రతి ఏటా వందల కోట్లు వ్యాపారం చేస్తున్నాయి. ఈ హోటల్స్ ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారుల తనిఖీలు కొనసాగాయి. రాజేంద్రనగర్‌లోని పిస్తా హౌస్ ఓనర్ మహమ్మద్ మజీద్, మహమ్మద్ ముస్తాన్ ఇళ్లల్లో ఐటీ అధికారులు సోదాలు చేసారు. ఈ క్రమంలో రికార్డుల్లో చూపిన ఆదాయం, నిజమైన ఆదాయం మధ్య వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హవాలా, నకిలీ లావాదేవులు, అనుమానాస్పద ట్రాన్సాక్షన్ ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ట్యాక్స్ చెల్లింపులో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. పిస్తా హౌస్ ఓనర్ మజీద్ నివాసంలో ఆరు బృందాలు సోదాలు జరుపుతున్నాయి. పిస్తా హౌస్‌లో పనిచేసే వర్కర్ల ఇళ్లల్లోనూ, వర్కర్లకు కల్పించిన వసతి నివాసాల్లోనూ సోదాలు జరుగుతున్నాయి. వారికి సంబంధించిన ఫోన్లు, కంప్యూటర్లను ఐటీ అధికారులు చెక్ చేశారు. ఫోన్లలో, కంప్యూటర్లో ఉన్న డేటాను ఐటీ శాఖకు సంబంధించిన హ్యాకర్లు విశ్లేషిస్తున్నారు. అయితే పిస్తా హౌస్ అకౌంటెంట్ మాత్రం అందుబాటులోకి రాని పరిస్థితి. బినామీల పేర్లతో ఆస్తులు ఉన్నట్లు ఆరోపణల నేపథ్యంలో వర్కర్ల ఇళ్లలోనూ సోదాలు జరుగుతున్నాయి. సోదాల్లో కీలకమైన డాక్యుమెంట్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కంప్యూటర్ కి సంబంధించిన హార్డ్ డిస్కులు, కీలక పత్రాన్ని సీజ్ చేశారు. అంతే కాకుండా వర్కర్ల నుంచి ఐటీ అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు సమాచారం. కాగా.. సుమారు 600 మంది పైగా ఐటీ అధికారులు 30 బృందాలుగా ఏర్పడి నగరంలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు జరిపారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

-మొదటిపేజీ **తరువాయి:** మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నారు. హిడ్మాపై కోటి, ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉన్నాయి. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామంలో జన్మించిన మద్వి హిడ్మా.. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా ఎదిగారు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరుపొందారు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళవారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు-భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య, అనుచరులతో కలిపి మొత్తం ఆరుగురు ఈ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పర్వతి గ్రామానికి చెందిన స్థానిక మూరియా తెగకు చెందిన వ్యక్తి . 1981వ సంవత్సరంలో జన్మించిన హిడ్మా 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. 2000 ప్రారంభంలో మావోయిస్ట్ ఉద్యమంలో చేరి, క్రమంగా అగ్రస్థానానికి ఎదిగాడు. ప్రస్తుతం సీపీఐ (మావోయిస్ట్), పీఎల్‌జీఏ బెటాలియన్ 1 కమాండర్‌గా దండకారణ్య ప్రాంతంలో (ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, దంతేవాడ ప్రాంతాలు) పనిచేస్తున్నాడు. 2010లో జరిగిన దంతేవాడ దాడి (76 సీర్పీఎఫ్ సిబ్బంది హతం), 2013 జీరామ్ ఘాటి నరమేధం వంటి పలు పెద్ద దాడుల్లో ప్రధాన సూత్రధారి హిడ్మా అని ఆరోపణలు ఉన్నాయి. ఏడాది హిడ్మా సీపీఐ (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీగా పదోన్నతి పొందినట్లు పోలీసుల వద్ద సమాచారం ఉంది. హిడ్మాను పట్టుకోవడం కోసం పోలీసులు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ప్రకటించారు. అడవుల భౌగోళిక పరిజ్ఞానం, గెరిల్లా యుద్ధ వ్యూహాలు, స్థానిక నెట్‌వర్క్‌లను ఉపయోగించడంలో హిడ్మా సిద్ధహస్తుడు. దీంతో అతడిని భద్రతా దళాలు చాలా కాలం పట్టుకోలేకపోయాయి 2004 నుంచి ఇప్పటివరకు అతను 20కి పైగా ప్రధాన దాడుల్లో పాల్గొన్నట్లు భద్రతా సంస్థలు అంచనా వేస్తున్నాయి. వేలాది మంది సిబ్బందితో పెద్ద ఎత్తున చేపట్టిన ఆపరేషన్లు కూడా హిడ్మాను పట్టుకోలేకపోయాయి. ఎట్టకేలకు మారేడుమిల్లి అటవీ ప్రాంతాల్లో హిడ్మా, అతడి అనుచరులు షెల్టర్ తీసుకున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు చిక్కింది. భద్రతా బలగాలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో హిడ్మాతో సహా ఆరుగురు మరణించినట్టు పోలీసులు తెలిపారు.

# తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చడమే నా లక్ష్యం

-మొదటిపేజీ **తరువాయి:** మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్, గోదావరి జలాల తరలింపు, మూసీ ప్రక్షాళనతో పాటు వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని సూచించారు. రాబోయే ఏడాదిలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను హైదరాబాద్ నగరంలో తీసుకురావాలని ప్రణాళికలు వేస్తున్నామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేయబోతున్నామని తెలిపారు. 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా, 2047 నాటికి మూడో ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. దేశ ఎకానమీలో 10 శాతం ఎకానమీని తెలంగాణ నుంచి అందించాలని భావిస్తున్నామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

**భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కృషి..**

హైదరాబాద్ నగర అభివృద్ధితో పాటు తాము భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో డ్రై పోర్టు ఏర్పాటు చేయాలనే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. తమ పోటీ ఇతర రాష్ట్రాల నగరాలతో కాదని.. తమ పోటీ సింగపూర్, టోక్యో, న్యూయార్క్ నగరాలతో ఉంటుందని.. ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో కీలక ఒప్పందం...**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో అవగాహన ఒప్పందాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంతో ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందనుంది అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి ఐడీఈఏ అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందించనుంది. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి తమప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్‌గా తీర్చి దిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఓఎల్ అధ్యక్షుడు పీటర్ స్కాట్‌కు వివరించారు ముఖ్యమంత్రి. ఈ సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు అండ్ సీఈవో పీటర్ స్కాట్ , ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఘంటా చక్రపాణి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మరోసారి జాతీయ స్థాయిలో అవార్డుల పంట

-మొదటిపేజీ **తరువాయి:** జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు- 2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం- 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేంద్రప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ-1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ-2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి. కేటగిరీ-3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీశ్‌కు కూడా అవార్డు దక్కింది. ఈ మేరకు పౌర సంబంధాల అధికారి, తెలంగాణ సమాచార కేంద్రం న్యూఢిల్లీ ద్వారా ఈ ప్రకటన జారీ చేశారు.

**అవార్డుల వివరాలివే..**

డా.శ్రీజన, ఐఏఎస్, పీఆర్, ఆర్డీ కమిషనర్ కే.అశోక్ కుమార్ రెడ్డి, ఎండీ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డ్ రాజర్షి షా, ఐఏఎస్, కలెక్టర్, ఆదిలాబాద్ జే.శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్, నల్గొండ కుమార్ దీపక్, ఐఏఎస్, కలెక్టర్, మంచిర్యాల డాక్టర్ సత్యశారద, ఐఏఎస్, కలెక్టర్, వరంగల్ అభిలాష అభినవ్, ఐఏఎస్, కలెక్టర్, నిర్మల్ రిజ్వాన్ భాషా షేక్, ఐఏఎస్, కలెక్టర్, జనగామ జితేష్ వీ పాటిల్, ఐఏఎస్, భద్రాద్రి కొత్తగూడెం బి.విజయేందిర, ఐఏఎస్, కలెక్టర్, మహబూబ్ నగర్.

# ఆల్మట్టి ఎత్తు పెంచితే తెలంగాణ ప్రయోజనాలకు దెబ్బ: ఉత్తమ్ కుమార్ రెడ్డి

-మొదటిపేజీ **తరువాయి:** సమ్మక్క - సారక్క ప్రాజెక్ట్‌కు గోదావరి నీటి కేటాయింపులు చేయాలని కూడా అడిగినట్లు చెప్పారు. సెంట్రల్ వాటర్ కమిషన్‌ను సమ్మక్క - సారక్కకు అనుమతులు ఇవ్వాలని కోరామన్నారు. బ్రిజేష్ ట్రిబ్యునల్, కృష్ణా ట్రిబ్యునల్ 2 ఏపీ ,తెలంగాణ మధ్య 811 టీఎంసీలు కేటాయించారని.. కానీ అది ముందుకు సాగడం లేదని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పున: పంపిణీపై ట్రిబ్యునల్ 2 విచారణ త్వరగా పూర్తి అయ్యేలా కేంద్రం చొరవ చూపాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. గోదావరి మిగులు జలాలపై ఎవరికి హక్కు లేదని కుండ బద్దలు కొట్టారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు డీపీఆర్ పిలిచిన టెండర్లు రద్దు చేసినా మరొక పేరుతో ఏపీ ప్రాజెక్టును చేపట్టే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం - బనకచర్లకు ఫ్రీ ఫిజిబులిటి రిపోర్ట్‌ను ఏపీ ప్రభుత్వం సబ్మిట్ చేసిందని.. తమ పిర్యాదు చేయడంతో దాన్ని టెండర్ రద్దు చేశారని గుర్తు చేశారు. బనకచర్ల ప్రాజెక్టు పూర్తిగా ఇల్లీగల్.. తమ ఫిర్యాదుతో ఈ ప్రాజెక్టు ఆగిపోయిందన్నారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు సైతం వ్యతిరేకిస్తున్నాయని గుర్తు చేశారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని గతంలో కేంద్ర ప్రభుత్వాన్ని తాము కోరామన్నారు. ఆల్మట్టి ఎత్తును పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వం భూసేకరణ చేపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని దాన్ని అడ్డుకోవాలన్నారు. ఆల్మట్టి ఎత్తు 512 అడుగులకు మించి నిర్మాణం చేయకూడదని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు జరీ చేసిందని తెలిపారు. ఆల్మట్టి డ్యాం హైట్ పెంచితే తెలంగాణ ప్రజల ప్రయోజనాలు దెబ్బ తింటాయన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంచకుండా కర్ణాటకను కట్టడి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఉత్తమ్ సూచించారు. అందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు అందజేశామని వివరించారు. 20 నెలల క్రితం రాష్ట్రంలో చేపట్టిన ఇరిగేషన్ పనులకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరామన్నారు. కేంద్ర జల శక్తి సూచన మేరకు.. దేవాదుల ప్రాజెక్టు మినహా అన్ని ప్రాజెక్టులు ఆపేశామని గుర్తు చేశారు. సీడబ్ల్యూసీ నుంచి ప్రాజెక్టులకు పెట్టుబడుల అనుమతులు ఇప్పించాలని కోరామన్నారు. పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో చేపట్టే పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు ఇవ్వాలని కొన్ని ప్రతిపాదనలు చేశామని తెలిపారు. సాంకేతికంగా, ఆర్థికంగా నాలుగు ప్రాజెక్టులు అనుకూలంగా ఉన్నాయన్నారు. ముక్తేశ్వర్ చిన్న (కాళేశ్వరం ), చనాకా కొరాట బ్యారేజ్ కెనాల్, మోదీ కుంట వాగు ప్రాజెక్టు, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులు.. వాటికి ఆర్థిక అనుమతులు మంజూరు కావాల్సి ఉందన్నారు. తెలంగాణ, ఏపీ విభజన చట్టం ప్రకారం బోర్డుకు అధికారం ఇచ్చారని మంత్రి ఉత్తమ్ కుమార్ తెలిపారు. టెలిమెట్రి పెట్టాలని కేంద్రాన్ని కోరామన్నారు. దీనిలో కొంత పురోగతి సాధించినట్లు చెప్పారు. తొలి దశలో 18 టెలిమెట్రీలు పూర్తయ్యాయని చెప్పారు. రెండో దశ కింద 9 టెలిమెట్రీలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మూడో దశ కింద మరో 11 టెలిమెట్రిలు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. రెండు, మూడు దశల్లో కేఆర్‌బీఎంకి ఆదేశాలు ఇచ్చి టెలిమెట్రి పెట్టాలని కేంద్ర జల శక్తి మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. దీని వల్ల అంతర్ రాష్ట్రాల జల వివాదాలు జరగకుండా ఉంటాయని మంత్రి ఉత్తమ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# అర్బన్ నక్సల్స్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

-మొదటిపేజీ **తరువాయి:** మరో 4 నెలల గడువు మాత్రమే ఉదంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన గుర్తు చేశారు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దీనిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, అగ్రనేత హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం రంప చోడవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంతో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు 2026 మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆపరేషన్ కగార్‌ను తెరపైకి తీసుకు వచ్చి.. మావోయిస్టులు లక్ష్యంగా వారి ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. దాంతో వేలాది మంది మావోయిస్టులు మరణించారు. వందలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మార్చి నెలాఖరు నాటికి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

# సీల్ టెండర్-బహిరంగ వేలం ప్రకటన

**-శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం-నల్లగొండ గ్రామం**

**కొడిమ్యాల నవంబర్ 18.తెలంగాణ పత్రిక.**

జగిత్యాల జిల్లాకొడిమ్యాల మండలం, నల్లగొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థాన ఆవరణలో సీల్ టెండర్ బహిరంగ వేలం ద్వారా పాటలు స్వీకరించబడును.ఈ సందర్భంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా క్రింది విధంగా టెండర్లు, వేలాలు నిర్వహించబడును.వేలం వివరాలు & డిపాజిట్ సొమ్ము.(1).పట్టినామాలు, కోరమసాల అమ్ముకునే వేలం-డిపాజిట్: రూ. 1,00,000/- (2.)కొబ్బరి ముక్కలు ప్రోరు చేసుకునే (ప్రసాదం) వేలం - కాలపరిమితి: 27-01-2026 నుండి 02-02-2026 వరకు పైన తెలిపిన విధంగా డిపాజిట్ చెల్లించి ఆసక్తి గల వారు పాటలో పాల్గొనవచ్చును.టెండర్ ఫారంల విక్రయం.తేది: 26-11-2025 నుండి.ధర: రూ. 200/- టెండర్ ఫారమును పూరించి సీల్ చేసి 31-11-2025



ఉదయం 10:30 గంటల వరకు టెండర్ బాక్సులో వేయవలెను.బహిరంగ వేలం తేదీ.21-11-2025 ఉదయం 11:00 గంటలకు దేవస్థానంలో నిర్వహించబడును.సీల్ టెండర్ బహిరంగ వేలం ద్వారా ఏది ఎక్కువ పాట ఇస్తుందో, అది ప్రవేశపెట్టిన వారికి చేవార్ (కాంట్రాక్ట్ హక్కులు) ఇవ్వబడును.టెండర్ షరతులు పాట ప్రారంభానికి ముందు చదివి వినిపించబడును.ఇతర వివరాల కొరకు సదరు దేవస్థానం కార్యాలయంలో సంప్రదించగలరు.ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ లక్ష్మీ



నృసింహ స్వామి దేవస్థానం, నల్లగొండ గ్రామం, కొడిమ్యాల మండలం, జగిత్యాల జిల్లా.నోటీసు ప్రతులు పంపబడినవి.దేవాదాయ & ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ నోటీసు బోర్డు.గ్రామ పంచాయితీ, నల్లగొండ నోటీసు బోర్డు.తహాశీల్దార్ కార్యాలయం, కొడిమ్యాల మండల అభివృద్ధి కార్యాలయం, కొడిమ్యాల.సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,కొడిమ్యాలుసంబంధిత రోజు బందోబస్తు ఏర్పాటుకు అభ్యర్థించబడినది.

# వెల్గటూర్ ఎంపిడీఓ ను సన్మానం చేసిన బి ఆర్ ఎస్ నాయకులు

**- అధ్యక్షులు రాంచందర్ గౌడ్**

**వెల్గటూర్ నవంబర్ 18(తెలంగాణ పత్రిక)**

వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన, పాడి వెంకట ప్రసాద్ ని వెల్గటూర్ మండల బా రా సా పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఏఎంసి చైర్మన్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొని వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జూపాక కుమార్,పత్తిపాక వెంకటేష్, మూగల సత్యం,గుండ జగదీశ్వర్,బందెల నరసయ్య గౌడ్, రంగు తిరుపతి గౌడ్, కొప్పుల సురేష్,గాగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కారుకూరి సత్తయ్య, అనుమాల తిరుపతి, గంగుల నగేష్, మెరుగు కొమురయ్య, రామిళ్ళ సనీల్, ధ్యావన పెల్లి ఎల్లయ్య, బాలసాని రవి, గాజుల బానేష్, బాలసాని సత్యం, బిడారి తిరుపతి, పోడేటి రవి, కుమ్మరి వెంకటేష్, ఎర్రోళ్ల మహేష్, మెరుగు అశోక్, కుదురుపాక అనిల్, ధ్యావన పెల్లి శివరాజం, బుద్ధసాని చంద్రయ్య, అల్లం శంకరయ్య, గుమ్ముల అజిత్, కుసనపల్లి రవి, ఎండి దస్తగిరి, కునమల్ల లింగమూర్తి, చొప్పదండి సంతోష్, కొత్త హరీష్, తనుగుల సంతోష్, భోగే రాజయ్య, చేపూరు జనార్ధన్, గాజుల అనిల్ , తరాల తిరుపతి, గూడ నగేష్ తదితరులు పాల్గొన్నారు.




# న్యాయం అడిగితే జైలుకేనా?
# జన్నారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బెదిరింపులు!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి నవంబర్ 18:**

మంచిర్యాల జిల్లా, జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడికి న్యాయం దక్కకపోగా, ఏకంగా స్టేషన్ అధికారి నుంచే ప్రాణభయం ఎదురవుతోంది. ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసిన దుర్గం లింగేశ్వర్ పై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపుతానని ఎస్సై బెదిరించడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టిస్తోంది. పోలీస్ స్టేషన్ దరఖాస్తుల స్వీకరణ కేంద్రంగా కాకుండా బెదిరింపుల అడ్డాగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**"మరోసారి స్టేషన్‌కు వస్తే జైలుకే" – ఎస్సై బెదిరింపులు!**

ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం లింగేశ్వర్ తమకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ జన్నారం పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే, న్యాయం చేయాల్సిన ఎస్సై (గొల్లపల్లి అనుషగా బాధితుడు పేర్కొన్నారు) బాధితుడినే బెదిరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. లింగేశ్వర్ ఆవేదన మేరకు...?"మరోసారి నువ్వు పోలీస్ స్టేషన్‌కి వచ్చి దరఖాస్తు ఇచ్చినావంటే, నీపై ఏదో ఒక కేసు వేసి జైలుకు పంపుతాను," అంటూ ఎస్సై మేడం తనను బెదిరించారని లింగేశ్వర్ ఆరోపిస్తున్నారు. న్యాయం కోసం ఫిర్యాదు చేయడమే నేరమా అన్నట్టుగా ఎస్సై బెదిరింపులకు పాల్పడటం, ప్రజాస్వామ్యంలో పౌరుల హక్కులను కాలరాసే విధంగా ఉందని మానవ హక్కుల సంఘాలు మండిపడుతున్నాయి. దరఖాస్తు చించి, ముఖంపై పడేసిన వైనం?ఇంతకుముందు, లింగేశ్వర్ ఇచ్చిన మరో దరఖాస్తును ఎస్సై చింపి ముఖంపై పడేసినట్లు బాధితుడు ఆరోపించారు. రైటర్ కానిస్టేబుల్ సైతం "ఎన్నిసార్లు ఇస్తావు? నీకు వేరే పని లేదా?" అంటూ దూషించి, నిందితుల నుంచి డబ్బులు తీసుకుని వారికి వత్తాసు పలికారని లింగేశ్వర్ తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఈ చర్యలు జన్నారం పోలీస్ స్టేషన్‌లో చట్టం కంటే వ్యక్తుల మాటే నెగ్గుతోందనే దానికి నిదర్శనమని స్పష్టమవుతోంది. ఉన్నతాధికారులకు, సీఎం ప్రజావాణికి ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం? పోలీస్ అధికారుల నుంచి బెదిరింపులు, అవమానాలు ఎదురైనా, లింగేశ్వర్ న్యాయం కోసం పోరాడుతున్నారు.? జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, విచారణకు ఆదేశిస్తూ డిసిపికి పంపారు.? అయినప్పటికీ, స్థానిక పోలీసులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, తాజాగా ఈ సమస్యను ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజాభవన్‌లో ఫిర్యాదు చేశారు.? ఉన్నతాధికారుల




ఆదేశాలు, ప్రజావాణి వేదికల ద్వారా ఎన్నిసార్లు విన్నవించినా... బాధితుడికి న్యాయం దక్కకపోవడం, పైగా పోలీసుల నుంచి బెదిరింపులు కొనసాగడం చూస్తుంటే, జన్నారం పోలీస్ అధికారులపై ఎవరు చర్యలు తీసుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. తక్షణమే ఉన్నత స్థాయిలో విచారణ జరిపి, లింగేశ్వర్‌కు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది.

# బద్ది పోచమ్మ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు





**వేములవాడ, నవంబర్,18,తెలంగాణ పత్రిక.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది.

# ' వదలని చలి ....జనాలు గజగజ'



**సదాశివనగర్, నవంబర్18(తెలంగాణ పత్రిక):**

సదాశివనగర్ మండలంలో చలి పులిలా గాలిస్తోంది.దీంతో ప్రజలు చలి మంటలు కాస్తున్నారు.తాజాగా సదాశివనగర్ మండలంలో పలు గ్రామాల్లో ఉష్ణోగ్రత లెవెల్స్ తీవ్రంగా పడిపోయాయి.ఓ పక్క మంచు దుప్పటి కప్పిస్తుంటే మరోపక్క చలి గజగజ వణికిస్తోందినవంబర్ మాసంలోనే చలి ఇంత తీవ్రతగా ఉంటే జనవరి,ఫిబ్రవరి మాసంలో చలి ఎంత తీవ్రంగా ఉంటుందోనని ప్రజలు భయభ్రాంతులకు గులవుతున్నారు.వర్కర్స్ వెచ్చదనం కోసం స్వెటర్స్ ధరించే పనులకు వెళుతున్నారు.ఇంకా రాను రాను చలి తీవ్రత మరింత ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెప్తున్నారు.చలి తీవ్రత దృష్ట్యా పిల్లలు,వృద్ధులు బయటకు వెళ్తే ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయని,బయటకి వెళ్లే సమయంలో క్యాప్లు,స్వెటర్స్ ధరించే వెళ్లాలని సూచిస్తున్నారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం





**తెలంగాణ దినపత్రిక : నవంబర్ 18. బోధన్ పట్టణం :**

బోధన్ పట్టణంలో తట్టికోట్ వార్డు నివాసకులైన గృహానికి ఆనుకొని ఉన్న విద్యుత్ ఇనుప స్తంభం ప్రమాదకరంగా ఉన్నదనీ ఆ ఇంటి నివాసకులు తెలుపుతూ గృహానికి ఈ విద్యుత్ ఇనుప స్తంభం వల్ల ఎర్తింగ్ వస్తుందని భయంతో గృహంలో ఉంటునమని ఆవేదాన్ని వ్యక్త చేశారు. స్థానిక విద్యుత్ అధికారులు. తట్టికోట్ వాడు ప్రాంతంలో పర్యవేక్షించి ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని గృహ నివాసకులు స్థానికులు ప్రజలు కోరుతున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు ఈ విషయాన్ని తెలియపర్చినా విన్నవించుకున్నా ప్రభుత్వ విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని తట్టికోట్ వార్డ్ ప్రజలు వాపోతున్నారు.

# కొనుగోలు కేంద్రాల పరిశీలన





**గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)**

పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం గుండాల మండల కేంద్రంతో పాటు అనంతా రం, బ్రాహ్మణపల్లి, సీతారాంపురం, వెల్మజాల గ్రామాల్లో తహాశీల్దార్ ఎస్. హరికృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి రైతులకు, నిర్వహణ సిబ్బంది కి పలు సూచన సలహాలు చేశారు.

# టీఎస్ యుటిఎఫ్12వ.మండల మహాసభలను విజయవంతం చేయండి

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 18:**




ఈనెల 19 తారీకు బుధవారం నేడు స్థానిక మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూర్ పాఠశాల కూరపాటి పాండురంగయ్య ప్రాంగణంలో నిర్వహించబోతున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) ఏన్కూర్ మండల శాఖ12వ. మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు ఉపాధ్యాయులను కోరారు. మండల అధ్యక్షులు బానోత్ రామచంద్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మహాసభకు ఉపాధ్యాయులు,సంఘ సభ్యులు,కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో హాజరై కమిటీ పనితీరుపై చర్చించాలని, భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకోవాలని, ఉపాధ్యాయులకు మంచి సర్వీస్ అందిస్తూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఎల్లవేళల కృషి చేయాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులు జె.పుల్లయ్య, శ్రీదేవి, రాఘవరావు, నరసింహారావు, శంకర్రావు, నాగేశ్వరరావుశ్యాం కుమార్, సింగ్యా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS

# చదువుతోనే పేదరికం దూరం

-బియ్యాల దినేష్



లక్షెట్టిపేట, నవంబర్ 18, తెలంగాణ పత్రిక:

చదువు తో విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతుంది అని యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఇన్చార్జి బియాల దినేష్ అన్నారు. మంగళవారం మండలంలోని వెంకట్రావుపేట జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ పంపిణీక చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే జామెంట్రీ బాక్స్ అందించిన ఫౌండేషన్ వారిని అభినందించారు. అనంతరం ఫౌండేషన్ ఇన్చార్జి బియ్యాల దినేష్ మాట్లాడుతూ.... చదువనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని చదువు మానవ జీవితంలో వెలుగును నింపుతుందన్నారు. చదువుతో పేదరికాన్ని దూరం చేయవచ్చని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మా వంతు సహాయంగా జామెంట్రీ బాక్స్ అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, గడ్డం మహేష్, తోట రవీందర్, వంశీ, సాయి, వాసు, ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 18



జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్,అంతర్గాం,తాటిపల్లి చలిగల్,మోరపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణ పరిస్థితిని,తూకం విధానాన్ని, మాయిశ్చర్ పరీక్షల నిర్వహణను సమీక్షించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా,వేగంగా కొనుగోలు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,అలాగే కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యంపై మాయిశ్చర్ శాతాన్ని తప్పనిసరిగా పరిశీలించి,ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే కొనుగోలు చేయాలి.కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలి. రైతులకు అవసరమైన సేవలు,తాగునీరు, బరువు యంత్రాల నిర్వహణ వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలి అని ఈ సందర్భంగా కలెక్టర్ తెలియజేశారు.

# "విన్నీ భాయ్" కిచెన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 18:

కూకట్‌పల్లి అల్విన్ కాలనీ ఫేజ్-1 చౌరస్తాలో ఈశ్వరి, భాస్కర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "విన్నీ భాయ్" కిచెన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ శనివారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు వినూత్న రుచులను అందిస్తూ "విన్నీ భాయ్" కిచెన్ ప్రజాదరణ పొందాలని ఆకాంక్షించారు. స్థానికులకు మంచి ఆహార సేవలను అందించడంలో ఈ కిచెన్ ప్రత్యేక గుర్తింపు సంపాదించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూర్గుబావి హన్మంత్ రావు, జైహింద్, బాబు గౌడ్, మహేందర్, విఘ్నేష్, శంకర్, శేఖర్, అల్లావుద్దీన్, విద్యాసాగర్, పాస్టర్లు జెర్మియా, క్రిస్టోఫర్, రాంకోటి నాయక్, సుమిత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ ఉచిత వైద్య శిబిరం

నవంబర్ 18 కొనిజర్ల ( తెలంగాణ పత్రిక)



కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామపంచాయతీ సెక్రెటరీ రవీందర్ ఆధ్వర్యంలో గ్రేస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఉచిత క్యాంప్ నిర్వహించారు పెద్దగోపతి గ్రామ ప్రజలు పాల్గొని అన్ని రకాల పరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రేస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి వైద్య నిపుణులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఏడుపాయలలో మంజీరా లో యువకుడి మృతదేహం లభ్యం

తెలంగాణ పత్రిక/, కొల్చారం/



పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుండి ఏడుపాయలకు వెళ్లే దారిలో హెలిపాడ్ సమీపంలో ఆదివారం సాయంత్రం మంజీరా నదిలో గల్లంతైన యువకుడి మృతదేహాన్ని మంగళవారం ఎన్డి ఆర్ ఎఫ్ బృందం సభ్యులు గుర్తించారు. హైదరాబాద్ లోనికి కోట్పల్లి హైదరాబాద్ లోనికి కూకట్పల్లి ప్రాంతంలో నివసిస్తూ తాపీ మేస్త్రి గా పనిచేసే కోటేశ్వరరావు తన స్నేహితులతో కలిసి ఆదివారం ఏడుపాయలకు వచ్చాడు. మంజీరా నదిలో స్నానానికి వెళ్లి నీటి ప్రవాహంలో కోటేశ్వరావు కొట్టుకపోవడంతో అప్పటినుండి పోలీసులు పోలీసులు జాలర్లు గాలించినప్పటికీ కోటేశ్వరరావు జాడ దొరకలేదు. సోమవారం మంగళవారం ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం సభ్యులు గాలించగా మంగళవారం నీటి మంజీరా నీటి ప్రవాహం తగ్గడంతో బండ రాళ్ల మధ్యలో కోటేశ్వరరావు మృతదేహం లభించింది. మృతుని భార్య రోహిణి ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్ మెదక్ రూరల్ సీఐ జార్జ్ లో కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి `రలించారు.

# 23న చలో ఉట్నూర్ బహిరంగ సభను విజయవంతం చేయండి

లక్షెట్టిపేట, నవంబర్18తెలంగాణ పత్రిక:



లంబాడలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్ తో ఈ నెల 23న చలో ఉట్నూర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి సంఘాల నాయకులు కోరారు. మంగళవారం లక్షెట్టిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదంతో గత 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నామన్నారు. వలస వచ్చిన లంబాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలనే ఏకైక డిమాండ్ తో ఈ నెల నవంబర్ 23న ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీఓ గ్రౌండ్ లో ధర్మయుద్ధం పేరిట ఆదివాసిల భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు అన్ని ఆదివాసీల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సూర్ పటేల్, మండల ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు మెస్రం ఛత్రు, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి గుర్రాల శంకరయ్య, సాంస్కృతిక కార్యదర్శి బద్ది ధర్మయ్య, నాయకులు తొడప అచ్యుత్ రావు,కుర్సింగే విజయ్ కుమార్, కుర్సింగే రాము, బద్ది శ్రీనివాస్, ఆత్రం లింగా రావు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిషేదించాలి

-డ్రగ్స్ రహిత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి.

-జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చే మాదకద్రవ్యాల నిరోధన ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 18 ( తెలంగాణ పత్రిక )





డ్రగ్స్ రహిత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాశాము మొత్తం భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి వేణు, డీసీపీ కరుణాకర్ లతో కలిసి జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చే మాదకద్రవ్యాల నిరోధన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మాదకద్రవ్యాలు నియంత్రణ కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, డ్రగ్స్ రహిత జీవన శైలి అనుసరిస్తూ, మన చుట్టూ ఉన్న ఎవరు డ్రగ్స్ బారిన పడకుండా మన వంతు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. యువత జీవితాలను డ్రగ్స్ మహమ్మారి నాశనం చేస్తుందని, సరదా కోసం కూడా ఎటువంటి చెడు అలవాట్ల వైపు దృష్టి సారించవద్దని కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ అమ్మకం కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి .వనజ, ఏసిపి గజి కృష్ణ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లి గ్రామ హై స్కూల్ లో 24 సైకిళ్ళ పంపిణి

-మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్

భీమదేవరపల్లి మండల ప్రతినిధి బుగ్గ సుధీర్ కుమార్

నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)






భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి గ్రామంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని "మోడీ గిఫ్ట్"గా సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల ఎంఈఓ సునీత రాణి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయి కి చేరుకోవాలని భవిష్యత్తులో సంజయ్‌న్న గర్వపడేలా ఉండాలని ఆకాంక్షించారు.

మండల విద్య అధికారి సునీత రాణి మాట్లాడుతూ మోడీ తీసుకున్న నిర్ణయాలు దేశం లో సాధారణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయి. ఆయన సేవలు ఆదర్శప్రాయమైనవి" అని తెలిపారు.

అలాగే, బండి సంజయ్ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నారని ప్రశంసించారు. కష్టపడి చదివితేనే జీవితంలో సుఖం ఉంటుందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు సేవ చేయాలని సూచించారు. ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు మోడీ కిట్ స్కూల్ బ్యాగులు కిట్టు రాబోయే రోజుల్లో ఇస్తా అని చెప్పడం జరిగింది . రాబోయే మూడు సంవత్సరాలు ఇప్పుడున్న 7. 8. 9. క్లాసులు పిల్లలకు సైకిల్ ఇస్తా అని మాట ఇవ్వడం జరిగింది. బావి భవిష్యత్తులో మీరంతా ఉన్నత స్థాయికి చేరుకోవాలని బండి సంజయ్ కుమార్ గారి ఆశయాన్ని మీరు నెరవేర్చాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్,ఉషాకోయిల కిషన్.పోడేటి బిక్షపతి. శనిగరపు ఐలయ్య. బొల్లంపల్లి శ్యామ్. దాట్ల మధుకర్. తాళ్లపెల్లి సతీష్. తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజాభివృద్ధి..

-చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

-అదనపు కలెక్టర్ దాసరి వేణు

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 18 ( తెలంగాణ పత్రిక )



విద్యార్థులు చదువులో రాణించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు మంగళవారం పెద్దపల్లి ప్రభుత్వ కళాశాలలో నాశాముక్త్ భారత్ ఐదు సంవత్సరాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. 4జి, 5జి, 6జి టెక్నాలజీ పరుగులెత్తుతున్న తరుణంలో దాన్ని అందుపుచ్చుకొని మరింత ముందుకు సాగాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో జీవితం అలవర్చుకొని తల్లిదండ్రులకు గురువులకు సమాజానికి పేరు తెచ్చేలా వ్యవహరించాలన్నారు. డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను చిత్తు చేస్తుందని డ్రగ్స్ నివారణ కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాడాలన్నారు. అనంతరం విద్యార్థులు అందరితో డ్రగ్స్ నివారించాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వనజ ,ఆర్డీవో గంగయ్య, ఎం ఈఓ సురేందర్ ,సిడిపిఓ కవిత, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,సూపరిండెంట్ రాజయ్య,ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది,కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సీసీఐ పత్తి కొనుగోళ్లపై విచక్షణ చూపరాదు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి న్యూస్ ప్రతినిధి తెలంగాణ పత్రిక.



సంగారెడ్డి జిల్లాలో సీసీఐ అధిక వర్షాలతో దెబ్బతిన్న ప్రతి పంటలను కొనుగోలు చేయాలని పలుమార్లు గవర్నమెంట్ కు తెలిపిన తెలుపునట్టుగా వారు చూపిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రతి విషయంలో సిసిఐ పత్తి కొనుగోలు చూసి కొనుక్కోవాలని ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి సిసిఐ సెంటర్ ను కలిసి మాట్లాడుకుని ప్రతి సెంటర్ ని పరీక్షించే విధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు గవర్నమెంట్ ఉన్నందుకు లేనందుకు సీసీఐకి నాకు సంబంధం లేదు అంటే ఎవరు కొనాలి ఏం చేయాలి గవర్నమెంట్ ఏం చేస్తుందని ఆయన ప్రవేశించారు. ప్రతి సమయంలో కొనకు రాంగనే చేతులెత్తేసి సంగతి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటుందని అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు నమ్మరాదని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరు కూడా వత్తిని అమలేము అని చెప్పకుండా అమ్ముకున్నారు. ప్రస్తుతం నీ పేరు మీద ఎంత ఉంది నీ పేరు మీద ఎంత ఉంది అని ఆలోచనతో దోచుకునే పరిస్థితి ఉందని ఆయన తెలపడం జరిగినది. ఇవన్నీ బందు చేసి ప్రతి రైతు పత్తి తెచ్చిన వెంటనే కొనుగోలు చేసి వారికి వచ్చిన అమౌంట్ ను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# “సంగారెడ్డిలో ఉద్యోగ మేళా

## నాలుగు కంపెనీలు పాల్గొననున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రకటన



సంగారెడ్డి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

జిల్లాలోని నిరుద్యోగ యువతీ-యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-సేర్ప్ (ఇ.జి.యం.యం) ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారిణి జ్యోతి తెలిపారు. ఈ మేరకు సంస్థ విడుదల చేసిన ప్రకటనలో, తేది 20 నవంబర్ 2025 (గురువారం) ఉదయం 10 గంటలకు, పాత డిఆర్డిఏ కార్యాలయం, బైపాస్ రోడ్, సంగారెడ్డి వద్ద మేళా జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగ మేళాలో మొత్తం నలుగురు ప్రైవేటు కంపెనీలు పాల్గొని వివిధ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నాయని వివరించారు. Zepto, Blinkit, G4S, D-Mart కంపెనీలు మొత్తం 290 ఖాళీలకు ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. Zepto కంపెనీలో Picker & Packer పోస్టులకు 100 ఖాళీలు ఉండగా, 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు 18%-%30 సంవత్సరాల మధ్య వయస్సుతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కనీస వేతనం రూ 14,229 నుండి రూ 15,000 వరకు ఉంటుందని పేర్కొన్నారు. Blinkit సంస్థలో డెలివరీ రైడర్ పోస్టులకు 50 ఖాళీలు ఉంటాయని, కనీస వేతనం రూ 10,000 గా నిర్ణయించబడిందని తెలిపారు. పటాన్‌చెరువులో పనిచేయనున్న G4S సంస్థలో సెక్యూరిటీ గార్డ్స్ నియామకానికి 40 పోస్టులు ఖాళీగా ఉండగా, 10వ తరగతి పాస్ అయిన 18-35 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని జిల్లా సంస్థ వెల్లడించింది. అదే విధంగా D-Mart సంస్థలో Picker, Packer, Promoters పోస్టులకు 100 ఖాళీలు ఉండగా, 10వ తరగతి లేదా అంతకంటే పై అర్హత కలిగిన 18-25 ఏళ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హతల జిరాక్స్ కాపీలు, అనుభవ ధృవపత్రాలు, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ-యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-సేర్ప్ అధికారులు కోరారు. మరిన్ని వివరాలకు , జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది ఏజాజ్ అహ్మద్ - 9966464500 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# పత్తి రైతులను రక్షించండి పత్తి అమ్ముకోవడానికి నాన అవస్థలు పడుతున్న రైతులు

**-కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 18 ( తెలంగాణ పత్రిక )

రైతులు పత్తిని అమ్ముకోవడానికి నానా తంటాలు పడుతున్నారు.కొనుగోళ్లు ప్రారంభం కాగా.. మొదటి రోజు నుంచే అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని పెద్దపల్లి ఎంపీ శ్రీ గడ్డం వంశీ కృష్ణ తెలంగాణ పత్తి రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. 2025-26 పత్తి కొనుగోలు సీజన్ నేపథ్యంలో, కేంద్ర టెక్స్టైల్స్ యూనియన్ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ జీ కి ఎంపీ అధికారిక లేఖ పంపి పలు కీలక సూచనలు చేశారు.సీసీఐ ప్రతిపాదించినట్టు రాష్ట్ర సగటు పత్తి దిగుబడిని 11.74 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించడం తప్పు నిర్ణయం అని ఎంపీ పేర్కొన్నారు. ఈ అంచనా రాష్ట్రంలోని 33 జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ డైరెక్టర్ సమర్పించిన ధృవీకరించిన డేటాకి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు.ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం 6,680 ఎంఎంటిలు పత్తి కొనుగోలు కాగా, 3,175 మంది రైతులు లబ్ధి పొందారు. పత్తి కొనుగోలు మొత్తం విలువ 52.25 కోట్లు, అందులో 15.04 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమయ్యాయి.ఇప్పటికే మోంతా తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పరిస్థితి మరింత దెబ్బతింటుందని, దిగుబడి అంచనాలను తగ్గించే నిర్ణయాన్ని పునర్విమర్శించాలని ఎంపీ వంశీ కృష్ణ కోరారు.అదేవిధంగా, పత్తి మిల్లర్లు & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సూచించిన మాయిశ్చర్ నార్మ్స్, ఎల్ 1/ఎల్ 2 విభజన సమస్య, స్లాట్ బుకింగ్ కష్టాలు, జిన్నింగ్ మిల్లుల కార్యకలాపాల సమస్యలు వంటి అంశాలను కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సానుకూల చర్యలను ఎంపీ ప్రశంసించారు. టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్, 176 మార్కెట్ యార్డుల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, సీసీఐతో కలిసి జిన్నింగ్ మిల్లుల మ్యాపింగ్, అవగాహన కార్యక్రమాలు రైతులకు మేలు చేస్తాయని తెలిపారు.

**ఎంపీ వంశీ కృష్ణ ప్రధాన డిమాండ్లు:**

1. రాష్ట్ర సగటు పత్తి దిగుబడి 11.74 క్వింటాళ్లుగా కొనసాగించాలి
2. మాయిశ్చర్ పరిమితిని 20% వరకు సడలించాలి
3. మిల్లర్లు & ట్రేడర్స్ అసోసియేషన్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

ఈ చర్యలతోనే రైతులకు న్యాయమైన ధరలు మరియు సాఫీ కొనుగోలు ప్రక్రియ సాధ్యమవుతుందని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ స్పష్టం చేశారు.

# సిపిఐ వందవ వార్షికోత్సవాలకు విస్తృతంగా ప్రచారం




నేరేడుచర్ల: నవంబర్ 18 తెలంగాణ పత్రిక

సిపిఐ పార్టీ వందవ వార్షికోత్సవాలకు మరియు ఈనెల రానున్న ప్రచార జాతకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో వివిధ రూపాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. మంగళవారం నాడు వాల్ రేటింగ్ రాస్తున్న పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... కరపత్రాల ద్వారా వాల్ రేగుల ద్వారా కళారూపాల ద్వారా ప్రతి గ్రామంలోనూ సిపిఐ 100 వార్షికోత్సవ సభ యొక్క ఉద్దేశాన్ని లక్ష్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, మారుమూల గ్రామాలకు, గిరిజన తండాల్లోడు పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేయాలని సిపి పార్టీ నాయకులు చేసిన త్యాగాలను ఈ తరం యువతకు పార్టీ ప్రజాసంఘాలలో వాళ్లు సభ్యులుగా చేర్చుకొని పార్టీ బలోపేతానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. 2014 సంవత్సరంలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు తప్పుడు ప్రచారం చేసిందని ముఖ్యంగా కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ధరలు తగ్గిస్తామని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని లీటర్ పెట్రోల్ డీజిల్ 50 రూపాయలకే అందిస్తామని ఇలాంటి ప్రజాకర్షణ నినాదాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేవీ అమలు చేయకుండా దేశంలో ప్రజల మధ్య మతవిద్వేషాలు భావోద్వేగాల రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటుందని ఆరు దశాబ్దాలుగా ప్రజల కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను ముఖ్యంగా ఎల్ఐసి బ్యాంకులు టెలికాం గనులు చివరికి రక్షణ రంగ పరిశ్రమలు సైతం ప్రైవేటీకరణ చేసేందుకు నడుంబిగించారని దేశ సంపదను అంబానీ ఆదాని కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారని రైతులను కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చారని వీటి రద్దు కొరకు సిపిఐ పోరాడుతున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం సూర్యపేట జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ A లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్ ఎస్కే హజరత్ ఉన్నారు.

# భయం వీడి బాధ్యతతో క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి : సాయిబాబు చౌదరి





కూకట్‌పల్లి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెట్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీలోని సర్దార్ పటేల్ నగర్ లో మంగళవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ స్క్రీనింగ్ శిబిరంలో 17, 18 తారీకులలో సుమారు 250 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేశారు. సుమారుగా పది మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఈ క్యాన్సర్ పరీక్ష భయంతో కాకుండా బాధ్యతతో ప్రతి ఒక్క వ్యక్తి చేయించుకోవాలని నిర్వాహకులు సాయిబాబు చౌదరి కోరారు. లాస్ట్ మంత్ 17వ తారీఖున జరిగిన క్యాంపులో 300 మంది టెస్ట్ చేయించుకుంటే దానిలో పదిమందికి క్యాన్సర్ లక్షణాలున్నట్లు నిర్ధారించారు. సాయిబాబా చౌదరి మాట్లాడుతూ, తిండి, పీల్చే గాలి వల్ల క్యాన్సర్ వచ్చిన అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గమనించి రాబోయే రోజుల్లో కూడా ఎక్కువగా క్యాన్సర్ అవగాహన క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ డాక్టర్స్ ప్రవళిక, జ్యోతి, మన్విత, అరవింద్, లక్ష్మణ్, లైన్స్ రేఖ, ప్రతిభ, సత్య, వర్ధిని, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాజా నవీన్, దత్తు, త్రినాథ్, సురేష్, రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని నాయకుల వినతి





వాంకిడి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సామాజిక సంక్షేమ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్‌ను ఆయన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిశారు. వాంకిడి మండలంలో ప్రతిపాదితమైన ఐదు ఎస్సీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని మంత్రి కి అందజేశారు. ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, కాంగ్రెస్ నాయకుడు అజ్మీరా శ్యామ్ నాయక్, వాంకిడి కాంగ్రెస్ యువ నాయకుడు దీపక్ ముండే, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కిషన్, ప్రతాప్ పాల్గొన్నారు.

# కుల దురహంకార హత్యపై తహశీల్దార్‌కు వినతిపత్రం



వాంకిడి,నవంబర్ 18(తెలంగాణ పత్రిక):-

కోమురంభీం జిల్లా దహెగాం మండలం గెర్రె గ్రామంలో ఆదివాసీ మహిళ తలండి శ్రావణి(21)పై జరిగిన కుల దురహంకార హత్యకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ డివైఎఫ్ఐ, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు దుర్గం దినకర్ (కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి) ఆధ్వర్యంలో మంగళవారం వాంకిడి మండల తహశీల్దార్ డి. కవితకు వినతిపత్రం సమర్పించారు.గర్భిణీ అయిన శ్రావణిని అక్టోబర్ 18న ఆమె మామ శివార్ల సత్తయ్య, కుమారుడు కుమార్, పెద్ద కోడలు కవితలు పథకం ప్రకారం గొడ్డలితో దారుణంగా హత్య చేసినట్లు ఆరోపించారు. శ్రావణి భర్త శేఖర్ అత్తమామలను అడవికి తీసుకెళ్లి హత్యకు సహకరించినట్టు అనుమానం వ్యక్తమైంది.హత్యకు గురైన శ్రావణితో పాటు కడుపులో ఉన్న శిశువు మరణించడంతో రెండు హత్యల కేసులు నమోదు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్‌లో అందరి పేర్లు చేర్చి, అట్రాసిటీ కేసు పెట్టాలని, నిందితులకు జీవితఖైదు విధించాలని కోరారు.శ్రావణి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం, 5 ఎకరాల భూమి, పోలీసు రక్షణ కల్పించడంతో పాటు సత్తయ్యకు ఉన్న ప్రభుత్వ భూమిని కుటుంబానికి అప్పగించాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ తక్షణం గ్రామాన్ని సందర్శించాలని, గ్రామంలో మరియు జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నిఖిల్, తిరుపతి, సందీప్, మహేష్ పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ మరో షెడ్యూల్ విడుదల




(తెలంగాణ పత్రిక నవంబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల అంశంలో ఎమ్మెల్యేలపై విచారణలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు తాజాగా ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ మరో షెడ్యూల్‌ను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విడుదల చేశారు. ఈ నెల 19, 20 తేదీల్లో మిగిలిన నలుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించనున్నారు. ఈ నెల 19న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, 20న బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలు న్యాయవాదుల క్రాస్ ఎగ్జామినేషన్‌ను ఎదుర్కోనున్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెం కాలనీకి చెందిన తుమ్మల రమేష్ గ్రామపంచాయతీలో వాటర్ మెన్ గా పనిచేస్తూ ఇటీవల ప్రమాదవశాస్తు మరణించాడు అట్టి కుటుంబాన్ని సోమవారం రోజున తన తోటి స్నేహితులు 2001 పదవ తరగతి బ్యాచ్ వారు పరామర్శించి ఓదార్చి 26,000 రూపాయలను అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ మా స్నేహితుడు మమ్మల్ని వదిలి వెళ్లిపోవడం చాలా దురదృష్టకరం వారి కుటుంబానికి ఆ దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటు వారి కుటుంబానికి మా స్నేహితులు ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కోటగిరి రాజేష్, బండ రవి,శ్రీరామోజు నరేష్,కాస రాజలింగం పిట్ల శ్రీను శనిగరపు మహేష్ పెద్ద మైసన్న గారి పర్శ రాములు తోపాటు తోటి మిత్రులు పాల్గొన్నారు

## దుంపల వీరబాబు శిరీష నిశ్చితార్థ వేడుక కు హాజరైన కరాటే వేణు దంపతులు



(తెలంగాణ పత్రిక నవంబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం ప్రాంతంలో దుంపల కుటుంబం నిర్వహించిన దుంపల వీరబాబు శిరీష నిశ్చితార్థ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. బంధుమిత్రులు, స్నేహితులు, పెద్దల ఆశీర్వాదాలతో సాగిన ఈ వేడుక భక్తి, ఆనందం, ఆప్యాయతల నడుమ ఎంతో వైభవంగా జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరాటే వేణు దంపతులు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. వారి రాకతో కార్యక్రమం మరింత శోభాయమానంగా మారింది. నిశ్చితార్థ వేడుకలో ఇరువైపుల కుటుంబసభ్యులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిలిపారు. పెళ్లి పీ?కపై పెట్టిన బంగారు నిమిషాల్లో, పెద్దలు చేసిన ఆశీర్వాదాలతో, మంగళ వాయిద్యాల నడుమ, వీరబాబు శిరీష నిశ్చితార్థం అన్ని రీతుల్లో ఘనంగా పూర్తయింది. అతిథులకు విందు, ఆతిథ్యాల్లో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపారు. నిశ్చితార్థం విజయవంతంగా ముగియడంతో రెండు కుటుంబాల్లో ఆనందం నెలకొంది. భవిష్యత్ దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని పెద్దలు ఆశీర్వాదాలు కురిపించారు.

## డ్రగ్స్ నియంత్రించాలి బోధన్ మండలంలో విద్యార్థుల ర్యాలీ



తెలంగాణ పత్రిక. బోధన్ నవంబర్. 18.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని ఉషోదయ కాలేజీ విద్యార్థులు డ్రగ్స్ ను నియంత్రించాలి అంటూ డ్రగ్స్ అనే ఒక మహమ్మారిని కీ మనం దూరంగా ఉండాలని విద్యార్థులు చేడు అలవాట్లకు పాల్పడకూడదని విద్యపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని బాగా చదువుకుని ఉద్యోగం సంపాదించుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని. భోజనం ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతినెలా విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉషోదయ కాలేజీ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్. టౌన్ సి వెంకటనారాయణ. ఎక్సయి సీఐ విజయభాస్కర్ ట్రాఫిక్ సిఐ రాథోడ్ మరియు పోలీస్ సిబ్బందికి. ఈ డ్రగ్ స్ నియంత్రణ కార్యక్రమంలో పాల్గొన్నారు

## క్షేత్ర పర్యటనలో భాగంగా కూరగాయల పంటలు పరిశీలన

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 18



మంగళ వారం రోజున క్షేత్ర పర్యటనలో భాగంగా తక్కలపల్లి గ్రామంలో శనగ, మిరప, మొక్కజొన్న,కూరగాయ పంటలు కాకర, బీర, దోస పంటలను మండల వ్యవసాయ అధికారి శ్రీమతి కె.యోగితా గారు పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గారు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు మొక్కజొన్న,శనగ,వేరు శనగ, పప్పుదినుసు పంటలతో పాటు,కూరగాయ పంటలను సాగు చేయటం వల్ల రైతులు అధిక లాభాలు పొందుతున్నారని వివరించారు. ఒకే పంట సాగు చేయకుండా పంటమార్పిడి చేయాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఏక పంట సాగుచేయటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బ తినడం తో పాటు గా చీడపీడల సమస్యలు పెరుగుతాయి అని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ . మౌనిక, రైతులు బల్గం తిరుపతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే

జన్నారం మండల ప్రతినిధి నవంబర్18(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలం ఇంధన్ పల్లి ఊరు చెరువులో ఎమ్మెల్యే బొజ్జు పటేల్, గంగ పుత్రులతో కలిసి శనివారం చేప పిల్లలను వదిలారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలను అబివృద్ధి పరచడమే లక్ష్యంగా పాలన చేస్తున్నామని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. మత్స్య శాఖ మంత్రి వాకాటి శ్రీహరి నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని చెరువుల్లో 100% రాయితీ పై చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు , జాలర్లు , గ్రామస్తులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస వన సమారాధనలో పాల్గొన్న KSP సంఘ నాయకులు



(తెలంగాణ పత్రిక నవంబర్ 18 కుమ్మరి ఖమ్మం జిల్లా బ్యూరో)

వైరా, తల్లాడ, కుమ్మర, శాలివాహన, ప్రజాపతి (KSP) ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం గౌరవాధ్యక్షులు చిలివేరు జనార్ధన్, జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి చంద్రశేఖర్, జిల్లా యూత్ అధ్యక్షులు దరిపల్లి వీరబాబు, కోశాధికారి చలిగంటి బిక్షమయ్య,KSPమహిళా అధ్యక్షురాలు శ్రీ కొలిచలం గీతా, KSP కార్యనిర్వాహక సభ్యుడు కోడూరు కిరణ్ , కొలిచలం బ్రహ్మయ్య, గౌరవ సలహాదారులు వేలాద్రి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆచంట వరప్రసాద్, D.E కోడూరు లక్ష్మణరావు, కోడూరు వీరకృష్ణ, వన్నాపురం హరినాథ్ తదితర అతిథులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు గుమ్మడిదల వెంకటనారాయణ, సంగెపు వెంకటేశ్వరరావు, విలాసాగర వెంకటేశ్వర్లు, దరిపల్లి మధు, సంగెపు కృష్ణ, నరసింహారావు, విలసాగరం నరేష్, దరిపల్లి శ్రీనివాసరావు, నారాయణ, శ్రీను, రామకృష్ణ, ప్రసాద్, గుడిమెట్ల పుల్లారావు తదితరులను సంఘం తరఫున అభినందించారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యక్రమ నిర్వాహకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### -పాల్గొన్న టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రినిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం నవంబర్ 18 (తెలంగాణ పత్రిక ):

–ఇబ్రహీంపట్నం మండలం, రాయపోల్ లో మంగళవారం అయ్యప్ప మహపడిపూజ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. బయ్య సుధాకర్ గౌడ్ గురు స్వామి (18 వ మెట్టు) నిర్వహించిన మహా పడిపూజ మహెూత్సవ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప స్వామి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డొంకని మహేందర్ గౌడ్, ఎస్ కే జావేద్, ఆర్కే ప్రవీణ్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, భక్తులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో కార్తీక మాస వనసమారాధన ఘనంగా

(తెలంగాణ పత్రిక నవంబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



కుమ్మర, శాలివాహన, ప్రజాపతి (KSP) ఉమ్మడి ఖమ్మం జిల్లా యువసేనఉమ్మడి %ఖుూ% సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో కార్తీక మాస వనసమారాధన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం భారీ బైక్ ర్యాలీతో ప్రారంభమైన ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి పారాయణాలు, ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్టీఐ కమిషనర్ ఐలాపురం రాజా హాజరై కార్యక్రమాన్ని శోభాయమానంగా మార్చారు. అలాగే ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న వారు: శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆచంట వరప్రసాద్ మల్లెల రామనాథం, వెంకటప్పారావు, దరిపల్లి చంద్రశేఖర్, కొలిచలం గీతా, దరిపల్లి వీరబాబు, కోడూరి కిరణ్, కొలిచలం రాజేశ్వరి, కొలిచలం బ్రహ్మయ్య, చలిగంటి బిక్షమయ్య, మామిడి హనుమంతరావు, ఒరుగంటి శేషగిరిరావు, పాలవెల్లి వెంకటేశ్వరరావు, పాలవెల్లి వెంకటేశ్వరరావు స్వామి, పాతిబండ్ల రామకృష్ణ, ఈకల శంకరరావు, దరిపల్లి వెంకటనారాయణ, లింగమూర్తి ఆదినారాయణ, గంగాధర శ్రీనివాస్, వీరకృష్ణ, గుమ్మిదల వెంకటనారాయణ, దరిపల్లి కోటయ్య, దరిపల్లి మహేష్, కొలిచలం గంగాధర వీరయ్య, వెంకటరమణ, కొలిచలం మహేష్, శ్రీకాంత్, సంగేపు వెంకటేశ్వర్లు, విలసాగరం వెంకటేశ్వర్లు, కొలిచలం నవీన్, పెంద్యాల లక్ష్మయ్య, నిమ్మనుగోటి సావిత్రమ్మ, విజ్జగిరి కిరణ్, బాని బాడిశ ప్రవీణ్, బడిశా శంకర్రావు, మల్లెల వీరనారాయణ, ఆమెడా రేణుక, హనుమంతరావు, నాగరాజు, సల్మాన్ రాజు, సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా, అక్కచెల్లెళ్ల, అన్నదమ్ముల ఐక్యతను ప్రతిబింబిస్తూ, కార్తీక మాస శోభను మరింతగా వెలుగులోనికి తెచ్చింది.

## కొడిమ్యాల పిఎచ్‌సీలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

కొడిమ్యాల, నవంబర్ 18:తెలంగాణ పత్రిక





కొడిమ్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. మాదకద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఓపి రిజిస్టర్లు,రికార్డులను పరిశీలించి ఫార్మసీ విభాగంలో అన్ని రకాల మందులు సరిపడా నిల్వ ఉంచాలని, పేషెంట్లకు మందులు ఇవ్వేటప్పుడు తప్పనిసరిగా ఎక్స్పైరీ తేదీ తనిఖీ చేయాలని సూచించారు. అనంతరం ఇమ్యునైజేషన్ గదిని పరిశీలించి పిల్లలకు ఇచ్చే టీకాలను నిర్ణీత ఉష్ణోగ్రతలో భద్రపరచాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ల్యాబ్ విభాగాన్ని కూడా పరిశీలించిన జిల్లా అధికారి, పేషెంట్లకు అవసరమైన రక్తపరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలన్నారు. మాదకద్రవ్యాల వాడకంతో ఆరోగ్యం దెబ్బతినడం,ప్రాణనష్టం సంభవించడం, కుటుంబాలు విడిపోవడం వంటి ప్రమాదాలు ఉన్నాయని ప్రజలకు. సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం అందరి చేత మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్య అధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి, డిపిఓ (ఎన్సిడి) రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, జిల్లా సీనియర్ అసిస్టెంట్లు కుతుబుద్దీన్, సత్యప్రసాద్, సూపర్వైజర్లు వెంకట నరసమ్మ, అలివేలు, ఫార్మసీ ఆఫీసర్, నర్సింగ్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**– అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందేలా చూస్తా..**

**– చెన్నాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక, (నవంబర్ 18)



గ్రామాల అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతీ ఒక్కరికీ అందేలా చూస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామంలో రూ.25 లక్షల నరేగా మరియు ఎస్డిఎఫ్ నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు శాలువాలు కప్పి, మహిళలు కోలాటాల నడుమ ఘన స్వాగతం పలికారు. జీపీ భవనంలో సెక్రటరీ గదిలో గ్రామ కార్యదర్శికి ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బస్సులకు మహిళలకు ఓనర్లను చేసినట్లు తెలిపారు.

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్**

కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ మరియు రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు.

# కమిషనర్ కు డిమాండ్ నోటీసు ఇచ్చిన టి యు సి ఐ నాయకులు

**-పి ఆర్ సి 7 నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి.**

**-బి.మల్లేష్, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు**

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 18. బోధన్ పట్టణం :

బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ టి యు టి యు సి ఐ. ఆధ్వర్యంలో మంగళవారం నాడు మున్సిపల్ మేనేజర్ ను కలిసి మున్సిపల్ కార్మికులకు రావలసిన పి ఆర్ సి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, మరణించిన మరియు రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారి వారసులకు పనుల్లో నియమించాలని అదేవిధంగా గత ఆరు నెలలుగా పని చేస్తున్న పదిమంది కార్మికులకు వారికి జీతాలను చెల్లించడం లేదని కొంతమంది కార్మికులకు దూర ప్రాంతాలకు పంపి వేధింపులకు గురి చేస్తున్నారని తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీలా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) రాష్ట్ర నాయకులు బి. మల్లేష్ మాట్లాడుతూ 2021లో కార్మికుల వేతనాల పెంపదలకై అనేక పోరాటాలు చేయగా వేతనాలను పెంచుతూ అప్పటి ప్రభుత్వం పి అర్ సి ని విడుదల చేసిందని. అప్పటి నుండి పెరిగిన వేతనాలను చెల్లిస్తున్నప్పటికీ ఏడు నెలల వేతన బకాయిలను ఇప్పటికీ ఇవ్వలేరని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటినుండి మునిసిపల్ కమిషనర్లను ప్రతిసారి అడుగుతూ వస్తున్నామని ప్రస్తుత కమిషనర్ జాదవ్ కృష్ణ గారు దసరా పండుగకు ముందు 54 లక్షల రూపాయలను కార్మికులకు చెల్లిస్తున్నట్లు హామీ ఇచ్చారని కానీ దసరా, దీపావళి పండుగలు గడిచిపోయిన ఇప్పటికీ కార్మికులకు రావలసిన బకాయిలు అందలే వని కార్మికులు వేదనకు గురవుతున్నారని తెలిపారు. మునిసి పాలిటీలో పనిచేస్తున్న కార్మికులు మరణించి నట్లయితే రిటైర్మెంట్ అయితే వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను పనిలో నియమించాల్సి ఉన్నప్పటికీ తీసుకోవడం లేదని రాష్ట్రంలోని మిగతా మునిసి పాలిటీలలో పై నిబంధన ప్రకారం కార్మికుల వారసులను పనులలో తీసుకుంటున్నారని బోధన్ పట్టణంలో మాత్రం తీసుకోవడం లేదని ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని మండిపడ్డారు. అదేవిధంగా



మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులు పనిచేస్తున్నటు వంటి పదిమందికి ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు గడవక అనేక ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వేతనాలను వెంటనే చెల్లించాలని. అదేవిధంగా కార్మికులను వేధింపులకు గురి చేయడం మానుకోవాలని బి. మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల జరిగే పరిణామాలకు మున్సిపాలిటీ యే బాధ్యత బాధ్యత వహించాల్సి ఉంటుందని బి. మల్లేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపాలిటీ కార్మిక సంఘ నాయకులు బి. పర్వయ్య, పి. భూమయ్య, జగదీష్, మక్కయ్య మరియు కార్మికులురమేష్, పవన్ సుమత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల సాధనలో ముఖ్యమంత్రి వైఖరి ఏమిటి

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 18

స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్ల సాధనకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రోడ్ మ్యాప్ ని స్పష్టం చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేసినారు. హరిత కాకతీయ హొటల్ లో బీసీ రిజర్వేషన్ల కి సంబంధించి ముఖ్యమంత్రి కి లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్ల కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు, సవరణ బిల్లు, జీవో లాంటి అన్ని ప్రయత్నాలు విఫలమైనందు వలన రిజర్వేషన్ల సాధనకి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను బలహీన వర్గాలకి తెలియజేయాలని డిమాండ్ చేసినారు. రిజర్వేషన్ల సాధనకు ఎదురవుతున్న అడ్డంకులను వాటిని అధిగమించటానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను, కేంద్ర ప్రభుత్వ సహకారానికి సంబంధించిన అన్ని అంశాలను ముఖ్యమంత్రికి లేఖ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేసినప్పుడే రిజర్వేషన్లు సాధించగలుగుతాం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల సాధనకి కేంద్రంతో సంప్రదింపులుప్రారంభించాలని అభిప్రాయబడినారు. డిసెంబర్ 1 నుండి పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతున్నాయి కాబట్టి రిజర్వేషన్ల సాధనకి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి రిజర్వేషన్ల అంశాన్ని పార్లమెంట్ లో లేవనెత్తటంతో పాటు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లో రిజర్వేషన్లకు సంబంధించి ప్రైవేట్ బిల్లు కూడా పెట్టాలని డిమాండ్ చేసినారు. రిజర్వేషన్లతో పాటు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన అన్ని హామీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి అలాగే సంచార జాతుల కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి లేఖలో విజ్ఞప్తి చేసినారు. బీహార్ ఎన్నికలలో ఈబీసీ ఓట్లతో బిజెపి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీసీల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాయి కాబట్టి స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పనకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి రిజర్వేషన్లు సాధించాలని అభిప్రాయపడినారు. రిజర్వేషన్ల సాధనకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేయటం ద్వారా రిజర్వేషన్లుసాధించగలుగుతామనిఅభిప్రాయపడినారు



. చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించకుండా స్థానిక సంస్థలలో బీసీలకి పార్టీ పరమైన రిజర్వేషన్లు ఇస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయటమంటే మరొకసారి బీసీలను మోసం చేసినట్లుగానే భావించాలని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు దారబోయిన సతీష్, నూతన కంటి ఆనందం, బుట్టి శ్యామ్ యాదవ్, ఎదునూరి రాజమౌళి, సోమిడి అంజన్ రావు, చిన్నాల యశ్వంత్ యాదవ్, డాక్టర్ పాలడుగుల సురేందర్, దాడబోయిన శ్రీనివాస్, డాక్టర్ రమేష్, కేడల ప్రసాద్, ధర్మపురి రామారావు, వేణు చారి, వినయ్ చారి, డేనియల్, కుమార్ గాడ్గే, విజయ్ కుమార్, కృష్ణ కుమార్ మల్లేశం అనిల్ వంగపండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

**-గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయం గంగాధర్ రెడ్డి.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 18.

గౌలిదోడి లో రూ.40.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే స్టాం వాటర్ డ్రైయిన్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీ , గౌరవ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గౌలిదోడి లో గల హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ నుండి జయభేరి సహస్ర వరకు రూ.40.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే స్టాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం పనులకు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి , పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీ మరియు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గౌలిదొడ్డి ప్రాంతంలోని హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ వద్ద వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు స్టాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ఐటీ కారిడార్ ప్రాంతంలో జనాభా మరియు రహదారి విస్తరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, మౌలిక వసతుల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యతగాతీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ నిర్మాణం పనుల పూర్తయ్యిన తర్వాత గౌలిదొడ్డిలో నీటి నిల్వ సమస్య గణనీయంగా తగ్గి ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగుతుందన్నారు. శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ



చేస్తున్నామని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా గత నాలుగున్నర సంవత్సరాలుగా కోట్లాది రూపాయల నిధులతో గచ్చిబౌలి డివిజన్‌ను మోడ్రన్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దామని, రానున్న రోజుల్లో కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలో ఆదర్శవంతమైన డివిజన్‌గా మారేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ ,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ శిరీష , ఏ ఈ రషీద్, సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్ , ప్రసాద్, కిషన్, కృష్ణ, శ్రీశైలం ,శ్రీను, డివిజన్ నాయకులు, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాలలో వైభవంగా బాలల దినోత్సవం

**-చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అద్భుతం**

**- తల్లిదండ్రుల హర్షం**

కామారెడ్డి టౌన్, నవంబర్ 18 ( తెలంగాణ పత్రిక )

స్థానిక వివేకానంద పాఠశాల ఆధ్వర్యంలో, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని లక్ష్మి దేవి గార్డెన్లో అత్యంత వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంగణం విద్యుద్దీపాల కాంతులతో, రంగురంగుల అలంకరణలతో పండుగ వాతావరణాన్ని తలపించింది.

**సాంస్కృతిక వేషధారణలతో చిన్నారుల సందడి**

ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులందరూ సంస్కృతిని ప్రతిబింబించే సాంస్కృతిక వేషధారణలతో ఆకట్టుకున్నారు. కొందరు జాతీయ నాయకులుగా, మరికొందరు జానపద కళాకారులుగా, ఇంకొందరు దేవతామూర్తుల వేషాల్లో రంగస్థలంపై ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు, లఘునాటికలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. ముఖ్యంగా, ప్రతిభ కనబర్చిన చిన్నారులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

**తల్లిదండ్రుల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తమ పిల్లలు వేదికపై ప్రదర్శనలు ఇవ్వడాన్ని చూసి వారు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ, పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తున్న తీరును తల్లిదండ్రులు ప్రశంసించారు.

**వినూత్న కార్యక్రమాలు మా ప్రత్యేకత: భద్రప్ప**

కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రతినిధి భద్రప్ప మాట్లాడుతూ తమ పాఠశాల ఎప్పుడూ వినూత్న కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. "సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం మా ప్రత్యేకత. దీని ద్వారా విద్యార్థులలోని దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం వారికి వేదిక కల్పించడం మా లక్ష్యం," అని ఆయన పేర్కొన్నారు.

బాలల దినోత్సవ వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు, ముఖ్యంగా ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం చిన్నారులకు చిరస్మరణీయమైన అనుభూతిని మిగిల్చింది. ఇట్టి కార్యక్రమలో పాఠశాల నిర్వాహకులు రవి, గురువేందర్ మరియు శ్రీకాంత్ పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపూర్ గ్రామం లో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక



చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ అనగా వందల పై జరుగుతున్న పోరాటం లో క్రిశీల భాగస్వామిని అవుతానని నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మకం కొనుగోలు మరియు అక్రమ రవాణా నిల్వ చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియ చేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే కొరకు లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో బాగా స్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాము ఇట్టి ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ యోగ టీచర్ మరియు అంగన్వాడి టీచర్లు మరియు ఏఎన్ఎం ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# "జిల్లా స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాట్ల పరిశీలన"



సదాశివనగర్, నవంబర్18(తెలంగాణ పత్రిక):

జిల్లా స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ సంబంధించి సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి స్ప్రింగ్ పాఠశాలలో ఈనెల 24, 25వ తేదీల్లో జరిగే ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్దిరామారెడ్డి, మండల విద్యాధికారి యోసేఫ్, శ్రీహరి, రాజు, కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ భద్రప్ప, సిఆర్పి నందురావు పాల్గొన్నారు .

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించిన లడ్డా

**-హిడ్మా సహా ఆరుగురు మృతి చెందారని వెల్లడి**

**-డెడ్‌బాడీలను పోస్ట్‌మార్టమ్ కోసం రంపచోడవరం తరలింపు**

నవంబర్18(తెలంగాణ పత్రిక):

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. మంగళవారం ఉదయం 6-7 గంటల మధ్య భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని చెప్పారు. ఎన్‌కౌంటర్ వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్‌తో కలిసి ఆయన వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇంటెలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలను విస్తృతంగా చేపట్టామని మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టుల నుంచి వివిధ రకాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. మరోవైపు కృష్ణా జిల్లాతో పాటు విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. వీరిలో 9 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారని వివరించారు. ఎన్÷-కౌంటర్ ప్రాంతంలో మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించు కున్నారని చెప్పారు. ఇటీవల మావోయిస్టులకు సహకరిస్తున్న 31 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా మరో 26 మందిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని అడిషనల్ డీజీ తెలిపారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్‌కు చెందినవారని గుర్తించామని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నామని వెల్లడించారు.

# క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు

**రూ.1.25 లక్షల వద్ద కొనసాగుతున్న తులం రేటు**

నవంబర్18(తెలంగాణ పత్రిక):

దేశీయంగా పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలుతగ్గుముఖం పట్టాయి. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.25 లక్షలు పలుకుతోంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం రూ.1.14 లక్షల వద్ద కొనసాగుతోంది. అటు వెండి ధర సైతం కిలో రూ.1.56 లక్షలుగా ఉంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. ఈనెల 13వ తేదీన 10 గ్రాముల పసిడి రూ.1.30 లక్షల వద్ద ఉంది. ఐదు రోజుల వ్యవధిలో రూ.5వేల మేర తగ్గింది. వెండి కిలో రూ.1.70 లక్షలు ఉండేది. అప్పటితో పోలిస్తే దాదాపు రూ.15వేలు తగ్గింది. అప్పట్లో అంతర్జాతీయంగా ఔన్సు బంగారం 4200 డాలర్లుగా ఉండగా.. ఇప్పుడు 4010 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ప్రస్తుతం ఔన్సు 49 డాలర్లుగా ఉంది. ఈ ధరలను అనుసరించి దేశీయంగానూ ధరలు తగ్గుముఖం పట్టాయి. సాధారణంగా బంగారానికి, అమెరికాలోని వడ్డీ రేట్లకు విలోమ సంబంధం ఉంటుంది.

## కలెక్టర్ కు జాతీయస్థాయి అవార్డ్ రావడం హర్షణీయం

### -తహసీల్దార్ దిలీప్ కుమార్



లక్షెట్టిపేట, నవంబర్ 18,తెలంగాణ పత్రిక :

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు జాతీయస్థాయి అవార్డు రావడం హర్షణీయం అని స్థానిక తహసిల్దార్ దిలీప్ కుమార్ మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా పట్ల కలెక్టర్ కు ఉన్న అంకిత భావాన్ని ఈ అవార్డు తెలియ జేస్తుందన్నారు. కలెక్టర్ తన సమయస్ఫూర్తితో అహర్నిశలు కష్టపడి జిల్లాను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి, ఆర్ఐలు శ్రీలత, సునీత, సీనియర్ అసిస్టెంట్ నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



జన్నారం మండల ప్రతినిధి నవంబర్18(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలం దేవునిగూడ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడితో పాటు 20 మంది కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే పార్టీలో చేరామని వారు అన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలి -జేసీ



లోకేశ్వరం నవంబర్ 18 ( తెలంగాణ పత్రిక):

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులేవరికీ ఇబ్బందులు కలగకుండా సజావుగా సాగేలా చూడాలని నిర్మల్ జిల్లా జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లోకేశ్వరం మండలంలోని మన్మద్, రాజురా గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేరుగా వారినే అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవాలని, నాణ్యత ప్రమాణాలను పాటించాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తాసిల్దార్ భోజన్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లలిత, వ్యవసాయ శాఖ ఏఈఓ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 18 తెలంగాణ పత్రిక

నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలోని జాతీయ సేవా పథకం(NSS) విభాగం,EDC సెల్, మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సమాజంలో డ్రగ్స్ రహిత వాతావరణం ఏర్పడేందుకు క్రియాశీల పాత్ర పోషించాలని ఆయన సూచించారు. డ్రగ్స్ విక్రయం, కొనుగోలు, అక్రమ రవాణా వంటి అంశాలపై ఏ సమాచారమున్నా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఏ. వెంకటేశం, డాక్టర్ కరుణ కుమారి, %జుణజ% మెంబర్ డాక్టర్ షరీఫ్ మియా, డాక్టర్ సుజాత, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ యోగి బాబు, డాక్టర్ పూనమ్ కుమారి, డాక్టర్ బేబీ రమణి, డాక్టర్ జె. విమల, డాక్టర్ ఆర్. శివ దీప్తి, కార్యాలయ సిబ్బంది టి. అజయ్, పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది మరియు సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం.. కోర్కల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

### -ఆలయ చైర్మన్, ఎన్నారై కర్ర హరిన్ రెడ్డి..





వీణవంక ప్రతినిధి, నవంబర్ 18 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కోర్కర్ గ్రామంలోని అతి పురాతన వైష్ణవ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన, శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ చైర్మన్ కర్ర హరిన్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు సుదర్శన నృసింహ మహా యాగం, సాముహిక హోమాలలో 100 జంటలు కన్నుల పండుగ గా హోమాధి కార్యక్రమంలో పాల్గొని, శ్రీ లక్ష్మీనృసింహుని ఆశీర్వచనాలు పొందారు. మధ్యాహ్నం3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు శ్రీ లక్ష్మీ నృసింహ కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణలతో, పంచభూతాలు దద్దరిల్లెల, ఆలయ కమిటీ పెద్దల సమక్షంలో, భక్తుల భజన కీర్తన నడుమ పండుగ వాతావరణం లో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.భక్తులు కార్తీక దీపోత్సవాన్ని కనుల పండుగ జరుపుకున్నారు. భక్తుల కొరకు ఆలయ చైర్మన్ కర్ర హరిన్ రెడ్డి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కోర్కల్ పరిసర గ్రామాలైన దేశాయిపల్లి, శ్రీరాముల పేట, రెడ్డిపల్లి, కొత్తపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయలు కొట్టి,స్వామివారిని దర్శించుకుని, కుటుంబ సమేతంగా తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ మహోత్సవాలలో ఆలయ చైర్మన్ కర్ర హరిన్ రెడ్డి,వైస్ చైర్మన్ సంఘ సమ్మయ్య,శ్రీధర్ రెడ్డి, గంగారెడ్డి, ఆలయ కమిటీ పెద్దలు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఘనంగా రాజ్యశ్యామల దేవి హోమం





పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 18 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం భక్తి శ్రద్ధల మధ్య శ్రీ రాజ్యశ్యామల దేవి హోమం ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలతో హోమం వైభవంగా సాగింది. ఆలయ ప్రాంగణంలో అమ్మవారి చిత్రాన్ని ముగ్గులతో అలంకరించి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటా సుధ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శశిధర్ గుప్తా, మల్లికార్జున్ రెడ్డి, కమిటీ సభ్యులు, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హోమ దర్శనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, “కార్తీక మాసం సందర్భంగా నిర్వహించిన రాజ్యశ్యామల దేవి హోమం పుణ్యఫలదాయకమైనది. గురువులు పేర్కొన్నట్లు అమ్మవారు భక్తుల కోరికలను త్వరగా తీర్చే తల్లిగా ప్రసిద్ధి చెందారు. ఆలయ కమిటీ, భక్తుల సహకారంతో హోమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగాం” అని తెలిపారు.మంగళవారం మాసశివరాత్రి కావడంతో కార్యక్రమానికి మరింత ఆధ్యాత్మిక ప్రాధాన్యం చేకూరింది. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

## విజయవంతంగా 20వ జాతీయ కరాటే పోటీలు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 18 తెలంగాణ పత్రిక

బాలల దినోత్సవం సందర్భంగా జివిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 16న హైద్రాబాద్ ఎల్.బి.ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 20వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ – 2025 అతి భారీ విజయంతో ముగిసింది. దేశవ్యాప్తంగా 9 రాష్ట్రాల నుండి 850 మంది కరాటే విద్యార్థులు,కోచ్‌లు,అథ్లెట్లు పాల్గొని పోటీలను అద్యంతం ఉత్కంఠభరితంగా మార్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా అధ్యక్షతగా డా. సౌమ్యా మిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నందా మాట్లాడుతూ “ఇలాంటి జాతీయ స్థాయి కరాటే పోటీలు కేవలం క్రీడాకారుల ప్రతిభను మాత్రమే కాకుండా బాలికలు,మహిళల్లో ఆత్మవిశ్వాసం,ధైర్యం,స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించటంలో అపూర్వమైన పాత్ర పోషిస్తాయి అన్నారు.ఈరోజు సమాజంలో మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారు. వారికి శారీరక శక్తి మాత్రమే కాదు, మానసిక బలం కూడా సమానంగా అవసరం.స్వీయ రక్షణ ఒక నైపుణ్యం మాత్రమే కాదుఅది ప్రతి అమ్మాయి, ప్రతి మహిళ తన జీవితంలో కలిగి ఉండాల్సిన హుక్కు కవచం. జివిఆర్ కరాటే అకాడమీ ఇలాంటి శక్తివంతమైన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు.అమ్మాయిలు ధైర్యంగా ముందుకు రావాలి అని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథులుగా హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రమణ్ గౌడ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, లయన్స్ క్లబ్ 320D ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా.విజయలక్ష్మి, డిలైన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.అకాడమీ డైరెక్టర్ డా.జి.ఎస్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సెన్సైలకు ఉచిత యాక్సిడెంట్ & మెడికల్ పాలసీ బ్లేజర్లు, పాల్గొనేవారికి ఆకర్షణీయమైన టీ-షర్టులు,పారా కరాటే ఆటగాళ్లకు ఉచిత ప్రవేశం, మెడికల్ క్యాంప్ వంటి ప్రత్యేక సదుపాయాలు అందించామని తెలిపారు.అండర్ 10 వయస్సు నుండి సీనియర్ సిటిజన్ వరకు అమ్మాయిలు అబ్బాయిలు.కేటగిరీల్లో కాటా, కుమితి పోటీలు అత్యంత ప్రతిభాపూర్వకంగా జరిగాయి. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థుల అద్భుత మల్కామ్ ప్రదర్శన మార్చ్ పాస్ట్ నిర్వహించారు. అనంతరం ఆకర్షణీయమైన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అందరి దృష్టినిఆకట్టుకున్నాయి అమ్మాయిల విభాగంలో వైష్ణవి అద్భుత ప్రతిభతో ‘విజేత’గా నిలిచి ప్రేక్షకులను ఆకట్టుకోగా, బాయ్స్ విభాగంలో విశాల్ అత్యుత్తమ నైపుణ్యంతో ‘విజేత’గా నిలిచి అందరి ప్రశంసలు పొందాడు.వెటరన్ కేటగిరీలో కూడా పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 40 ఏళ్ల విభాగంలో గజల్ పాషా విజేతగా నిలిచాడు.50 ఏళ్ల విభాగంలో లక్ష్మణ్ రావు అసాధారణ ప్రదర్శన చేసి మొదటి స్థానాన్ని సాధించారు. వెటరన్ వెపన్స్ ఛాంపియన్‌షిప్‌లో కూడా లక్ష్మణ్ రావునే విజేతగా నిలిచి తన అనుభవం, నైపుణ్యాన్ని మరొకసారి రుజువు చేశారు. హాజరైన అతిథులు, తల్లిదండ్రులు,కోచ్‌లు జివిఆర్ కరాటే అకాడమీ నిర్వహణను అభినందించారు.యువతలో ధైర్యం, ఆత్మవిశ్వాసం,శారీరక దృఢత్వం,స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందించే ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు మరింతగా జరగాలని కోరారు.

## డ్రగ్స్ రహిత సమాజా నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి









తెలంగాణ దినపత్రిక : నవంబర్ 18. బోధన్ పట్టణ :

బోధన్ పట్టణంలో ఉషోదయ కళాశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని. ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల మారక ద్రవ్యాల నిషేధంపై కళాశాలలోని విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. భారత్ నషా ముక్తి అభియాన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా అధికారులు విద్యార్థులు చే మాదకద్రవ్యాల నిరోధన ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు నియంత్రణ కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, డ్రగ్స్ రహిత జీవన శైలి అనుసరిస్తూ, మన చుట్టూ ఉన్న ఎవరు డ్రగ్స్ బారిన పడకుండా మన వంతు కృషి చేయాలని ఏసిపి తెలిపారు. యువత జీవితాలను డ్రగ్స్ మహమ్మారి నాశనం చేస్తుందని, సరదా కోసం కూడా ఎటువంటి చెడు అలవాట్ల వైపు దృష్టి సారించ వద్దని ఏసిపి సూచించారు. డ్రగ్స్ అమ్మకం కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే సంబంధిత రక్షణ అధికారులకు తెలియజేయాలన్నారు.అనంతరం ఉషోదయ కళాశాల నుండి బోధన్ అంబెడ్కర్ కూడలి వరకు మారకద్రవ్య మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎసిపి శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకటనారాయణ ఎక్సైజ్ సిఐ భాస్కరరావు, కళాశాల బృందం, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు ప్రధాన బాధ్యత : దువ్వూరి సుబ్బారావు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 18 తెలంగాణ పత్రిక

ధర స్థిరత్వం కాపాడటం ప్రధానంగా కేంద్ర బ్యాంకుల (భారతదేశంలో ఆర్బీఐ) బాధ్యత అని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్‌లో ఆయన 'కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధి', 'కేంద్ర బ్యాంకింగ్ భవిష్యత్తు' అంశాలపై మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం ఇచ్చారు. ధరల పెరుగుదలలో సరఫరా లోపాలు ఉన్నప్పుడు ప్రభుత్వం పన్నులు, సబ్సిడీల ద్వారా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని చెప్పారు. ఎన్నికైన ప్రభుత్వాలు ప్రసక్తి ఆధారిత లక్ష్యాలతో పనిచేస్తాయి కాబట్టి స్వతంత్ర కేంద్ర బ్యాంకింగ్ వ్యవస్థ చాలా ముఖ్యమన్నారు. ఆర్బీఐ లక్ష్యాలుగా ధర స్థిరత్వం, ఆర్థిక వృద్ధి, ఉపాధి ప్రోత్సాహం, ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం ముఖ్యమని ఆయన వివరించారు. ద్రవ్య విధానం, రెపో రేటు ద్రవ్యోల్బణం, వినియోగం, పెట్టుబడులపై ఎలా ప్రభావం చూపుతాయో విద్యార్థులకు స్పష్టీకరించారు. "ద్రవ్యోల్బణం పేదలపై పడే అతి పెద్ద పన్ను" అని పేర్కొంటూ, కరెన్సీపై విశ్వాసం నిలబెట్టడం కేంద్ర బ్యాంకుల ప్రధాన





కర్తవ్యమన్నారు. అధిక ద్రవ్యోల్బణం, ద్రవ్య అపస్మృతి రెండూ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. ఆర్బీఐ కీలక విధులలో కరెన్సీ ముద్రణ-పంపిణీ, ద్రవ్య విధానం రూపకల్పన, విదేశీ మారకపు నిర్వహణ, ఆర్థిక సంస్థలు%-%మార్కెట్ల పర్యవేక్షణ, చెల్లింపు వ్యవస్థల నియంత్రణ, ప్రభుత్వాలు%-%బ్యాంకులకు బ్యాంకర్‌గా సేవలందించడం వంటి అంశాలను ఆయన గుర్తు చేశారు. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభ సమయంలో గవర్నర్‌గా ఎదిరించిన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, అల్లకల్లోల సమయాల్లో నమ్మకం, స్థిర నాయకత్వం ఎంతో కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థ పరస్పర అనుసంధానాల నేపథ్యంలో బ్యాంకింగ్, బ్యాంకింగేతర రంగాలను సమర్థవంతంగా పర్యవేక్షించడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటంలో ఆర్బీఐ పాత్రను వివరించారు. కార్యక్రమంలో జీఎస్‌బీ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, పీజీ విభాగాధిపతి ప్రొఫెసర్ రనజీ అతిథిని సన్మానించారు. ప్రొఫెసర్ అజయ్‌కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విద్యార్థులు శాండిల్య అతిథిని పరిచయం చేయగా, మీనాక్షి, అన్సిక వందన సమర్పణ చేశారు.

# యడ్లపాడులో పోలీసుల దుశ్చర్యలపై చర్యలు తీసుకోవాలి

- పోలీసుల విచక్షణ రహిత దాడిలో 50 మంది వడ్డెరలకు గాయాలు
- జాతీయ వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ నేతృత్వంలో స్టేషన్ ముట్టడి

తెలంగాణ పత్రిక, హైదరాబాద్, నవంబర్ 18

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండలంలో ఆదివారం చోటుచేసుకున్న ఉద్రిక్తత తీవ్ర ఆందోళనకు దారితీసింది. స్థానికంగా రెండు సామాజిక వర్గాల మధ్య నెలకొన్న గొడవ నేపథ్యంలో యడ్లపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వడ్డెర ప్రజలు సుమారు 50 మందిపై పోలీసులు ఎలాంటి హెచ్చరిక లేకుండా విచక్షణ రహితంగా దాడికి దిగినట్లు ప్రత్యక్ష సాక్షులు ఆరోపిస్తున్నారు. లాఠీచార్జ్ రూపంలో జరిగిన ఈ దాడిలో పలువురు తీవ్రంగా గాయపడటమే కాకుండా, లాఠీలు విరిగేలా కొట్టడంతో స్పృహ తప్పి కొంతమంది నేలపై పడిపోయినా కూడా ఆపకుండా దాడి చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన సమాచారం హైదరాబాదులో ఉన్న జాతీయ అధ్యక్షులు వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ వరకు చేరగానే ఆయన అత్యవసరంగా స్పందించారు. వెంటనే సుమారు 100 మంది వడ్డెర నాయకులతో కలిసి అర్ధరాత్రి వేళ హుటాహుటిన యడ్లపాడు బయలుదేరి ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్





ఎదుట భారీ సంఖ్యలో జాతీయ, రాష్ట్ర నాయకులు గుమికూడడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా పీట్ల శ్రీధర్, వల్లేపు శివకుమార్ లు మాట్లాడుతూ "పోలీసులు ప్రజల రక్షకులు కానీ, వడ్డెరలపై ఇలా దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. బాధ్యులైన కానిస్టేబుళ్లను వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని హెచ్చరించారు. పీట్ల శ్రీధర్ తో పాటు వచ్చిన జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లపు శివకుమార్, పీట్ల మల్లేష్, జాతీయ నాయకులు, రాష్ట్ర స్థాయి నాయకులు, స్థానిక వడ్డెర ప్రతినిధులు కలిసి యడ్లపాడు ఎస్సై రామకృష్ణకు అధికారికంగా ఫిర్యాదు అందజేశారు. మొత్తం సంఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు చేసి, గాయపడిన వడ్డెరలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు కూడా సంఘటన పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు లాఠీలు ఝుళిపించిన తీరు, అనవసరంగా దాడికి దిగిన తీరు సోషల్ మీడియాలో వీడియోల రూపంలో వైరల్ అవ్వడంతో ఈ ఘటనపై తీవ్రమైన చర్చ నెలకొంది. యడ్లపాడు పోలీసుల దౌర్జన్యంపై రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, ఈ కేసు సుమోటోగా తీసుకుని, పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల దేశంలో నలుమూలల నుంచి వడ్డెర సమాజాన్ని ఏకం చేసి ఉద్యమం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, వడ్డెర సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్తు రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్









- వైద్య విద్యార్థులకు,యువతకు పిలుపునిచ్చిన మంత్రి లక్ష్మణ్..
- డ్రగ్స్‌కు దూరంగా, మంచి లక్ష్యాలకు దగ్గరగా ఉండాలి...హాస్పిటల్ సూపరిండెంటెంట్ డాక్టర్ వాణి
- సరదాతో అలవాటయ్యే చెడు అలవాటు జీవితాన్ని నాశనం చేస్తాయి..
- తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు వారి గురించి ఒక్కసారి ఆలోచించండి..ఉమెన్ %డ% చైల్డ్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి అనితా రామచంద్రన్..
- మంచి భవిష్యత్తు కోసం చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి:ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య..
- బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి: జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి..
- గాంధీ మెడికల్ కాలేజీలో నషాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం...

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 18:

డ్రగ్ మహమ్మారిపై ఉక్కు పాదం మోపి మత్తు రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నా డని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మంచి లక్ష్యాలను సాధించాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.సరదాతో అలవాటయ్యే చెడు అలవాట్లు జీవితాన్ని నాశనం చేస్తాయన్నారు. డ్రగ్స్‌కు దూరంగా జీవిత లక్ష్యాలకు దగ్గరగా అనే సందేశాన్ని ప్రతి ఒక్కరికి చేరేలా చూడాల న్నారు. మంగళ వారం గాంధీ మెడికల్ కళాశాలలోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట దివ్యాంగులు వయోవృద్ధులు అండ్ ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధకారిత శాఖ ఆధ్వర్యంలో నషాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత చదువు, ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిత్వ వికాసంలో నిలబెట్ట డం ప్రభుత్వ ప్రధాన బాధ్యత గా ఉందని మంత్రి అన్నారు.మత్తు పదార్థాల పెరుగుతున్న దుష్ప్రభావాల నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించిందని చెప్పారు.రాష్ట్రంలో డ్రగ్ సరఫరా మార్గాలను పూర్తిగా నిర్మిలించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈగల్ స్పెషల్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. నగరాల్లో విద్యాసంస్థల పరిస రాల్లో, ఆన్‌లైన్ ప్లాట్ ఫారమ్ ల్లో, డార్క్‌నెట్ ద్వారా జరిగే లావాదేవీలపై ఈగల్ టీమ్ నిరంతరం నిఘా పెట్టిందని చెప్పారు.రియల్ టైమ్ ఇంటెలిజెన్స్, డేటా విశ్లేషణ, వేగవంత మైన ఆపరేషన్లతో ఈ వ్యవ స్థ రాష్ట్ర పోలీసింగ్ విధానాన్ని కొత్త దిశగా నడిపించిందని అన్నారు.మత్తు నిరోధక చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఎంబీఏ కమిటీలు ఏర్పాటు చేసి,పాఠశా లలు,కళాశాలల్లో క్లబ్‌లు స్థాపించామని మంత్రి వివరించారు. ఇప్పటివరకు 15,891 విద్యాసంస్థల్లో 7,018 కార్యక్రమాల ద్వారా 1.45 కోట్ల మందికి అవగా హన కల్పించా మని చెప్పారు. డ్రగ్ మాఫియా ను ఒక్కో దశలో ఛేదిస్తూ ప్రభు త్వం ఉక్కుపాదం మోపుతోంద ని, నేర ప్రపంచాన్ని కట్టడి చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి లక్ష్మణ్ వివరించారు. మత్తు వ్యసనం వ్యక్తిగత అలవాటు కాదని,ఇది కుటుంబాలను కూల్చి వేసే ఒక అగ్నికీల అని మంత్రి హెచ్చరించారు.యువత రక్షణ తెలంగాణ భవిష్యత్తు రక్షణ అని, ఇది ముఖ్య మంత్రి అభిప్రాయమని చెప్పారు. యువత కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, కళాశాలల్లో కౌన్సె లింగ్ సేవలు, స్పోర్ట్స్%-%కల్చరల్ ఈవెంట్లు, డ్రగ్ ఫ్రీ క్యాంపెయిన్‌లు, మార థా న్‌లు నిర్వహిస్తూ సాను కూల వాతావరణం ఏర్పడు తోందని తెలిపారు. తల్లిదం డ్రులు, ఉపాధ్యా యులు, సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం అవసరమని అన్నా రు. డ్రగ్స్‌కు దూరంగా%ొ% కెరీర్‌కు దగ్గరగా, విజయాలకు దగ్గరగా, భవిష్యత్తుకు దగ్గర గా" అనే నినాదాన్ని విద్యార్థి జీవన సూత్రంగా తీసుకో వాలని మంత్రి పిలుపుని చ్చారు. అనంతరంమాదక ద్రవ్యాల నిర్మూలనలో సేవలం దిస్తున్న వాలంటీర్లను మంత్రి లక్ష్మణ్ సన్మానించారు. అనంతరం వైద్య విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్య క్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి అనితా రామచం ద్రన్, టీజీ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, హైదరా బాద్ కలెక్టర్ హరిచందన దాసరి, సీనియర్ సిటిజన్ అండ్ ట్రాన్స్ జెండర్ విభాగం డైరెక్టర్ శైలజ,హైదరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్, గాంధీ హాస్పిటల్ సూప రిండెంటెంట్ డాక్టర్ వాణి, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా,యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సీతారాం,వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఆమ్ ఆద్మీ పార్టీ యాత్రను విజయవంతం చేయండి

సంగారెడ్డి నవంబర్ 18(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..



ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జాడు చలావ్ యాత్రను విజయవంతం చేయాలని ఆమ్ అద్మీ పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఉమారాణి కోరారు. శుక్రవారం సంగారెడ్డిలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈనెల 15 నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ "జాడు చలావ్ యాత్రను " చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. జాడు చలావ్ యాత్ర: రేపటి నుండి సంగారెడ్డి సాయిబాబా మందిరం నుండి యాత్ర ప్రారంభమై హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వరకు సాగుతుందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ గుర్తు అయిన చీపురు (జాడు) స్ఫూర్తితో అవినీతిని, అసమర్థ పాలనను తరిమికొట్టే లక్ష్యంతో ఈ యాత్ర నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

## గుమ్మడిదల మునిసిపాలిటీ లో ఉచిత పశువైద్య శిబిరం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 18 తెలంగాణ పత్రిక

గుమ్మడిదల మునిసిపాలిటీ పరిధిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రైతుల పశువులకు గర్భ నిర్ధారణ, వంధ్యత్వ చికిత్స, సాధారణ వ్యాధుల పరీక్షలు జరిపి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. అలాగే ఫోడర్ సీడ్, మినరల్ మిక్చర్, కాల్షియం సిరప్, డీటీకింగ్ మందులు, దూడల కృమినాశక మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీవీఏహెచ్ఓ అధికారులు పశువుల ఎఫ్ఎండీ టీకాకరణ ప్రాధాన్యం, సమతుల్య ఆహారం అవసరం గురించి రైతులకు వివరించారు. క్రమం



తప్పకుండా డీవార్మింగ్ చేయడం ద్వారా పశువుల ఆరోగ్యం, పాలు మరియు ఉత్పాదకత పెరుగుతుందని వివరించారు. శిబిరానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను పొందారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక, (నవంబర్, 18)

భూపాలపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి మొగుళ్ళపల్లి గ్రామానికి చెందిన వల్లకొండ వీరన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా. మృతుడు వీరన్న చిత్రపటానికి పూలమాలవేసి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు వీరన్న లేని లోటును తీర్చలేనిదని ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారిని పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ డైరెక్టర్ , బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడిమల్ల రమేష్, దేవుని కుమార్ వడిదల జగ్గారావు బండారి రామస్వామి తోపాటు మొగుళ్ళపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి జారిపడ్డ గీత కార్మికుడు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( నవంబర్ 18 )

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని శనిగరం గ్రామంలోని గీతా కార్మికుడు పొన్నం మొగిలి 65 సంవత్సరాలు తన గీతా కార్మిక వృత్తి లో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి జారి కింద పడటంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయని గ్రామస్తులు తెలిపారు. వెంటనే అక్కడ ఉన్న తన తోటి గీతా కార్మికులు అతనిని చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ కి తరలించారని గ్రామస్తులు తెలిపారు. గీత కార్మిక వృత్తి చేసుకుంటేనే ఇల్లు గాడిసె పరిస్థితి ప్రమాదం కారణంగా కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. తనకి ఇలా జరగడంతో తన కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. కావున ప్రభుత్వం నుండి తన కుటుంబానికి ఏదైనా సహాయం చేయాలని అతని కుటుంబ సభ్యులు, పలువురు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## కరపత్రం ఆవిష్కరణ



గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

భారత గడ్డపై కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లాలో బస్సు యాత్రలో భాగంగా గుండాల మండలంలో 21న జరిగే బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళవారం మండల కేంద్రంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరిచంద్ర మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్యతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గూడెపు వెంకటయ్య, ఉప్పుల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దుర్గం సురేష్ గౌడ్ దంపతులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక, (నవంబర్18,).

దూలం భారతి-సుధాకర్ గౌడ్ దంపతుల కుమారుడు దూలం మణి-సుష్మ దంపతుల వివాహ వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు తెలంగాణ పత్రిక స్టాఫ్ రిపోర్టర్, డీఎస్ న్యూస్ యూట్యూబ్ ఛానల్ అధినేత దుర్గం సురేష్ గౌడ్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మూడుముళ్ల బంధంతో..ఏడడుగుల అనుబంధంతో ఏకమైన ఈ జంట నిండు నూరేళ్లు, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## అంబేద్కర్ భవనం అప్పగించడం లేదని ఎమ్మెల్యే కి వినతిపత్రం

-మల్లయ్య



చిట్యాల, నవంబర్ 18( తెలంగాణ పత్రిక):

మంగళవారం రోజు మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం మూడు సంవత్సరాల క్రితం 23 లక్షలతో నిర్మించి ప్రారంభించినప్పటికీ అంబేద్కర్ సంఘానికి ఆ భవనం అప్పగించడం లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ వినతి పత్రం ఇచ్చారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ సంఘానికి,అంబేద్కర్ అభిమానులకి,అంబేద్కర్ వాదులకి,మండల ప్రజలకి ఉపయోగంలో ఉండాల్సిన అంబేద్కర్ భవనం నిరుపయోగంగా ఉందని ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయిందని ఎమ్మెల్యే కి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి అంబేద్కర్ భవనం అప్పగించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది

## జన్నారం లో 127 షాది ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



జన్నారం మండల ప్రతినిధి నవంబర్18(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలం లో 127 షాది ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులు మంజూరు అయ్యాయి. మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, అధికారులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని తల్లులకు అండగా రేవంత్ రెడ్డి సర్కార్ తోడుగా నిలుస్తుందన్నారు. తల్లిదండ్రులు ఆడ బిడ్డ పెండ్లి చేయాలంటే ఎన్నో ఇబ్బందులు ఉంటాయని ,రాష్ట్రం లోని మహిళలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దర్శన్‌లో భాగంగా కాలనీల పరిశీలన

-బీహెచ్ఎన్ఎమ్‌సి పనులను సమీక్షించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 18 తెలంగాణ పత్రిక

భారతీ నగర్ డివిజన్‌లో బస్తీ దర్శన్ కార్యక్రమం సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి బుధవారం ఇంజనీరింగ్ విభాగం, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎల్.ఐ.జి కాలనీ మరియు బాంబే కాలనీలను సందర్శించారు. ఎల్.ఐ.జి కాలనీలో కొనసాగుతున్న కంపౌండ్ వాల్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పలు సూచనలు చేశారు. అదేవిధంగా, వాటర్ డ్రెయిన్ సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బాంబే కాలనీకి వెళ్లి అక్కడి రోడ్డుల పరిస్థితిని పరిశీలించారు. ముందుగా యూజీడి లైన్ వేయించి, అనంతరం రోడ్డు పనులను చేపట్టాలని సూచిస్తూ హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులకు నూతన యు జి డి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎల్.ఐ.జి కాలనీలో అవసరమైన ప్రాంతాల్లో కొత్త సిసి రోడ్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డి.ఈ దేవేందర్, ఏ.ఈ ఫైజన్, ఎల్.ఐ.జి కాలనీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మణ్, సామ్యూల్ జాన్, యువజన బి ఆర్ యెస్ అధ్యక్షుడు నరసింహ, మైనారిటీ కార్యదర్శి ఘౌస్, డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు అజీముద్దీన్, కుతుబుద్దీన్, జకీర్, నరేష్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భద్రత, బాలికల రక్షణ, చట్టపరమైన సహాయం అందించడంలో భరోసా కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని







-బాలికల భద్రతపై భరోసా అవగాహన సదస్సు-

-మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,18 (తెలంగాణ పత్రిక):

ఈ రోజు మెదక్ టౌన్‌లోని బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భరోసా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. భరోసా సిబ్బంది బాలికల పై లైంగిక దోపిడి, దుర్వినియోగం మరియు హింస నివారణపై అవగాహన కార్యక్రమంను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, సురక్షిత ప్రవర్తనా పద్ధతులు, ప్రమాద సంకేతాలను గుర్తించడం, సహాయం కోసం ఎప్పుడు ఎలా సంప్రదించాలి వంటి అంశాలపై మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా మెదక్ భరోసా కోఆర్డినేటర్ శ్రీమతి సౌమ్య విద్యార్థులకు పోక్సో (POCSO) చట్టాల పై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అంశాలను ఉదాహరణలతో వివరించారు. లైంగిక వేధింపులకు గురైన సందర్భంలో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు నుండి నిందితుడికి శిక్ష పడే వరకు జరిగే మొత్తం చట్టపరమైన ప్రక్రియను కూడా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. FIR నమోదు, మెడికల్ పరీక్ష, కౌన్సెలింగ్, కోర్టు విచారణ, మరియు బాధితురాలికి అందించే సహాయక చర్యల గురించి వివరించారు. బాధితులను రక్షించడం, వారి గోప్యతను కాపాడడం, మరియు నిందితుడికి శిక్ష పడడం వరకు భరోసా కీలక పాత్ర పోషిస్తుందని ఆమె తెలిపారు.బరోసా సెంటర్ కౌన్సెలర్ విద్యార్థులకు ఫిలిస్ క్రిస్టల్ పద్ధతి ద్వారా నిర్వహించే థెరపీల గురించి వివరణాత్మకంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ. ఎస్. మహేందర్ మాట్లాడుతూపిల్లల పై జరిగే అకృత్యలు, లైంగిక దాడులు వంటి నేరలను నీవారించడానికి 2012 లో పోక్సో చట్టం అమలులోనికి వచ్చిందని అన్నారు.పిల్లల పై జరిగే నేరలకు నిందితులకు 3 సంవత్సరల నుండి జీవిత ఖైదు లేదా ఉరి శిక్ష వంటి కఠిన శిక్షలు ఉంటాయని తెలియజేశారు.పిల్లల పై జరిగే నేరలను నీవరించడానికి అవగాహనా సదుస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి మరో ముగ్గురికి పోక్సో చట్టాల పైన అవగాహనా కల్పించాలని విద్యార్థులకు అయన పిలుపునిచ్చారు.సమాచార మధ్యమాలను అవసరం ఉన్నంత వరకే వాడుకోవాలని, అపరిచిత వ్యక్తులు పంపే మెస్సేజ్ లకు స్పందించవద్దని అయన తెలిపారు.మహిళల భద్రత, బాలికల రక్షణ, మరియు చట్టపరమైన సహాయం అందించడంలో భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. బాలికలు ఎదుర్కొనే సమస్యలను భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని, ప్రతి విద్యార్థి భద్రత కోసం పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని అదనపు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్, మెంబెర్ ఉప్పలయ్య , బాలనర్సిములు, ఇంచార్జ్ DEO విజయ, స్కూల్ ప్రిన్సిపాల్ రాధారాణి, భరోసా టీం పాల్గొన్నారు

# వామ్మో ఇది పల్లెదవాఖానేనా

- వైద్యం కోసం వెళ్తే గంపెడు రోగాలు తగిలించుకొని రావాల్సిందే...
- అపరిశుభ్రతతో అస్తవ్యస్తంగా పల్లె దవాఖాన
- ఆస్పత్రి గుమ్మాన్నీ మూసుకుపోయిన పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు
- ఈ సెంటర్ కింద 5000 ల జనాభా..
- 230 మంది హై స్కూల్ విద్యార్థుల మధ్యలో పల్లెదవాఖాన
- నిర్లక్ష్యం ధోరణిలో పల్లె దవాఖాన వైద్యాధికారి సిబ్బంది..

నర్సంపేట నవంబర్ 18 తెలంగాణ పత్రిక

ఉన్న రోగాలకు నయం చేసుకోవడానికి పల్లెదవాఖానకు వెళ్తే అదనంగా గంపెడు రోగాలను అంటు పెట్టుకునే పరిస్థితి నర్సంపేట పట్టణంలోని 23వ వార్డులో గల పల్లెదవాఖానలో ఈ అమానుష పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వ ఆసుపత్రి పై అధికారులు ఇంత నిర్లక్ష్యమా అని వామ్మో ఇది పల్లెదవాఖానేనా అనే పరిస్థితి నర్సంపేట పట్టణ కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ లో



ఆవరణలో వెలుగులోకి వచ్చింది. ఆ పల్లె దవఖానలోకి వెళ్లాలంటే కష్టతరమే.. ఏ గడ్డిలో నుంచి ఏ పాము వస్తుందో ఏ చెత్తలో నుంచి ఏ పురుగు వస్తుందో తెలియని పరిస్థితి అనిఅక్కడికి వచ్చే రోగులు ఆందోళన చెందుతున్నారు.ఆసుపత్రి ప్రధాన గుమ్మం నుండి మొదలుకొని చుట్టూ పరిసరాలు మొత్తం గడ్డి, ముళ్ళపోదలతో ఆకు అలములతో మూసుకుపోయిన ఒక ఆసుపత్రి అంటే దేవాలయంతో సమానం, డాక్టర్లంటే దేవతలతో సమానం అంటారు. కానీ ఆస్పత్రి చుట్టూ చూస్తే గంపెడు రోగాలు తగిలించుకొని పోవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఈ సెంటర్ పరిధిలో 5000 మంది జనాభాకు బిపీ షుగర్ వివిధ రోగాలను నయం చేసుకోవడం కోసం ఈ సెంటర్ కు వస్తుంటారు.కానీ ఈ ఆస్పత్రికి వస్తే తక్కువవుడు ఏమో కానీ మళ్ళీ ఇంకో కొత్త రోగం వెంటేసుకొని వెళ్లాల్సిందేనని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇదే సెంటర్ వద్ద గల ప్రభుత్వ పాఠశాలలో 230 మంది విద్యార్థులు కూడా ఉన్నారు. వారికి జలుబు దగ్గు జ్వరము ఏది ఏమైనా కూడా ఈ పల్లె ఆసుపత్రిలోకి రావాలి.కానీ విద్యార్థులు రావాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రావాల్సిందే అని అక్కడి స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో. నేను రాను బిడ్డో సర్కారు దావఖానకు అనే విధంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.పల్లె దావఖాన పై నిర్లక్ష్యం వహిస్తున్న విద్యాధికారిపై ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పల్లె ధావఖాన పరిసరాల పరిశుభ్రత పట్ల మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చిన కూడా ఎవరు రాలేదు. ప్రస్తుతం భవనం శిథిలావస్థలో ఉన్నది. నిత్యం మా పల్లె దవాఖానకు ప్రజలు విద్యార్థులు వస్తుంటారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేస్తాం. అని వైద్యాధికారి భావన వివరణ ఇచ్చారు.

# బుద్ధారం గ్రామంలో కార్తీక మాస శివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే జీఎస్సార్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,,(తెలంగాణ పత్రిక నవంబర్ 18)

గణపురం మండలంలోని బుద్ధారం గ్రామంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసంలోని మాస శివరాత్రి సందర్భంగా నిర్వహించి భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలంలోని బుద్ధారం గ్రామంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసంలోని మాస శివరాత్రి సందర్భంగా నిర్వహించిన లక్ష బిల్వర్చన, రుద్ర హెూమం పూజా కార్యక్రమాల్లో భూపాలపల్లి



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఆలయ పురోహితుల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజలు శాంతి, సమృద్ధి, అభ్యుదయం కలగాలని స్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు భక్తులు పాల్గొన్నారు. పురోహితుల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజలు శాంతి, సమృద్ధి, అభ్యుదయం కలగాలని స్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, బాలికల రక్షణ, చట్టపరమైన సహాయం అందించడంలో భరోసా కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని

- బాలికల భద్రతపై భరోసా అవగాహన సదస్సు
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్

వెల్దుర్తి మండల ప్రతినిధి,నవంబర్,18 (తెలంగాణ పత్రిక):





ఈ రోజు మెదక్ టౌన్‌లోని బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భరోసా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. భరోసా సిబ్బంది బాలికల పై లైంగిక దోపిడి, దుర్వినియోగం మరియు హింస నివారణ పై అవగాహన కార్యక్రమంను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, సురక్షిత ప్రవర్తనా పద్ధతులు, ప్రమాద సంకేతాలను గుర్తించడం, సహాయం కోసం ఎప్పుడు ఎలా సంప్రదించాలి వంటి అంశాలపై మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా మెదక్ భరోసా కోఆర్డినేటర్ శ్రీమతి సౌమ్య విద్యార్థుల కు పోక్సో చట్టాల పై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అంశాలను ఉదాహరణలతో వివరించారు. లైంగిక వేధింపులకు గురైన సందర్భంలో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు నుండి నిందితుడికి శిక్ష పడే వరకు జరిగే మొత్తం చట్టపరమైన ప్రక్రియను కూడా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. FIR నమోదు, మెడికల్ పరీక్ష, కౌన్సెలింగ్, కోర్టు విచారణ, మరియు బాధితురాలికి అందించే సహాయక చర్యల గురించి వివరించారు. బాధితులను రక్షించడం, వారి గోప్యతను కాపాడడం, మరియు నిందితుడికి శిక్ష పడడం వరకు భరోసా కీలక పాత్ర పోషిస్తుందని ఆమె తెలిపారు. బరోసా సెంటర్ కౌన్సెలర్ విద్యార్థులకు ఫిలిస్ క్రిస్టల్ పద్ధతి ద్వారా నిర్వహించే థెరపీల గురించి వివరణాత్మకంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ.ఎస్. మహేందర్ మాట్లాడుతూ పిల్లల పై జరిగే అకృత్యలు, లైంగిక దాడులు వంటి నేరలను నీవారించడానికి 2012లో పోక్సో చట్టం అమలులోనికి వచ్చిందని అన్నారు. పిల్లల పై జరిగే నేరలకు నిందితులకు 3 సంవత్సరల నుండి జీవిత ఖైదు లేదా ఉరి శిక్ష వంటి కఠిన శిక్షలు ఉంటాయని తెలియజేశారు. పిల్లల పై జరిగే నేరలను నీవరించడానికి అవగాహనా సదుస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి మరో ముగ్గురికి పోక్సో చట్టాల పైన అవగాహనా కల్పించాలని విద్యార్థులకు అయన పిలుపునిచ్చారు. సమాచార మధ్యమాలను అవసరం ఉన్నంత వరకే వాడుకోవాలని, అపరిచిత వ్యక్తులు పంపే మెస్సేజ్‌లకు స్పందించవద్దని అయన తెలిపారు. మహిళల భద్రత,బాలికల రక్షణ, మరియు చట్టపరమైన సహాయం అందించడంలో భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. బాలికలు ఎదుర్కొనే సమస్యలను భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని, ప్రతి విద్యార్థి భద్రత కోసం పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్, మెంబెర్ ఉప్పలయ్య, బాలనర్సిములు, ఇంచార్జ్ DEO విజయ, స్కూల్ ప్రిన్సిపాల్ రాధారాణి, భరోసా టీం పాల్గొన్నారు

# నాలుగు గంటలకే కార్యాలయాలకు తాళాలు వేసిన ఉత్తమ ప్రభుత్వ అధికారులు

వాంకిడి, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):-






వాంకిడి మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజాసేవలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంగళ వారం సాయంత్రం నాలుగు గంటలకే అధికారులు కార్యాలయాలకు తాళాలు వేసి వెళ్లిపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. వ్యవసాయ శాఖ, సహకార సంఘం కార్యాలయాలు, ఆయుర్వేదిక్ పశుసంవర్ధక శాఖ దవాఖనాలు ముందుగానే మూసి వేయటం స్థానికుల్లో ఆగ్రహం రేపింది. ప్రతిరోజూ ఉదయం 11గంటల తర్వాతే కార్యాల యాలకు వచ్చి, నాలుగు గంటలకే వెళ్లిపోవడం అలవాటైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ పరిస్థితి పై ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనుల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలు గంటలకొద్దీ నిరీక్షించాల్సి వస్తుండడంతో సేవలు అందక ఇబ్బందులు పెరుగుతున్నాయి. అధికారుల సమయ పాలన లేమి ప్రభుత్వం పై విశ్వాసం దెబ్బతీస్తోందని స్థానికులు పేర్కొన్నారు. అధికారులు నిర్ణీత సమయానికి హాజరై, సాయంత్రం ఐదు గంటల వరకు కార్యాలయాలు తెరిచి ఉండేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరిం చడంలో బాధ్యతతో వ్యవహరించాలని స్థానికులు స్పష్టం చేశారు.

# నషా ముక్త్ భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- నషా ముక్త్ భారత్ కార్యక్రమనికి ఐదు సంవత్సరాలు పూర్తి
- మెదక్ అదనపు ఎస్పీ ఎస్.మహేందర్

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,18 (తెలంగాణ పత్రిక):





నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ సిబ్బంది మరియు అధికారులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, అక్రమ విక్రయం వంటి కార్యకలాపాలు యువత భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్యలు అని పేర్కొంటూ, వాటిని అరికట్టడానికి పోలీసులు ప్రజలు కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బందితో అదనపు ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉంటానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తానని, సమాజంలో ఎవ్వరూ మాదకద్రవ్యాల బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం అంకితభావంతో పనిచేస్తానని వాళ్లందరూ ప్రమాణం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావం వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని, అందుకే పోలీస్ వ్యవస్థతో పాటు ప్రతి పౌరుడు అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని ఆయన అన్నారు. భారతదేశం అభివృద్ధి బాటలో ముందుకు సాగాలంటే యువతను డ్రగ్స్ ముప్పు నుండి రక్షించడం మొదటి అడుగు అని అదనపు ఎస్పీ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల పై పోరాటం ఒక సామూహిక బాధ్యతగా తీసుకొని, కుటుంబాలు – విద్యాసంస్థలు – సమాజం కలిసి అవగాహన పెంపొందించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్ ఏఆర్ డియస్పి రంగా నాయక్ ఏఓ శ్రీమతి మని ఆర్ఐ శైలందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఎసైలు సిబ్బంది పాల్గొన్నారు.

# భూమి అమ్మకానికి లక్కీడ్రా పేరుతో మోసం

భిక్నూర్, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన గడ్డం రాజు బసవన్నపల్లి, రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్వాన్నపల్లి గ్రామంలో లక్కీ డ్రా పేరుతో ప్రజలను మోసం చేసి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఒక వ్యక్తిపై రాజంపేట పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు, ఈ సూచన మేరకు తేదీబీ 17-11-2025 న రాజంపేట పోలీసులు ప్రత్యేక తనిఖీ నిర్వహించినప్పుడు, గ్రామానికి చెందిన ఇతను తన సొంత వ్యవసాయ భూమి సర్వే నంబర్ 35 /ఆ2/2 లో మొత్తం 2 ఎకరాల 10 గుంటలు భూమిని అమ్మున్నట్లు చెప్పి 500 టోకెన్ మెగా ల్యాండ్ సెల్ లక్కీ డ్రా, పేరుతో అమ్మునట్లు చెప్పి ఒక వ్యక్తి నుండి 10000/-చొప్పున మొత్తం 500 మంది నుండి డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో, పాంప్లెట్స్, వాట్సాప్ స్టేటస్లు ,మరియు గ్రూపులు సృష్టించి విస్తృత ప్రచారం చేసినట్లు విచారణ తేలింది, తేదీ 16-11-2025 న నలుగురు వ్యక్తులు అతని నెంబర్కు ఫోన్పే ద్వారా 10000,/- చొప్పున, ?40000/-చెల్లించి లక్కీ డ్రా లో నమోదైనట్లు పోలీసు దర్యాప్తులో నిర్ధారణ అయింది, అదేవిధంగా మరో ఆరుగురు వ్యక్తులు కూడా డబ్బులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో పోలీసులు జోక్యం చేసుకొని నేరాన్ని అడ్డుకున్నారు, నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు, భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సంపత్ కుమార్ తెలిపారు, నిందితుని నుండి లక్కీ డ్రా పాంప్లెట్, 500 టోకెన్ల వివరాలతో ఉన్న బుక్లెట్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నాం అని తెలిపారు,




ఈ సందర్భంగా బిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, లక్కీ డ్రా, మెగా ఆఫర్లు, ల్యాండ్ సెల్ స్కీములు వంటి వాటి పేరుతో వస్తున్న మోసపూరిత ప్రకటనలు నమ్మి ఎవరు డబ్బులు చెల్లించవద్దని, ఇలాంటి అనుమానస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు.

# వివోఏలు తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేత

- వివోఏ అధ్యక్షురాలు కూరాకుల దేవలక్ష్మి ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 18



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల తాహసిల్దార్ కు గ్రామలలో మహిళా సంఘాలు ద్వారా కొనుగోలు కేంద్రాలు నడిపిస్తున్న వివోఏ లతోపాటు ఇన్చార్జీలు వారిపై జరుగుతున్న భౌతిక దాడులపై వివోఏ మండల అధ్యక్షురాలు కూరాకుల దేవ లక్ష్మి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలు ఇవ్వడం జరిగింది అట్టి కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నాము మా కొనుగోలు కేంద్రాలల్లో భాగంగా మా నిర్వాహకులపై కొందరు భౌతిక దాడి చేస్తూ మా పైన అసభ్య పదజాలం వాడుతూ మహిళలని చూడకుండా తీవ్రంగా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇటీవల ముచ్చర్ల గ్రామంలోని హీరాలాల్ తండా కొనుగోలు కేంద్రంలో నూతన గ్రామ సంఘం వివోఏ అయినా విస్లావత్ పద్మ పై ఐదుగురు భూక్యా తుకారాం భూక్యా లక్ష్మి మాలోత్ వెన్నెల మూడే గురుసింగ్ మూడే ప్రశాంత్ అనే వారు భౌతికంగా దాడి చేస్తూ అసభ్య పదజాలాన్ని వాడుతూ మహిళ అని కూడా చూడకుండా తీవ్రంగా గాయపరిచారు అడ్డువచ్చిన పద్మ కొడుకుపై కూడా దాడి చేశారనీ వారు తెలుపుతూ తాము సంబంధిత అధికారులకు ఇట్టి విషయం తెలియజేసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు దేవలక్ష్మి మంజుల పావని తెలిపారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పత్తి దగ్ధం.



గుండాల తెలంగాణ పత్రిక ప్రతినిధి( యాదాద్రి)

గుండాల మండలం లోని మరిపడిగా గ్రామానికి చెందిన రైతు బోయిని అంజయ్య పత్తి పంటను సాగు చేసి ఇంట్లో ఆరబోసి ఉంచగా ప్రమాదవశత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సుమారు 40 క్వింటాల పత్తి దగ్ధం అయ్యిందని తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చేతి కందిన పంట దగ్ధం అవ్వడంతో రైతు, కుటుంబ సభ్యులరోదన వర్ణనాతీతం.

# మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ , లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబందు రామాయంపేట ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




భిక్నూర్, నవంబర్ 18 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం జంగంపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ దగ్గర ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడము జరిగినది, ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు, చెవి,ముక్కు,గొంతు, వరిబీజ ము,బీజకుట్టు,గడ్డలు, థైరాయిడ్ గడ్డలు,గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో 139 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది,ఆపరేషన్, పరీక్షలు అవసరము ఉన్న వాళ్ళ 35మందిని రిపర్ రాయడం జరిగింది.వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు,పరీక్షలు చేయడం జరుగుతుంది అని ఈవైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు ఉష ,మేఘన,దీప్తి.మార్కెటింగ్ నాగార్జున బాలకృష్ణ, కవిత, ఝాన్సీ, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానం సందర్శించిన భద్రత ఏర్పాట్లు ను పరిశీలించిన డిఎస్పీరఘు చందర్

గొల్లపల్లి నవంబర్ 18 తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంను జగిత్యాల డిఎస్పి సందర్శించి రాబోయే ఏడువారాల జాతరకు జాతర ఏర్పాట్ల పర్య వేక్షించారు ఆయన వెంట ధర్మపురి సిఐ,రామ్ నరసింహారెడ్డి ఈ సందర్భంగా డిఎస్పి, రఘు చందర్ మాట్లాడుతూ జాతరకు తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్ల ట్రాఫిక్ రెగ్యులరైజేషన్ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు జాతర కు వచ్చే భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో జాతర నిర్వహించుకోవాలని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ శాంతయ్య, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, యువకులు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అక్షింతలు ఆశీర్వధించిన ఎమ్మెల్యే పద్మావతి



మోతె నవంబర్ 18 తెలంగాణ పత్రిక

చిన్నారులను ఆశీర్వధించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంగళవారం మండల పరిధిలోని రాఘవా పురం ఎక్స్ రోడ్డు లోని శ్రీ రామ పంక్షన్ హాలో లో నామవరం మాజీ సర్పంచ్ మట్టి పల్లి వెంకన్న మనుమరాండ్ల పట్టు వస్త్ర అలంకరణ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన ఆమె అక్షింతలు వేసి దీవించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , మాజీ జడ్పి టిసి పందిళ్ళ పల్లి పుల్లా రావు , కిసాన్ సెల్ కో ఆర్డినేటర్ మధు సుధన్ రెడ్డి , మండల యూత్ అధ్యక్షులు వెలుగు వీరన్న , వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సొసైటీ మాజీ చైర్మన్ నర్సయ్య మృతి



మోతె నవంబర్ 18 తెలంగాణ పత్రిక

గుండె పోటు తో గంగర బోయిన నర్సయ్య మృతి చెందడం కుటుంబానికి మత్య సొసైటీ కి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన నర్సయ్య మత్య సహకార సొసైటీలో అధ్యక్షులుగా పనిచేసి సొసైటీ అభివృద్ధికి ఎంత గానో కృషి చేశారని చెప్పారు మృతుని కుటుంబానికి సంతాపం ప్రకటించి సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ యం మధు సుధన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు , మాజీ యం పి పి ఝాన్సీ శంకర్ నాయక్ , మాజీ సర్పంచ్ బాణోత్ వెంకన్న , కృష్ణా రెడ్డి , ఇండ్ల ధన మూర్తి , వెంకటేశం , లింగయ్య , రామాంజనేయులు , దేవుల , బొర్ర సతీష్ తదితరులు పాసల్గొన్నారు

## సీనియర్ జర్నలిస్టుని పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 18(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన ఆంధ్రజ్యోతి పత్రిక డివిజన్ అధ్యక్షులు రాచన్న పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సహస్ర లింగార్చన కార్యక్రమం లో పాల్గొన్న శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 18(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ పట్టణంలో సోమవారం రాత్రి కైలాసగిరి శివాలయం క్షేత్రం నందు కార్తీక మాస చివరి సోమవారం సంధర్భంగా నిన్నరాత్రి ఆ పరమేశ్వరు డికి సహస్ర లింగార్చన కార్యక్రమం జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ సోదరుడు తట్టు విశ్వనాథ్ లు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిగా శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా తట్టు నారాయణ సోదరుడు తట్టు విశ్వనాథ్ లు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అల్లాడి వీరేశం మరియు అల్లాడి నర్సింహులు,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం సీనియర్ నాయకులు నామ రవికిరణ్ రాజేందర్ రెడ్డి చిన్న రెడ్డి బిసి సెల్ మండల అధ్యక్షులు అమిత్ కుమార్ భీమ్ రావ్ రాథోడ్ ప్రసాద్ శ్రీశైలం గణేష్ స్వామి నందు స్వామి మల్లు శివ నాగేష్ నరేష్ మల్లేష్ నర్సింహా రెడ్డి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## సేవా ధోరణి కంటే వసూళ్లకే ప్రాధాన్యం ఇస్తున్న ధోరణి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది

- ఎక్సైజ్ అధికారుల చర్యలపై శేరిలింగంపల్లి బార్ అండ్ రెస్టారెంట్, యజమానుల ఆవేదన..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,నవంబర్ 18, ( తెలంగాణ పత్రిక )






శేరిలింగంపల్లి హైటెక్ నగరంగా, అధిక ఆదాయ వనరులకు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ గా పేరు గాంచిన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్సైజ్ విభాగం అధికారుల వ్యవహారశైలి వ్యాపార వేత్తలకు పెనుభారంగా మారుతోందని బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నుండి వచ్చే ఒత్తిడులు, మరికొన్ని అనధికారిక డిమాండ్లు తమపై భారీ భారం మోపుతున్నాయని వ్యాపారులు పేర్కొన్నారు. సేవా ధోరణి కంటే వసూళ్లకే ప్రాధాన్యం ఇస్తున్న ధోరణి తీవ్ర ఆందోళన కలిగిస్తోందని వారు వాపోయారు. ప్రతి నెల కొంతమంది వ్యాపారుల నుండి అధిక విలువ గల మద్యం బాటిళ్లు వంటి ప్రయోజనాలను కోరుతున్న పరిస్థితులు వ్యాపారాన్ని దెబ్బతీస్తున్నాయని వారి ఆరోపణ. మద్యం దుకాణాల పర్మిట్ రూముల అక్రమ నిర్వహణ, బెల్ట్ షాపుల పెచ్చు పెరుగుదల పై ఆందోళన మద్యం దుకాణాల పర్మిట్ రూముల్లో అనుమతించిన పరిమితికీ మించి వందలమంది కూర్చునే విధంగా వేల స్క్వేర్ ఫీట్లలో 30 నుండి 50 టేబుల్ల వరకు సెట్టింగ్లు ఏర్పాటు చేసి ఎక్సైజ్ శాఖ నిబంధనలను ఉల్లంఘించి అక్రమగ పర్మిట్ రూములను నిర్వహణ, చేస్తున్న స్థానిక ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోగా, నియోజకవర్గంలో బెల్ట్ షాపులు బహిరంగంగా నడుస్తున్నప్పటికీ చర్యలు తీసుకున్నట్లు ఏక్కడ కనిపించడం లేదని యజమానులు తెలిపారు. ఈ పరిస్థితుల వల్ల చట్టబద్ధంగా నడుస్తున్న తమ వ్యాపారాలకే నష్టం జరుగుతోందని బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక భారానికి తోడు అనధికారిక భారాలు అద్దె, సిబ్బంది జీతాలు, పన్నులు, లైసెన్స్ ఫీజులు ఇవన్నీ భరించడం కష్టమవుతున్న ఈ సమయంలో అదనంగా పడుతున్న భారం వల్ల వ్యాపారాలు దెబ్బతింటున్నాయి. కొందరు ఆస్తులు అమ్మి వ్యాపారాన్ని కొనసాగిస్తున్న పరిస్థితులపైనా వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, బార్ అండ్ రెస్టారెంట్ వ్యాపారుల విజ్ఞప్తి.. ఇది ఇలానే కొనసాగితే మా కుటుంబాలు రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి వస్తుంది. మా సమస్యలను ప్రభుత్వం గమనించి, సంబంధిత విభాగంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి, అని బార్ అండ్ రెస్టారెంట్ వ్యాపారులు విన్నవించుకుంటున్నారు..

# తుమ్మల లాంటి నేతలను వదులుకోవడం తప్పే

-మొదటిపేజీ తరువాయి: బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను భవిష్యత్తులో తాము పోషించబోతున్నామన్నారు. కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తనను ఏ విధంగా పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాన్ని తెలియజేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడప్పుడే ఆలోచన చేయటం లేదని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో నుంచి తనను సస్పెండ్ చేశారని.. ఆ పార్టీతో తనకెటువంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. కుట్రతో బీఆర్ఎస్ నుంచి తనను బయటికి పంపించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది కుట్ర చేసి తనను.. తన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశారన్నారు. తన జీవితంలో చిన్న పొరపాటు కూడా చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తనకు ఎక్కడా ఎటువంటి అవకాశం ఇవ్వలేదని.. కనీసం ఒక టీచర్ పోస్ట్ కూడా ట్రాన్స్ఫర్ చేయించుకోలేకపోయానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌లో జాగృతి కార్యకర్తలకు అన్యాయం చేశారని... కనీస గుర్తింపు ఇవ్వలేదని కవిత సంచలన కామెంట్స్ చేశారు. కవిత ఇంకా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన జిల్లా ఖమ్మం జిల్లా అని జాగృతి అధ్యక్షురాలు అన్నారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఖమ్మం జిల్లా పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. వెంగళరావు హయాంలో జిల్లా విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరువాత పెద్దలు తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి కోసం ఎవరి ప్రయత్నం వారు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇంకా ఖమ్మం అభివృద్ధి చెందాల్సి ఉందని.. సీతారామ ప్రాజెక్టును కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ రావాలన్నదే తన ఆశయమని.. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని కవిత స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి విప్లవాత్మక మైన మార్పులు రావాలని.. అన్ని వర్గాలకు అధికారం అందాలని ఆకాంక్షించారు. బీసీలకు భిక్షం వేయొద్దని.. బిక్షం వేస్తే తీసుకోవడానికి వాళ్ళు బిచ్చగాళ్ళు కాదన్నారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి బీసీల ద్రోహిగా మిగిలిపోతారని.. నూటికి నూరు శాతం బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జమలాపురం టెంపుల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జమలాపురం ఆలయంపై దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. పాతర్లపాడులో సామినేని రామారావు దారుణ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. రామారావు హత్యపై డీజీపీని కలువనున్నట్లు కవిత తెలిపారు. హత్యా రాజకీయాలు సరికాదన్నారు. రేపు (బుధవారం) హైదరాబాద్‌లో సింగరేణి కార్మికుల సమస్యలపై సింగరేణి భవన్‌ను ముట్టడించబోతున్నామని ప్రకటించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి, కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ఆయకట్టు స్థిరీకరించి రైతాంగానికి సాగు నీరు అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి వచ్చే వరకు వారి తరఫున పోరాడుతామని స్పష్టం చేవారు. తెలంగాణలో పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని.. సీసీఐతో మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

-మొదటిపేజీ తరువాయి:పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి అరవైసార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, చల్లా ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలేనని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రైతుబంధు రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లు, కార్పొరేట్లకు లాభం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మేలుకోకపోతే తెల్ల బంగారం పత్తిని తెచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించాక పత్తి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. తెలంగాణలో 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, బీజేపీ తప్పుడు విధానాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సీసీఐ తుగ్లక్ వంటి పిచ్చి నిర్ణయాలు తీసుకొని రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులన్నీ రెండు రోజులుగా మూతపడ్డాయి. పత్తి రైతులంతా అయోమయంలో ఉన్నారు. ఈరోజు రైతులకు పత్తిని అమ్ముకోవడానికి అవకాశం లేక అడ్డగోలుగా దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. పత్తికి మద్దతు ధర రూ. 8,100. కానీ, రూ.6 వేలకే రైతులు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. క్వింటాల్ మీద రూ.2000ల చొప్పున పత్తి రైతులు నష్టపోతున్నారు. మాటల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరచేతిలో వైకుంఠం చూపించి, చేతల్లో నరకం చూపిస్తున్నాయని అన్నారు. వరదలు, తుఫాన్‌ల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతే తుగ్లక్ నిర్ణయాలతో మరింత ఇబ్బంది పెట్టడం సరికాదు. ఒకవైపు అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిపోయింది. పంట చేనులన్నీ దెబ్బతిన్నాయి. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 8 నుంచి 12 శాతం తేమ విధానాన్ని సవరించి, కపాస్ యాప్ ని రద్దు చేయండి. స్మార్ట్ ఫోన్లు లేకపోవడం వల్ల కపాస్ యాప్‌లో నమోదు చేయడం రైతులకు కష్టమైన పని. గత సంవత్సరం లాగానే 12 క్వింటాల పత్తి కొనాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. బీజేపీ ఎంపీలు ఒక్కసారి కూడా నోరు విప్పరు. రైతుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడగరు. కేసీఆర్‌ని, బీఆర్ఎస్‌ని తిట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు మరో పని చాతకాదు. కాంగ్రెస్ ప్రశ్నించదు. బీజేపీ అడగదు అంటూ మండిపడ్డారు. రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా?. యూరియా బస్తాల కోసం రైతులను లైన్‌లో నిల్చోపెట్టినందుకు విజయోత్సవాలా?. ములుగు నియోజకవర్గంలో చింతకుంట, మంగపేట మండలాల నుంచి వచ్చిన రైతు వెంకటేశ్వర్లు, రైతు లక్ష్మయ్య మక్కలు అమ్మడానికి ఎనుమాముల మార్కెట్‌కి వచ్చారు. క్వింటల్ మక్కలు రూ.1800 కు రైతులు అమ్ముతున్నారు, రూ.2400 మక్కకు మద్దతు ధర. మక్క రైతులు ఒక క్వింటాలకు రూ.570 నష్టపోతున్నారు. ఎవరికైనా మక్క రైతులకు పైసలు విడుదల చేశారా అని మార్క్ ఫెడ్ అధికారులను అడిగితే.. రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని సమాధానం ఇచ్చారు. పోయిన యాసంగిలో రైతులకు రావలసిన రూ.1,100 కోట్ల బోనస్‌ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం కొన్న రైతులకు కూడా రూ.1,400 కోట్ల బకాయిలు పడ్డాయి. పంటల భీమా తెస్తామన్న కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు అయినా పంటల బీమాను రైతులకు అందించడంలో విఫలమైంది. పంటల బీమా ఉండి ఉంటే నష్టపోయిన పంటకు రైతులకు నష్టపరిహారాలు అందేది కదా. బోనస్ ఎగ్గొడివితి. రైతుబంధు రెండు పంటలకు ఎగబెట్టింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కరెంటు నుండి కాంట దాకా అన్నీ సమస్యలే. కరెంటు లోవోల్టేజ్ వల్ల ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయన్నారు. రైతుబంధు రాదు. రుణమాఫీ జరగదు. బోనస్ ఎగ బెడతావు. పంటల బీమా లేదు. ఇంతే కదా రేవంత్ రెడ్డి. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా? అని ప్రశ్నించారు. సిఎం రేవంత్ ఢిల్లీకి పోయి ప్రధానమంత్రిని కలిసి నిబంధనలు ఎత్తివేసి పత్తికొనే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వరంగల్ వరదల్లో 20 వేల ఇండ్లు మునిగిపోయాయి. సకాలంలో గేట్లు ఎత్తి ఉంటే వరంగల్ నగరం ముగిపోయేది కాదు. మునిగిపోయిన ఇళ్లకు రూ. 15 వేలు ఇస్తామన్నారు. రెండు నెలలు అయింది ఒక రూపాయి ఇవ్వలేదు. వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఘనంగా మహాఅన్నదాన కార్యక్రమం

**-పదోసారి దేవాలయంలో అన్నదానం**
**-అయ్యప్ప స్వామి దేవాలయానికి 108 కుర్చీల బహూకరణ**

నర్సంపేట, నవంబర్ 18 తెలంగాణ పత్రిక

వరంగల్ నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్రా అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం 25 వ మండల పూజల వేడుకల్లో భాగంగా మంగళవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నది. అన్నదాతలుగా రూప ఇండస్ట్రీస్ యజమాని చకిలం శారద కృష్ణమూర్తి, బిర్రు రాజేశ్వరి సునీల్ కుమార్, దాసరి పద్మ జయేందర్ రెడ్డి ఉన్నారని దేవాలయ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన



కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ సభ్యులు,ఆలయ పూజారులు,గురుస్వాములు, అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.

**పదోసారి దేవాలయంలో మహా అన్నదానం..**

నర్సంపేట మండలంలో రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా పనులు నిర్వహిస్తున్న బిర్రు రాజేశ్వరి సునీల్ కుమార్ గత పది సంవత్సరాలుగా దేవాలయంలో జరుగుతున్న మహా అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలుగా ఉంటున్నారని అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ కమిటీ పేర్కొంటూ ఆయనను సన్మానించారు.

**దేవాలయానికి 108 కుర్చీల బహూకరణ.**

నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, అయ్యప్ప దేవాలయ గురుస్వామి మిడుదొడ్డి బాబురావు 25 వేల రూపాయల విలువ చేసే 108 కుర్చీల బహూకరణ చేసినట్లు ఆలయ కమిటీ తెలిపారు.

# మావోయిస్టులారా... అర్బన్ నక్సల్స్ మాటలు నమ్మి ప్రాణాలు కోల్పోవద్దు

**మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సల్స్ కారకులు**
**వచ్చేమార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతాం**
**వేములవాడలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**
**వేములవాడ ఏరియా ఆసుపత్రికి రూ.1.5 కోట్ల విలువైన వైద్య పరికరాల అందజేత**

వేములవాడ, నవంబర్,18,తెలంగాణ పత్రిక.

అర్బన్ నక్సల్స్ మాయలో పడి మావోయిస్టులు మోసపోయి ప్రాణాలు కోల్పోవద్దని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. "అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో కుటుంబ సభ్యులతో కలిసి జల్సా చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పైరవీలు చేసుకుంటూ ఆస్తులు కూడగట్టుకుని కార్లలో తిరుగుతున్నారు. వాళ్ల మాటలు నమ్మిన అమాయకులు తుపాకీ పట్టుకుని అడవుల్లో తిరుగుతూ తిండీ తిప్పలేక ప్రాణాలు కోల్పోతున్నారు. అర్బన్ నక్సల్స్ చెప్పేదొకటి. చేసేదొకటి. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. మంచి ఆలోచనలతో సమాజంలోకి రండి. ప్రజలకు సేవ చేయండి."అని పిలుపునిచ్చారు. మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవడానికి మరో 4 నెలల సమయం మాత్రమే ఉందని, 2026 మార్చినాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. వేములవాడ ఏరియా ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ నేషనల్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) సహకారంతో సీఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన రూ. 1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను ఆసుపత్రికి అందజేశారు. జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ తోపాటు వైద్యశాఖ అధికారులతో కలిసి ఆ పరికరాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ పరిశీలించారు. ఆసుపత్రి అంతా కలియ తిరిగి రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్, అధికారులతో కొద్దిసేపు సమావేశమై ఆసుపత్రి అభివృద్ధి, పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలూ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని బండి సంజయ్ భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ పేరుతో దేశంలోని అన్ని ఆసుపత్రులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది. ఆ నిధులతోనే ఆసుపత్రులు నడుస్తున్నాయి. ప్రైవేట్



ఆసుపత్రుల్లో వైద్యం ఖరీదైన నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు యత్నిస్తోంది. చాలా ఆసుపత్రుల్లో సూదులు, మందులు, కాటన్ కూడా లేని పరిస్థితి ఉంటే.... నా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఆసుపత్రుల్లో పేదలకు పూర్తిగా వైద్య సేవలందించేందుకు యత్నిస్తున్నా. అందులో భాగంగా అల్ట్రాసౌండ్, ఈసీజీ మిషన్ వంటి ముఖ్యమైన 16 వైద్య పరికరాలను అందించాను. వేములవాడ ఆసుపత్రిలో మొత్తం రూ.1.5 కోట్ల వ్యయంతో ఈ పరికరాలను కొనుగోలు చేశాం. దీంతోపాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట ఆసుపత్రులకు కూడా ఇదే స్థాయిలో వైద్య పరికరాలు అందిస్తున్నాం. అందుకోసం నేషనల్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్(ఎన్ఎండీసీ) సహకారంతో రూ.5 కోట్ల సీఎస్సార్ నిధులను సేకరించి ఈ వైద్య పరికరాలను కొనుగోలు చేసి ఆయా ఆసుపత్రులకు అందించాం. భవిష్యత్తులో ఈ ఆసుపత్రులకు అన్ని రకాల సహాయం అందిస్తా.యువ డాక్టర్లకు నా సూచన ఒక్కటే. డాక్టర్ల రిక్రూట్ మెంట్ కోసం కలెక్టర్ 89 వైద్య పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. యువ డాక్టర్లంతా దరఖాస్తు చేసుకుని ఉద్యోగాలు పొందాలని కోరుతున్నా. కరీంనగర్ నుండి వేములవాడ ఎంతో దూరం కూడా లేదు. ఉద్యోగాల్లో చేరి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు సేవ చేయాలని కోరుతున్నా. మీ చదువుకు సార్థకత, మీ తల్లిదండ్రుల రుణం తీరాలంటే పేదలకు సేవ చేయాలని కోరుతున్నా. కరీంనగర్ సహా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని పేదలను ఆదుకుంటాం. మావోయిస్టు నేత హిడ్మా ఎన్ కౌంటర్ పై స్పందిస్తూ...తుపాకీ ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదు. తుపాకీ పట్టుకుని అమాయకులైన దళిత, గిరిజనులను చంపారు. పోలీసులను చంపారు. మా ప్రతాప రామక్రిష్ణను కూడా కాల్చి చంపేందుకు యత్నించారు. చావుదాకా వెళ్లొచ్చారు. జాతీయ జెండా ఎగరేయొద్దని నక్సలైట్లు బీజేపీ నేతలను ఎంతోమందిని కాల్చి చంపారు. జాతీయ జెండా ఎగరేసేటోడు భారతీయుడా? నల్లజెండా ఎగరేసేటోడు భారతీయుడా? నక్సలైట్లది ఏ సిద్ధాంతం? తుపాకీ ద్వారా మీరు సాధించిందేమిటి? మీరు సాధించిందల్లా అమాయకులను పొట్టన పెట్టుకున్నారు. మీరూ బలైపోయారు? మేం బ్యాలెట్ ను నమ్ముకుని ముచ్చటగా మూడోసారి దేశ ప్రజల ఆశీర్వాదంతో మోదీ ఆధ్వర్యంలో బీజేపీ అధికారంలోకి రాగలిగాం. మీరు తుపాకీ పట్టుకుని పోలీసులను, దళిత, గిరిజనులను చంపడం, మీరూ చనిపోవడం మినహా మీరు సాధించిందేమిటి? ఈ రోజు దేశంలో ఉన్నది ఆషామాషీ ప్రభుత్వం కాదు. మోదీ ప్రభుత్వం. దేశ సరిహద్దులో జవాను వద్ద, పోలీసుల వద్ద మాత్రమే తుపాకీ ఉండాలి. మావోయిస్టులను తుపాకులను వదిలి జన జీవన స్రవంతిలో కలవాలి. మావోయిజాన్ని అంతం చేయడమే మా లక్ష్యం. మావోయిస్టులు లొంగిపోవాలని అమిత్ షా అవకాశమిచ్చినా వినకుండా ప్రాణాలు కోల్పోతున్నారు. తుపాకీతో అసలు మీరు సాధించేదేమిటి? తుపాకీ పట్టుకుంటే కక్షమించే ప్రసక్తే లేదు. కలం పట్టి చదువుకునే అమ్మాయిలకు మాయమాటలు చెప్పి తుపాకులు పట్టి అడవుల్లోకి పంపితే... తిండి తిప్పలు లేక తిరుగుతున్నారు. చనిపోతున్నారు. ఎవరైనా లొంగిపోతే వాళ్లపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారు.మావోయిస్టులారా.... 4 నెలలు మాత్రమే మీకు సమయం ఉంది. 2026 మార్చిలోపు మావోయిస్టులను అంతం చేయడమే మా లక్ష్యం. అమిత్ షా మాట ఇస్తే నిలబెట్టుకునే నాయకుడు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య సాధించిందేమిటి? అర్బన్ నక్సల్స్ మాయలో పడి మీ ప్రాణాలు తీసుకోవద్దు. అర్బన్ నక్సల్స్ ఏసీల్లో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పైరవీలు చేస్తూ ఆస్తులు సంపాదించుకుంటూ కార్లలో తిరుగుతున్నారు. మీరు మాత్రం అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తుపాకీ పట్టుకుని తిరుగుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. అర్బన్ నక్సల్స్ చెప్పేదొకటి. చేసేదొకటి. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. మంచి ఆలోచనలతో సమాజంలోకి రండి. ప్రజలకు సేవ చేయండి.తుపాకీ పట్టుకుని చర్చలు జరుపుతామంటే ఒప్పుకునే ప్రసక్తే లేదు. తుపాకీ వీడాల్సిందే. జన జీవన స్రవంతిలో కలవాల్సిందే. తుపాకీ వీడి జనంలోకి వచ్చే వారికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోంది. బుల్లెట్ ను నమ్ముకుంటే ప్రాణాలు తీసుకోవడం మినహా మీరు సాధించేదేమీ లేదు. బ్యాలెట్ ను నమ్ముకుంటే అధికారంలోకి రాగలమనే విషయాన్ని గుర్తుంచుకోండి.

# కల్లు గీత కార్మిక సంఘం గోడ పోస్టర్ ఆవిష్కరణ

**-జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్ గౌడ్**

(తెలంగాణ పత్రిక)కూసుమంచి నవంబర్ 18,

కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల గోడపత్రికను గౌడ సంఘం సభ్యులు అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరుణాకర్ గౌడ్ మాట్లాడుతూ నవంబర్ 28, శుక్రవారం సూర్యాపేటలో జరుగు గీతన్నల రణభేరి భారీ బహిరంగ సభకు గీత కార్మికులు భారీ సంఖ్యలో హాజరుకావాలని ఆయన అన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్ళు గీసే గీత కార్మికులకు కాటమయ్యకిట్, రక్షణకవచాలు ఇవ్వాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన పెద్ద గౌడ్ రామకృష్ణ మంద నాగేశ్వరరావు, మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, నీరా తాటి ఉత్పత్తుల పరిశ్రమ నెలకొలపాలని చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాలు భూమి ఇవ్వాలని ప్రతి సభ్యునికి ద్విచక్ర వాహనం ఇవ్వాలని కల్లుగీత కార్పొరేషన్కు 5 వేల కోట్లు కేటాయించాలని వారన్నారు. ఈ



కార్యక్రమంలో గ్రామ ముస్తేదర్ పెద్ద గౌడ్ అర్వపల్లి రామకృష్ణ గౌడ్, సభ్యులు మంద నాగేశ్వరరావు గౌడ్, బోడ పట్ల శ్రీను గౌడ్, బొమ్మగాని నాగేష్ గౌడ్, అర్వపల్లి శివ గౌడ్, అర్వపల్లి కృష్ణయ్య గౌడ్, అర్వపల్లి కోటయ్య గౌడ్, మంద నాగులు గౌడ్, అర్వపల్లి బిక్షం మంద వీరయ్య వీరనాగులుగౌడ్, తదితర గౌడ సభ్యులు పాల్గొన్నారు.

## వేంపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు



మల్లాపూర్ నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండలంలోని వేంపల్లి లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత- నరసయ్య పాల్గొన్న సీసీ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ జలపతి రెడ్డి, పోతు శేఖర్, గుగ్లావత్ విజయ, మాచర్ల శ్రీనివాస్, వి ఓ ఏ సుమలత, పడాల మానస, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి పనులలో పాల్గొననున్న ఎమ్మెల్యే

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 18, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బుధవారం వివిధ గ్రామాలలో అభివృద్ధి పనుల నిమిత్తం ఈ కింది కార్యక్రమంలో పాల్గొంటారు అని బోయినిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.

**వివరాలు : -**

**-ఉదయం 10.30 గంటలకు మిడ్ మానేర్ (కొదురుపాక) లో చేప పిల్లల విడుదల**

**-11.00 గంటలకు నీలోజిపల్లి గ్రామంలో లో స్వచ్ఛ భారత్ స్కీం లో పూర్తి చేయబడిన కమ్యూనిటీ టాయిలెట్స్ ప్రారంభోత్సవం**

**-11.30 గంటలకు బోయినపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ లో పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ**

**-మధ్యాహ్నం 12.00 బోయినపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కళ్యాణ లక్ష్మీ - సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

## తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు.



నర్సంపేట/దుగ్గొండి, నవంబర్ 18 తెలంగాణ పత్రిక

ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి దారిపడి గీత కార్మికుడికి తీవ్ర గాయాల పాలయ్యాడు ఈ సంఘటన దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి రెవెన్యూ పరిధిలో మంగళవారం జరిగింది. స్థానికులు బాధితుడు,తెలిపిన వివరాల ప్రకారం మల్లంపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధి చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన గడ్డమీద సాంబయ్య గీతవృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు దారడంతో కిందపడ్డాడు.వెంటనే గమనించిన తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు ఎక్కుతుండగా జారీ కిందపడి గాయాల పాలైన గీత కార్మికుడు గడ్డమీది సాంబయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు దొనికెల సదానందం గౌడ్, కక్కర్ల ఆనందం గౌడ్ కోరారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

జన్నారం మండల ప్రతినిధి నవంబర్18(తెలంగాణ పత్రిక)



జన్నారం మండలంలోని పొన్కల్, దేవునిగూడ లో వరి కొనుగోలు కేంద్రాలను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ఐకేపీ ద్వారా మహిళలను ఆర్థికంగా బలపర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సంకల్పంతో రాష్ట్రం వ్యాప్తంగా ఐకేపీ ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ , డైరెక్టర్లు , అధికారులు , మహిళా సంఘాల నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లి పాఠశాలకు డిక్షనరీల వితరణ



మల్లాపూర్ నవంబర్ 18 తెలంగాణ పత్రిక

మల్లాపూర్ మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురుగుబెల్లి నర్సింగరావు ఎస్ జి టి ( రేగుంట) వేంపల్లి పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు తన మనవరాలు బోధిక్ష పుట్టిన రోజు సందర్భంగా పలకలు, డిక్షనరీ లు పెన్నులు పెన్సిల్లు, ఎక్కాల పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి , ఇంచార్జి ప్రధానోపాధ్యాలు రాజేష్ , పి ఆర్ టి యు మల్లాపూర్ అధ్యక్షుడు ఏనుగందుల శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ బిట్ల నరేష్ ,రాష్ట్ర అసోసియేటు అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ , హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దత్తాత్రి , ఉపాధ్యాయులు హరీశ్ ఉపాధ్యాయురాలు ప్రవళిక ,జ్ఞానేశ్వరి లు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజున కమిషన రేట్ అఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం "నషా ముక్తభారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ లో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని సంకల్పంతో కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమ ఆఫీసర్ పాక ధర్మపురి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. విజయలక్ష్మి అధ్యక్షతన ఈకార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో తలపెట్టిన డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పం లో భాగంగా ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలను వాడకూడదని, ఎవరైనా వాడితే టోల్ ఫ్రీ నెంబర్1908 కు కాల్ చేసి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు, డ్రగ్స్ ని వాడకం, అమ్మడం,కొనడం, నేరమని ఉన్నతమైన ఆదర్శాలతో నేటి యువత దేశ భవిష్యత్తును ఉన్నతమైన ఆదర్శలతో నేటి యువత దేశ భవిష్యత్తును నిర్దేశించేలా ఉండాలని కోరారు అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ చేయించారు ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ప్రభాకర్ ఎన్ఎస్ఎస్ పిఓ ధర్మపురి డాక్టర్ ఆదివిష్ణువు డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్ సుచరణ్ శ్రీనివాస్ జగన్నాథం మహేష్, శైలజ భార్గవి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

# బడికెళ్లాలంటే నాలుగుమైళ్ళు నడవాల్సిందే.



ఏటూరునాగారం(ములుగు)నవంబర్18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఆ ఊరి విద్యార్థులు బడికెళ్లాలంటే బాట పట్టాల్సిందే నాలుగు మైళ్ల దూరం నడవాల్సిందే.వివరాల్లోకి వెళ్తే ఏటూరునాగారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలోని రాంనగర్, లంబాడితండా,పప్కాపురం గ్రామాల నుండి సుమారు 40 మంది విద్యార్థులు 6 నుండి 10 వరకు చదివే వాళ్ళు ఉన్నారు.అయితే వీరికి వచ్చిన ప్రధాన సమస్య రోజుకు 4 కిలోమీటర్లు నడిచి బడికి రావాలి.ఒక్కో విద్యార్థికి సుమారు 10 నుండి 15 కేజీల. బరువున్న బ్యాగులను అంతదూరం నడుచుకుంటూ రావాలంటే కష్టంగా ఉందని, దాని వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని సర్కార్లు మారిన మా బాధలుతిరట్లేవని ,ఇప్పటికైనా అధికారులు. స్పందించి తక్షణమే మాకు బస్ సౌకర్యం ఉదయం,సాయంత్రం సమయాల్లో కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

# పొగమంచులో ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత - పోలీస్ కమిషనర్

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 18, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, మారుమూల రహదారులలో నిత్యం రోడ్డు ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయి.. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత, ప్రస్తుతం చలికాలంలో చలి తీవ్రత ఎక్కువ ఉన్నందువలన ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం గలదు. అందుకోసం ప్రతీ వాహనాదారులు తూ.చ తప్పకుండా పలు సూచనలు పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు..

-వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలి.
-హై బీమ్ లైటు వాడకం నిషేదించాలి. లో బీమ్ లైటు వాడకం మాత్రమే వాడాలి.
-సడన్ బ్రేకులు వేయకూడదు.
-అవసర నిత్యం ఇండికేటర్లు వాడాలి
-రోడ్డుకు ఎడమ వైపు లేదా కుడివైపు వాహనం మలిపేటప్పుడు ఇండికేటర్లు వాడి, తగు జాగ్రత్తలు తీసుకొని వాహనం మలపవలెను.
-రోడ్డు తడిగా ఉంటే వాహనం స్కిడ్ అయ్యే అవకాశం గలదు.



-ద్విచక్ర వాహనాదారులు తప్పనిసరి హెల్మేటు వాడవలెను.
-వాహనానికి ఎడమ వైపు కుడి వైపు మిర్రర్ సౌకర్యం తప్పనిసరి ఉండాలి
-రాత్రి / తెల్లవారుజామున పొగమంచు తీవ్రత ఎక్కువ కాబట్టి ప్రయాణాలు చేయకుండా ఉండడం ఉత్తమం, తప్పనిసరి అనుకుంటేనే వెళ్ళగలరు. అలా వెళ్లినట్లయితే అన్నిరకాల జాగ్రత్తలు పాటించాలి.
-ప్రతీ వాహనం వేగం తగ్గించి నెమ్మదిగా నడపాలి
-ముందున్న వాహనానికి కనీసం 50-100 అడుగుల దూరం ఉండేటట్లు జాగ్రత్త పడాలి.
-లో బీమ్ లైట్లు మాత్రమే వాడాలి.
-విండోలను కొద్దిగా తెరిచి ఉంచాలి. దీని వలన ఫాగింగ్ నివారించవచ్చు.
-లైన్ మార్కింగ్లు, రోడ్డు డిఫ్లేక్టర్లను గమనిస్తూ వాహనం నడపాలి.
-వాహనం కండిషన్ ఎప్పటికప్పుడు చూసుకోవాలి( లైట్లు, బ్రేకులు, టైర్లల్లో గాలి )
-పొగమంచు లేదా మూలమలుపుల వద్ద వాహనం ఓవర్ టేక్ చేయరాదు.
-వాహనానికి రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలి.
-వాహనం చెడిపోయినట్లయితే, అట్టి వాహనమును రోడ్డుకు ఎడమవైపు క్రింది వైపు పార్కింగ్ చేసి వాహనం నిలిపి, ప్రమాదం జరగకుండా ఇండికేషన్ మార్కులు ఏర్పాటు చేయాలి.ం
( ఇండికేటర్లు వేసి ఉంచాలి.)
-అట్టి వాహనం మంచిగా అయిన తరువాత ఎవ్వరికి ప్రమాదం జరుగకుండా అక్కడ ఏర్పాటు చేసిన చెట్టు కొమ్మలు, రాళ్లు తీసివేయాలి
-రాత్రి సమయంలో ప్రయాణం చేయకుండా ఉండడం ఉత్తమం

ఇలాంటి జాగ్రత్తలు పాటించి ప్రతీ వాహనాదారులు ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఈ సూచనలు పాటించడం అత్యంత అవసరం అన్నారు పోలీసు కమిషనర్.. ఎలాంటి అప్రమత్తతకూ ఆస్కారం ఇవ్వకుండా ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సూచించారు..

# ఎంపివో, పూర్వ డిపివో పై కేసులు నమోదు చేయండి

**-బుగ్గారం ఎస్సై కి పిర్యాదు చేసిన చుక్క గంగారెడ్డి**
**-పంచాయతీ అధికారులు అవినీతి - అక్రమాలకు, ఇతర వ్యవసానాలకు బానిసలయ్యారని ఆరోపణ**

గొల్లపల్లి( బుగ్గారం) నవంబర్ 18 తెలంగాణ పత్రిక

జగిత్యాల జిల్లా: బుగ్గారం ఎంపివో షేక్ అఫ్జల్ మియా, పూర్వ డిపివో చీకోటి మదన్ మోహన్ లపై కేసులు నమోదు చేయాలని కోరుతూ తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి మంగళ వారం బుగ్గారం ఎస్సై జి.సతీష్ కు రెండు వేర్వేరు పిర్యాదులు చేశారు. ఇటీవల బదిలీ అయిన జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్, బుగ్గారం ఎంపివో షేక్ అఫ్జల్ మియా లు అవినీతి - అక్రమాలకు, ఇతర వ్యసనాలకు బానిసలుగా మారి బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం లేదని ఆయన పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో ఆరోపించారు. బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ కు ఆదేశాలు జారీ చేస్తూ లోకాయుక్త న్యాయస్థానం 2024 డిసెంబర్ 6న కేసు పిర్యాదు నం. 1432/2022/బి1 ద్వారా తీర్పు వెలువరించిందని పేర్కొన్నారు. లోకాయుక్త తీర్పును అమలు పరుస్తూ జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ తేది: 06-01-2025 న ఉత్తర్వుల లేఖ నం. సి3/58/2025 ద్వారా జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి ఈ విషయాన్ని వ్యక్తిగతంగా పరిశీలించి, దుర్వినియోగం, నిధుల దుర్వినియోగం, మోసం మొదలైన వాటిలో పాల్గొన్న బుగ్గారం గ్రామ గ్రామ పంచాయతీ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని, గౌరవనీయులైన




లోకాయుక్త తేదీ: 06.12.2024 నాటి ఆదేశాల ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి, తీసుకున్న చర్య నివేదికను కింద సంతకం చేసిన వారికి తప్పకుండా సమర్పించాలని ఆదేశించారు. దీనిని అత్యంత ముఖ్యమైనదిగా పరిగణించండి. అని కూడా అట్టి ఉత్తర్వులలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. అయినా నేటి వరకు జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ ఎలాంటి విచారణ జరుప లేదని, ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు చేయలేదని చుక్క గంగారెడ్డి పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో ఆరోపించారు. అలాగే జగిత్యాల జిల్లా కలెక్టర్ (పం.వి.) నుండి మరోసారి తేది: 10-03-2025 న లేఖ నం. ఏ3/1501/2020-పం. ద్వారా ఉత్తర్వులు జారీ చేస్తూ గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగ పరచినందుకు బుగ్గారం తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత - శ్రీనివాస్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయుటకు బుగ్గారం మండల పంచాయతీ అధికారిని ఆదేశించారు. కానీ... నేటి వరకు ఎంపివో షేక్ అఫ్జల్ మియా కూడా బుగ్గారం తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత - శ్రీనివాస్ పై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు. కనీసం పోలీస్ అధికారులకు పిర్యాదు చేసినట్లు కూడా వారు ప్రకటించలేదని చుక్క గంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపివో షేక్ అఫ్జల్ మియా తో పాటు ఇటీవల బదిలీ అయిన డిపివో చీకోటి మదన్ మోహన్ కూడా అవినీతి - అక్రమాలకు, ఇతర వ్యసనాలకు బానిసై లోకాయుక్త తీర్పును, చట్టాలను ఉల్లంఘించారని, జిల్లా కలెక్టర్ ల ఆదేశాలను బేఖాతర్ చేశారని, అత్యంత విలువైన వారి విధులను, బాధ్యతలను పూర్తిగా దుర్వినియోగం చేశారని, దోషులను కాపాడేందుకు చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతున్నారని తెలుస్తోంది. అని పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో వివరించారు. డిపివో, ఎంపివో లు అవినీతి - అక్రమాలకు, ఇతర వ్యసనాలకు పాల్పడడం కారణంగానే బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై పోలీసు అధికారులకు కనీసం పిర్యాదు కూడా చేయలేక పోయారని బుగ్గారం గ్రామస్తులకు అనేక అనుమానాలు, సందేహాలు కలిగి తీవ్రమైన ఆరోపణలు కూడా గ్రామస్తుల నుండి వినిపిస్తున్నాయని చుక్క గంగారెడ్డి పోలీసులకు సూచించారు. డిపివో, ఎంపివో లపై రెండు వేర్వేరు కేసులు (ఎఫ్.ఐ.ఆర్.లు) నమోదు చేసి లోకాయుక్త న్యాయస్థానం జారీ చేసిన తీర్పు ప్రతులను, జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి రెండు సార్లు జారీ చేయబడిన ఆదేశాల ఉత్తర్వుల ప్రతులను పరిశీలించి, డిపివో, ఎంపివో లపై ప్రజల్లో కలిగిన అనుమానాలు, ఆరోపణల పై తగు విచారణ జరిపి డిపివో చీకోటి మదన్ మోహన్, ఎంపివో షేక్ అఫ్జల్ మియా లపై చట్టపరంగా తగిన కఠిన చర్యలు తీసుకోవాలని బుగ్గారం ఎస్సై జి.సతీష్ కు చుక్క గంగారెడ్డి రెండు వేర్వేరు పిర్యాదుల ద్వారా మంగళ వారం విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోల్లు మిల్లుల వద్ద ఆన్ లోడింగ్ సజావుగా జరగాలి - కలెక్టర్

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 18, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండలం దమ్మన్నపేట్ లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కేంద్రం ద్వారా మిల్లులకు ధాన్యం తరలింపు విషయంలో ఒకింత జాప్యం జరుగుతోందని కలెక్టర్ దృష్టికి రాగా వెంటనే స్పందించిన కలెక్టర్ దమ్మన్నపేట కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో కేంద్రం నిర్వహణ తీరును స్వయంగా పరిశీలించారు. ఇప్పటివరకు రైతుల నుండి సేకరించిన ధాన్యం ఎంత, ఇంకా ఎంత ధాన్యం సేకరించాల్సి ఉంది అని ఆరా తీశారు. ఇప్పటికే 13 లోడ్ల లారీల ధాన్యం పంపించామని, మరో ఐదు లారీల వరకు వడ్లు సిద్ధంగా ఉన్నాయని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సమాచారం అందించినప్పటికీ రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు కోసం లారీలు పంపడం లేదని తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన



కలెక్టర్ ట్రాన్స్ పోర్ట్ కంట్రాక్టర్ ను అప్పటికప్పుడు సెల్ ఫోన్ ద్వారా సంప్రదించి లారీలు పంపకపోవడానికి గల కారణం ఏమిటని నిలదీశారు. తక్షణమే సరిపడా లారీలు కొనుగోలు కేంద్రానికి పంపాలని ఆదేశించారు. రైతులను ఇబ్బందులకు గురి చేసే చర్యలకు పాల్పడితే ఒప్పందం రద్దు చేస్తామని, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, నిర్దేశిత మిల్లులకు పంపాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు



సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం వెంటవెంటనే అన్ లోడింగ్ జరగాలని, ట్రక్ షీట్లు సకాలంలో తెప్పించుకుని వేగంగా ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపులలో జాప్యం జరగడానికి వీలు లేదని అన్నారు. మరో వారం రోజుల పాటు కష్టపడితే ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తవుతుందని, ఈ దిశగా అధికారులు, సిబ్బంది అందరూ చొరవ చూపాలని సూచించారు. కలెక్టర్ వెంట ధర్పల్లి తహసిల్దార్ శాంతా, స్థానిక అధికారులు ఉన్నారు..

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం. డ్రగ్స్ రహిత ములుగు జిల్లాను నిర్మిద్దాం

**తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి, ములుగు.**

ఏటూరునాగారం(ములుగు) నవంబర్18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో "నషా ముక్త్ భారత్ అభియాన్" 5 సం.ల వేడుకలనుపురస్కరించుకొని దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ల సాధికార శాఖ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మరియు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహిరంగ అవగాహన మరియు ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి తుల రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అందరం కలిసి డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాడాలని సందేశం ఇవ్వడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు అని, మీ తల్లి తండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి కుటుంబానికి, ఈ దేశానికి గొప్ప ఆస్తిగా ఎదగాలని సూచించారు. చదువుతున్న యువతలో వారు స్వతహాగా మంచి ఆలోచనతో ఉన్నా కూడా చుట్టూ ఉన్న సహచరుల ప్రభావం వల్ల కూడా చాలా మంది సిగరెట్, గంజాయి వంటి డ్రగ్స్ కి అలవాటు అయ్యే ప్రమాదం ఉందని, ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వారు నుండి దూరం కావడం చాలా కష్టం, సమాజం కూడా ఇలాంటి వారిని చిన్న చూపు చూస్తుంది. ఇలా డ్రగ్స్ కి బానిస అయిన వారిని బయటకు తీసుకు రావడానికి కేవలం కౌన్సిలింగ్ అనే ఒక మార్గం మాత్రమే ఉందని, ఎవరినైనా అలాంటి పరిస్థితుల్లో గుర్తిస్తే , నషా ముక్త్ భారత్ అభియాన్ విభాగాలను సంప్రదించాలని అన్నారు. ఒక అందమైన జీవితం మీ కోసం ఎదురుచూస్తుంది దానిని సాధించడం కోసం ప్రయత్నించాలని సూచించారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి %జీ%. ఓంకార్ గారు మాట్లాడుతూ





నేటి సమాజాన్ని డ్రగ్స్ భూతంలా పట్టి పీడిస్తుందని, డ్రగ్స్ అంటే గంజాయి మాత్రమే కాదని సిగరెట్, గుట్కా, జర్దా అది ఏ రూపంలో ఉన్నా డ్రగ్స్ గానే భావించాలని తెలిపారు. కంట్రోల్ గా డ్రగ్స్ తీసుకుంటున్నాం అనుకునే వాళ్ళు కూడా వాటికి అలవాటైతే వారే డ్రగ్స్ కంట్రోల్ లోకి వెళ్తారని అన్నారు. ఒకసారి డ్రగ్స్ కి అలవాటు అయితే వాటిని కొనుక్కోవడం కోసం దొంగతనాలకు అలవాటు అయ్యే పరిస్థితి వస్తుందని అన్నారు. చదువుల్లో టాపర్ గా ఉండి ఎంతో గొప్ప స్థానానికి వెళ్తారు అని అనుకున్న వాళ్ళు కూడా ఊహించని స్థాయికి దిగజారి పోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ చుట్టుపక్కల ఉన్న వారిపై, స్నేహితులపై ఓ కన్ను వేసి ఉంచాలని, వారి క్రమశిక్షణ, ప్రవర్తన లో ఏవిధమైన మార్పులు గమనించినా వారికి కౌన్సిలింగ్ చేయాలని, లేనిచో టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం ఇవ్వాలని డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్ శాఖ చేస్తున్న యజ్ఞం లో భాగస్వామ్యం కావాలని ప్రతిఒక్కరికీ సూచించారు. నేటి సమాజంలో కొందరు అక్రమార్కులు వ్యాపారాత్మక ధోరణిలో పసి పిల్లలకు చాకోలెట్స్ రూపంలో డ్రగ్స్ ను అలవాటు చేయించి ఆ మత్తులోకి లాగేస్తుండటం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. దీన్ని సవాల్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహి%శీ%చడం జరుగుతుందని అన్నారు. కావున యువత డ్రగ్స్ కి అలవాటు కావడం వలన వారి నిండు భవిష్యత్తు చీకటిలోకి నెట్టివేయబడుతుంది అని అన్నారు. రాష్ట్రం లో కానీ, దేశంలో కానీ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధుల పై కూడా అత్యంత క్రూరంగా జరుగుతున్న లైంగిక దాడుల్లో డ్రగ్స్ తీసుకున్నవారే అధికంగా ఉంటున్నారని అన్నారు. ఈ పరిస్థితి నుండి బయట పడాలంటే చాలా కష్టమైన విషయం కాబట్టి, మన రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కోసం తెలంగాణ ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేస్తుందని, దీనిని విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో అంతా భాగస్వాములం అవుతామని కమ్యూనిటీ ఎడ్యుకేట్ శ్రీమతి . అనూష గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం జిల్లా సంఖ్య అధికారి శ్రీ తుల రవి గారు ములుగు మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత గార్లతో కలిసి జెండా ఊపి డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా ప్రత్యేక ర్యాలీని ప్రారంభించగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి విచ్చేసిన దాదాపు 200 మంది విద్యార్థినీ విద్యార్థులు - యువత, ములుగు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారులు మరియు సిబ్బంది తదితరులు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి నుండి కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా ఇంచార్జ్ నాగేంద్ర, కార్యాలయ సిబ్బంది మీర్జా బేగ్, గణేష్,, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, వివిధ శాఖల అధికార యంత్రా0గం, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో యువకుడు దారుణ హత్య



మల్లాపూర్ నవంబర్ 18 తెలంగాణ పత్రిక

యువకుడి దారుణ హత్య చేసిన సంఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం కొత్త దామరాజ్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెట్టుపల్లి మండలం అమ్మక్క పేట్ గ్రామానికి చెందిన మండపల్లి భూమేష్‌కు గత ఏడు సంవత్సరాల క్రితం మల్లాపూర్ మండలం కొత్త ధాం రాజ్‌పల్లి గ్రామానికి చెందిన విజయతో వివాహం జరిగింది. తరచూ గొడవల కారణంగా విజయ తల్లి వద్దనే ఉంటుంది. ఆదివారం రోజున విజయ దగ్గరికి వచ్చిన భూమేష్ విజయతోపాటు అత్తతో గొడవకు దిగాడు. సోమవారం భూమేష్ అనుమానాస్పదంగా మృతి చెందాడు. సంఘటన స్థలానికి ఎస్సై కొసన రాజు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రాథమిక గొర్రెల పెంపక దారుల సంఘం జిల్లా డైరెక్టర్ గా చౌటపల్లి రంజిత్ ఎన్నిక..



వీణవంక ప్రతినిధి, నవంబర్ 18 ( తెలంగాణ పత్రిక):

ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా భాషవేణి మల్లేష్ యాదవ్,బేతిగల్ గ్రామానికి చెందిన చౌటపల్లి రంజిత్ యాదవ్ ను జిల్లా డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా డైరెక్టర్ చౌటపల్లి రంజిత్ మాట్లాడుతూ.. నా ఎన్నికలకు సహకరించిన యాదవ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఎన్నికలకు వీణవంక మండలం అధ్యక్షులు మర్రి స్వామి యాదవ్, గొర్రెల పెంపకదారుల సంఘం అధ్యక్షులు బావు సంపత్ యాదవ్, కర్రె లింగయ్య యాదవ్, మేకల కొమురయ్య యాదవ్,పిల్లి రవి యాదవ్, బావు సంపత్ యాదవ్, గుంపుల సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో పేలిన గ్యాస్ సిలిండర్ తప్పిన పెను ప్రమాదం

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 18(తెలంగాణ పత్రిక )

జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంగం గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన చోటుచేసుకుంది అప్పుడప్పుడే తెల్లవారుతుంది ఆ కుటుంబంలోని ఇంకొంత మంది ఇంకా గాఢనిద్రలోనే ఉన్నారు ఇంతలోనే భారీ కేకలతో అరుపులు హఠాత్తుగా నిద్రలోంచి లేచి చూసేసరికి ఇల్లు మొత్తం మంటలు సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది ఈ ఘటన. గ్రామానికి చెందిన ఉబ్బి మల్లమ్మ భర్త రమేష్ బెడ బుడగ జంగం అనే ఇంట్లో అకస్మాత్తుగా సిలిండర్ పేలడంతో ఇల్లు మొత్తం కాలిపోవడం జరిగింది స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లమ్మ ఎప్పటి లాగే



ఇంట్లో అందరికన్నా ముందు నిద్రలేచి రోజూ వారీలా గ్యాస్ స్టవ్ వెలిగించే క్రమంలో ఒక్కసారిగా గ్యాస్ లీకవడంతో మంటలు అంటుకుని పెద్ద ఎత్తున మంటలు సంభవించింది. మిగత వారు నిద్రలో నుంచి తేరుకుని చుట్టు చుట్టు పక్కల వారు మంటలను అదుపు చెదమన్న మంటలు అదుపు కాకపోవడంతో ఫైర్ స్టేషన్ కు, పోలీస్(100) కు ఫోన్ చేయడంతో వెంటనె అధికారులు స్పందించి మంటలను అర్పడం జరిగింది ప్రమాదం జరిగినప్పుడు మల్లమ్మ కుమారుడు (4)ఇంట్లో ఉన్నారు వారికీ ఏ ప్రమాదము జరగనందున స్థానికులు ఊపిరి పీల్చుకుని పెద్ద ప్రమాదం తప్పింది స్థానికులు అన్నారు మంటలు చెలరేగడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది పలువురు ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆరుపారు వారికి రెండు మూడు లక్షల అంచనాతో ఆస్తి నష్టం జరిగిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసారు వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి వితంతు మహిళకు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

# మాదిగల వన భోజనాలకు ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్నకు ఆహ్వానం

**-హైదరాబాదులో ఆహ్వాన పత్రికను అందించిన వన భోజనాల నిర్వాహక బృందం నాయకులు, గుండా రమేష్ మాదిగ**



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హైదరాబాద్:-ఈనెల 24న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరగనున్న మాదిగల ఆత్మీయ జ్ఞాన వనభోజనాలకు ప్రజాయుద్ధ నౌక గాయకుడు రచయిత ఏపూరి సోమన్న,కి వనభోజనాల ఆహ్వాన పత్రిక అందించడం జరిగింది, వన భోజనాల పేరుతో మాదిగ జాతి ఐక్యత కోసం చేస్తున్న కృషిని ఏపూరి ప్రశంసించారు, తప్పకుండా కార్యక్రమానికి హాజరవుతానని సోమన్న, చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో వన భోజనాల నిర్వహణ కర్త 1 కూసపాటి శ్రీనివాస్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీలు గుండా రమేష్ వేల్పుల భాస్కర్ ,నిర్వాహక సభ్యులు మొగిలి పాక మురళి కృష్ణ, గుర్రం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా మహా సభల కరపత్రాల ఆవిష్కరణ

**-వేములవాడలో జరుగు ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహా సభలను విజయవంతం చెయ్యండి.**

**-ఏఐఎస్ఎఫ్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్, రేవోజు సదానందం,మొగిలి లక్ష్మణ్**

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏఐఎస్ఎఫ్ 4 జిల్లా మహాసభలు వేములవాడ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 03,04 తేదీలలో జరుగు కరపత్రం ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ , ఎస్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ...ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి



సమైక్య 1936 ఆగస్టు 12 తేదీన ఉత్తరప్రదేశ్లోని లక్నో లో ఆవిర్భవించి బ్రిటిష్ పరాయి పాలకుల బానిస చేరానుండి మాతృభూమి విముక్తికై విరుచుట స్వాతంత్ర దినోత్సవం స్వాతంత్ర మా జన్మ హక్కు అని ప్రాణాలు బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక విప్లవ విద్యార్థి సంఘం దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు జిల్లా కేంద్రంలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూనే ప్రభుత్వ విద్య పరిరక్షణలో పనిచేస్తున్నటువంటి ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం కావున విద్యార్థులు,మేధావులు,ఉపాధ్యాయులు అందరూ సహకరించాలన్నారు.భవిష్యత్తులో విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాలపై ఒత్తిడిని తీసుకురావడానికి ఈ జిల్లా మహాసభ నూతన కార్యచరణ రూపొందించుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు టౌన్ అధ్యక్షులు బాధ గోపి మరియు గొరవేణి రాజయ్య,దేవిడ్సన్ ,అజయ్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆధిత్య నాయకులు పందుల అనిల్, శివసాయి, మనోజ్, నవీన్ పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) నవంబర్ 18



హుజూర్ నగర్ పట్టణ నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ని మంగళవారం ఎన్నుకున్నారు హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులుగా మిడసన మెట్ల సైదులు ఉపాధ్యక్షులు గా ఆవులపాటి సురేష్ ప్రధాన కార్యదర్శి గా కొంగర హనుమంతరావు కోశాధికారిగా కేతవరపు రాము గౌరవ అధ్యక్షులు గా ఆవులపాటి లక్ష్మినారాయణ, సుంకర ఉపేందర్, పిల్లుట్ల కృష్ణ, దుదిపాల సురేష్, పిల్లుట్ల వెంకటేశ్వర్లు లను ఎన్నిక కావడం జరిగినది

# ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 18 నవంబర్ 2025

మంగళవారం మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. మ్యాచర్ వచ్చిన తర్వాతనే కాంట జరిపించాలి తర్వాత రైతులను ఇబ్బంది పెడితే ఒప్పుకునే ప్రసక్తి లేదు అని



తెలియజేశారు. రైతులకు ఒక కిలో వరి ధాన్యం కూడా నష్టం రాకుండా చూడాలని అధికారులకు సూచిస్తూ, అలాగే రైతులు కూడా సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు గోవిందమ్మ, ఏపిఎం చంద్రకళ, డిపిఎం ప్రభాకర్, పెబ్బేర్ పిఏసిఎస్ చైర్మన్ కోదండరామిరెడ్డి, పెబ్బేర్ మార్కెట్ యార్డు చైర్మన్ వినోదిని రెడ్డి, శ్రీరంగాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, శ్రీరంగాపూర్ మండలం ఇంచార్జి బీరం రాజశేఖర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి ఆనంద్ సాగర్, మల్లేష్ యాదవ్, కొండయ్య, కృష్ణా నాయుడు, విజయ్ వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, గ్రామ రైతులు, మహిళా సంఘాలు మరియు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణ నిధి డిపాజిట్ పథకంపై అత్యధిక వడ్డీ రేట్లు చెల్లిస్తున్నామని

**-డిసిసిబి ఏజీఎం కే వెంకటేశం బ్యాంక్ మేనేజర్ రవి రవీందర్ తెలిపారు**



వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,18 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామంలో ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పి ఎం ఎస్ బి వై పథకం ద్వారా తక్కువ ప్రీమియంతో జీవిత బీమా, ప్రమాద బీమా పథకాలు అందిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖాతాదారుల ప్రయోజనాల కోసం డిపాజిట్ల మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సందర్భంగా ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల డిసిసిబి బ్యాంక్ మేనేజర్ రవీందర్, చైర్మన్ అనంత రెడ్డి డైరెక్టర్లు సీఈఓ అశోక్ పాల్గొన్నారు

# ఎబిఎడిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కర్నాటి శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవ ప్రతినియామకం



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 18

అయ్యప్ప స్వాములు దీక్షలోనే అయ్యప్పకు సేవలు చేస్తూ ఉంటారు. కానీ పెబ్బేరులోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నిత్యం అయ్యప్ప స్వామి సేవలో నిమగ్నమై ఉంటారు. వీరి సేవకు గుర్తింపుగా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజ్ దేశ్ పాండే, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డే ఈశ్వర్ గురుస్వాములు సోమవారం రాత్రి "రాష్ట్ర అన్న ప్రసాద వితరణ" కమిటీలోకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కర్నాటి.శ్రీనివాస్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో దేశ్పాండే గురుస్వామి మాట్లాడుతూ నిత్యం అయ్యప్ప స్వామి సేవలో ఉండడం పెబ్బేరు భక్తులు చేసుకున్న పూర్వజన్మ సుకృతం వారు అన్నారు. ప్రతి అమావాస్య రోజు అన్న ప్రసాద వితరణ, ప్రతి నెల వచ్చే ఉత్తరా నక్షత్రం రోజున పడి వెలిగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పథకం నిరుపేదలకు భరోసానిస్తుందని

**-నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**



వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,18 (తెలంగాణ పత్రిక):

సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్య అనే వ్యక్తి నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం చేసుకుంటుండగా అతని వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుండి నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూర అయింది. నేడు బాధిత కుటుంబానికి ఆయన ఎల్ఓసి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పెబ్బేరు శాలివాహన సంఘంలో కొత్త కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 18:

పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఆదర్శ కాలనీలో శాలివాహన కుమ్మర కమ్యూనిటీ హాల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంతు రావు పిలుపుమేరకు వనపర్తి జిల్లా శాలివాహన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మండల కమిటీ. మరియు యువజన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ కార్యవర్గాన్ని శాలువలతో ఘనంగా సన్మానించారు నూతన శాలివాహన మండల అధ్యక్షునిగా, సూర్యవంశం హర్షవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి కృష్ణ, కోశాధికారిగా బొడ్డుపల్లి వెంకటేష్, యువజన కమిటీ అధ్యక్షునిగా సూర్యవంశం సురేష్, ప్రధాన కార్యదర్శిగా ఏనికిచెర్ల శ్రీను, కోశాధికారిగా సూర్యవంశం రఘు, ప్రచార కార్యదర్శులుగా సూర్యవంశం తేజ, సూర్యవంశం వెంకటేష్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ. కుమ్మర శాలివాహనులు



తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి ఉన్నారు. మనమందరం ఐకతగా ఉండి ఏకతాటిగా ముందుకు వచ్చి ప్రతి గ్రామాలలో సంఘాలు ఏర్పాటు చేసుకొని మనమందరం ఒక ఐక్యతగా ఉండి జిల్లాల్లో కమిటీలు వేసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి మన ఐక్యతను చాటుదామని తెలిపారు. శాలివానులను బీసీ బీ నుండి బీసీఏలో కలిపేవరకు మన పోరాటం చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా శాలివాహన కమిటీ సభ్యులు.ఎస్ నరసింహ. బి.పరుశరాముడు, బి.వెంకటేశ్వర్లు, ఎస్ రాముడు, పెబ్బేరు టౌన్



కమిటీ అధ్యక్షుడు ఎస్ నాగన్న, ఎస్.శ్రీనివాసులు, కె.పరుశరాముడు, కె.శ్రీనివాసులు, కె.పరశు రాముడు, కె.బాలరాజు. జి.రాముడు, వెంకటేష్, మహేష్. రాముడు, రాజు, దశరథ, కర్ణకర్, శివ, వెంకటయ్య, కుమ్మర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 562 సంస్థానాలను ఏకీకృతం చేసిన గొప్ప వ్యక్తి వల్లభాయ్ పటేల్

**-ఇందూర్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా**

విఫ్ఫెన్స్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 18, తెలంగాణ పత్రిక

మేరా యువ భారత్ ఇందూరు వారి ఆధ్వర్యంలో సర్దార్ ఏ150 "యూనిటీ మార్చ్ " "ఏక్ భారత్ – ఆత్మనిర్భార్ భారత్ " సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు నిజామాబాద్ లో ఘనంగా నిర్వహించారు.. సంవత్సరవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా నిజామాబాద్ వర్ని చౌరస్తా నుండి పాత కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టారు.. కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా ఇందూర్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.. ఈ ర్యాలీ వర్ని చౌరస్తా నుండి మొదలై ప్రధాన రహదారి మీదుగా నినాదాలతో కొనసాగి పాత కలెక్టరేట్ భవనం సభా ప్రాంగణ వద్ద ముగిసింది... ఈ సందర్భంగా ఇందూర్ శాసనసభ్యులు దన్ పాల్ మాట్లాడుతూ నేడు మనం దేశ నిర్మాణ శిల్పి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సంవత్సర వ్యాప్తంగా వారి 150వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఈ మహా



ర్యాలీ కోసం ఒకచోట చేరడం ఎంతో గర్వకారణం అన్నారు.. నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.. సర్దార్ పటేల్ మన స్వాతంత్ర్య పోరాటంలోనే కాదు, స్వతంత్ర భారత నిర్మాణంలోనూ ఆయన ఎంతో గొప్ప పాత్ర పోషించిన మహానుభావుడు అని కొనియాడారు.. దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలను ఒక్క తాటిపైకి తెచ్చి, భారతదేశాన్ని ఏకీకృతంగా నిర్మించడం ఆయన చేసిన అపూర్వ సాహసం అని గుర్తు చేశారు.. అందుకే ఆయనను "భారత ఐక్యతకు ప్రతీక"గా ప్రపంచం గుర్తిస్తుందన్నారు. మన యువత ఈ మహనీయుని ఆలోచనలను, ప్రేరణను తమ జీవితంలో కలుపుకోవాలని పిలుపునిచ్చారు.. ఆయన చూపిన ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తి ఈరోజు మనందరికీ అత్యంత అవసరం అని చెప్పారు.. మన సమాజంలో ఐక్యత, సమానత్వం, శాంతి, సోదరభావం పెంపొందించడంలో మీలో ప్రతి ఒక్కరి పాత్ర విలువైనదని అన్నారు.. ఈ ర్యాలీ ద్వారా మనం కేవలం సర్దార్ పటేల్ ను స్మరించుకోవడం మాత్రమే కాదుఅయన చూపిన మార్గాన్ని అనుసరించేందుకు ప్రజలకు సందేశం పంపుతున్నామని వివరించారు.. దేశం కోసం, సమాజం కోసం, మన ప్రాంత అభివృద్ధి కోసం మనమందరం ఒకటై ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు.. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, మేరా యువ భారత్ జిల్లా అధికారి షైలా బెలాల్,మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ , పోతంకర్ లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు, విద్యార్థులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# గంభీరావుపేటలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ కొండూరి రవీందర్ రావు ఆధ్వర్యంలో 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు సహకారం ప్రతిజ్ఞ చేసిన అనంతరం సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా సహకార అధికారి రామకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీంద్రరావు మాట్లాడుతూ సహకార సంఘం సభ్యులే యజమాన్యులు 1518 మందికి 14 కోట్ల పంట రుణాలు ఇచ్చి విద్యకు రైతులకు ప్రతిఏటా అనేకరణాలు వాటాదనం తో రుణాలు అందిస్తూ



కేంద్ర ప్రభుత్వం సహకారంతో సంఘాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని అన్నారు. ప్రజల అవసరాలు బట్టి ఆ ప్రాంతంలో రైతులు ప్రజలకు పెట్రోల్ బంక్ రైస్ మిల్ గోదాములు వంటి నిర్మించి లావాదేవీలు సంఘం కొనసాగిస్తున్నది. మనమందరం సముష్టిగా కలిసి ఒకరికి ఒకరు తోడైనట్లయితే సంఘం అభివృద్ధి చెందుతు పటిష్టంగా ఉంటూ సంఘం



ఎదుగుదలకు కృషి చేస్తుందని దానికోసం ప్రతి ఒక్కరు కృషి ముందు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు డిసిఓ రామకృష్ణ రమాదేవి వెంకటేశ్వర్లు. కొత్తపెల్లి సింగిల్ విండో చైర్మన్ భూపతి సురేందర్ వైస్ చైర్మన్ రామంజగౌడ్ డైరెక్టర్ లు సీఈవో రాజిరెడ్డి సంఘ సభ్యులు రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దళారులను ఆశ్రయించి రైతుల నష్టపోవద్దు



**-గొనె సంచులు అందుబాటులో ఉంచాలి.**
**-కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి.**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**
**-సోములుగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ(రూరల్): ఆరు కాలం కష్టపడి పండించిన పంటను త్వరగా అమ్ముకోవడానికి దళారులను ఆశ్రయించి రైతులు నష్టపోవద్దని,కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు,సూచించారు. మండల పరిధిలోని సోములగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జాగురుతోందని, తక్షణమే ప్రతిపాదిత గ్రామాల్లో కేంద్రాలను సత్వరమే ఏర్పాటు చేయాలని, కేంద్రాల సంఖ్యను పెంచడం ద్వారా రైతులకు రవాణా ఖర్చులు ఆదా అవుతాయన్నారు. కేంద్రంపై అధికారులు, సొసైటీ భాద్యులు నిత్యం పర్యవేక్షించాలని, రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించి ప్రభుత్వ మద్దతు ధరతోపాటు బోనసును పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. కేంద్రాల రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా మిల్లర్లు కొనుగోలు చేయాలనీ, గొనె సంచుల కొరత లేకుండా



జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఏంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సొసైటీ ఉపాధ్యక్షుడు కంపెల్లి కనకేష్, డైరెక్టర్లు, తహసిల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్, డిటి, ఎంపీఓ, కాంగ్రెస్ నాయకులు ఎరంశెట్టి ముత్తయ్య, సీపీఐ నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, రంజిత్, మాజీ ఎంపీటీసీ మోహన్ రావు, మాజీ సర్పంచ్ భూక్య విజయ్, కాంగ్రెస్ నాయకులు పడిపల్లి దుర్గా మహేష్, పంచాయతీరాజ్ ఏ ఈ, మిషన్ భగీరథ ఏ ఈ, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, ఆర్ ఐ, రైతులులి తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ మరియు రామవరం కమ్యూనిటీ హాల్ నందు మెరుగైన వసతులు కల్పించాలి

-కొత్తగూడెం ఏరియా జి.ఎం ను కలిసి, వినతి పత్రం అందజేసిన

-కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు, వైస్ ప్రెసిడెంట్. ఎండి రజాక్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని, రుద్రంపూర్ ఏరియాలోని,జయశంకర్ గ్రౌండ్ నందు రామవరం కమ్యూనిటీ హాల్ నందు మెరుగైన వసతులు కల్పించాలని,ఉద్యోగులు ఉద్యోగుల కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ను కోరడమైనది, రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజును కలిసి రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ నందు వాకింగ్ ట్రాక్, మరియు వెహికల్స్ పార్కింగ్ కోసం స్థలం ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్న సందర్భంగా రన్నింగు ట్రాక్ మరియు ఆటలు వీక్షించడానికి గ్యాలరీలు ఏర్పాటు చేయాలని, అదే విధంగారామవరం కమ్యూనిటీ హాల్ నందు బోరింగ్ కు పంపు మోటార్ బిగించాలని, కమ్యూనిటీ హాల్ నందు ఏ/సీలు బిగించాలి, అలాగే పార్కింగ్ స్థలంలో చుట్టూ గోడలపై, సోలార్ మెష్ ఏర్పాటు చేయాలి, కమ్యూనిటీ హాల్ ఓపెన్ స్టేజ్ ఎదురుగా ఉన్న స్థలంలో లెవెల్ చేయించి ఫ్లోరింగ్ చేయాలని, కోతుల బెడద ఎక్కువ ఉన్నందున కమ్యూనిటీ హాల్ చుట్టూ ఉన్న గోడలపై సోలార్ మెష్ ఏర్పాటు చేయాలి, వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలి, ఎందుకంటే కోతులు రావడానికి అవకాశం ఎక్కువ ఉంది, కమ్యూనిటీ హాల్ ఎంట్రన్స్ నందు రెండవ గేట్ ఏర్పాటు చేయాలి, ఆవులు జంతువులు రాకుండా క్యాటిల్ గార్డ్ ఏర్పాటు చేయాలి, కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలి, డైనింగ్ మరియు కిచెన్ మధ్యలో చిన్న బిట్టు ఫ్లోరింగ్ చేయించాలి, స్టేజ్ ముందు రెండు లైటింగ్ కొరకు టవర్స్ ఏర్పాటు చేయాలి, కొత్తగూడెం ఏరియాలో చుట్టుపక్కల ఉన్న కార్మిక కుటుంబాలు కోరుచున్నారు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా పైన తెలిపిన పనులను త్వరగా పూర్తి చేయించాలని కోరడమైనది.

# కేంద్ర పథకాలు ప్రతీ ఇంటికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలి

-ఇందూర్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 18, తెలంగాణ పత్రిక






ఇందూర్ జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన అర్బన్ నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిధి గా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలపడేది కార్యకర్తల అంకితభావం ద్వారానే అని చెప్పారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరేలా బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ కమిటీలను బలోపేతం, చేయాలని సూచించారు.. పార్టీ అంతర్గత క్రమశిక్షణ, ఐక్యత ప్రజల్లో విశ్వాసం మరింత పెంచడంలో అందరు కలిసి పని చేయాలని ఆయన స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగోల్లా లక్ష్మి నారాయణ, పోతంకర్ లక్ష్మి నారాయణ బీజేపీ సీనియర్ నాయకులు న్యాలం రాజు, బీజేపీ జిల్లా సెక్రటరీ జోతి, జిల్లా బీజేపీ మీడియా కన్వీనర్ పుట్ట వీరేందర్ బీజేపీ మండల అధ్యక్షులు తారక్ వేణు, ఆనంద్ రావు, ఇప్పకాయల కిషోర్, గద్దం రాజు,కోడూరు నాగరాజు, భూపతి అన్ని డివిజన్ల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# తిప్పయపల్లి అనాథ వృద్ధురాలు రాజవ్వకు రాజేశం సాయం

-ప్రభుత్వ స్పందన కోరుతున్న గ్రామస్తులు

కొడిమ్యాల నవంబర్.18.తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లా,కొడిమ్యాల మండలం తిప్పయపల్లి గ్రామానికి చెందిన అనాథ వృద్ధురాలు రాజవ్వ పరిస్థితి హృదయ విదారకంగా మారింది. కుటుంబ సభ్యులెవరూ లేక పదేళ్లుగా ఒంటరిగా జీవనం సాగిస్తున్న ఆమెకు సొంతంగా ఉండటానికి గుడిసె కూడా లేకపోవడంతో, గ్రామం వెలుపల తిప్పయపల్లి బస్టాండ్ ప్రాంగణమే తలదాచుకునే స్థలంగా మారింది.ఈ నేపథ్యంలో రాజవ్వ దయనీయస్థితి తెలుసుకున్న మాజీ రైతు సమన్వయ సమితి కొడిమ్యాల అధ్యక్షుడు లాగల రాజేశం ముందడుగు వేశారు.ఇటీవల అనారోగ్యానికి గురై తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాజవ్వను రాజేశం స్వయంగా తన వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.అక్కడ వైద్యులతో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ, అవసరమైన మందులు, వైద్య సేవలు అందించడంలో పర్యవేక్షణ చేస్తున్నారు."ఇకపై రాజవ్వకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా నేను అండగా ఉంటాను.ఆమెను చూసుకోవడం నా బాధ్యతగా భావిస్తున్నాను" అని రాజేశం తెలిపారు. రాజవ్వ వంటి అనాథ వృద్ధుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని, ఆర్థిక సహాయం భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.రాజేశం చూపిన ఈ సేవాభావాన్ని గ్రామస్తులు బొడ్డు డేవిడ్, సొలొమోన్, బాసం, పరుశరామ్, పార్లపెల్లి అరుణ్.కృష్ణ.మల్లేశం తదితరులు అభినందించారు. రాజవ్వకు శాశ్వత సహాయం అందించేందుకు ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రైతులను మభ్యపెడుతున్న బీఆర్ఎస్ నేతలు

గంగాధర నవంబర్ 18 (తెలంగాణ పత్రిక) :



గంగాధర మండలం వెంకంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిస్థితులను వక్రీకరించి బీఆర్ఎస్ నాయకులు రైతులను తప్పుదారిపట్టిస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఉన్నట్టుగా చూపించేందుకు బీఆర్ఎస్ నేతలు షో నిర్వహించారని వారు ఆరోపించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిరంతరం అధికారులను, కొనుగోలు కేంద్ర వ్యవస్థాపకులను సమన్వయం చేస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వెంకంపల్లి రైతుల సమస్యలను ఎమ్మెల్యే ముందుగానే పరిష్కరించారని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో క్వింటాకు 5%-%6 కిలోల మేర అక్రమ తగ్గింపు చేసి రైతులను దోపిడీ చేసిన వారే ఇప్పుడు నీతులు బోధించడం హాస్యాస్పదమని కాంగ్రెస్ నేతలు ఎద్దేవా చేశారు. అప్పట్లో రైతులు కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడీపై గగ్గోలు పెట్టినా బీఆర్ఎస్ నాయకులు వినోద్ కుమార్, రవిశంకర్ ఒక్కరోజు కూడా కేంద్రాలకు రాలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో ఆదరణ పొందుతున్నాయి. దీంతో తమ ప్రభావం తగ్గిపోతుందనే భయంతో బీఆర్ఎస్ నాయకులు లేని సమస్యలను ఉన్నట్టుగా చూపిస్తూ పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కాకుండా చూడాలని, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రైతులకు అండగా నిలుస్తున్నారని వారు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పలుమారి సతీష్, కనకట్ల తిరుపతి, ఆనంద్ సహా పలువురు రైతులు పాల్గొన్నారు.

# సెస్ అసిస్టెంట్ హెల్పర్ల సమస్యలపై దశల వారి పోరాటాలు



-నవంబర్ 18 నుండి నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని విధులకు హాజరవుతూ నిరసన

-నవంబర్ 24 సోమవారం రోజున సెస్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 18, తెలంగాణ పత్రిక




తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం సెస్ ఎండి చైర్మన్ లెటర్లు అందించడం జరిగింది అనంతరం నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని సెస్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , జిల్లా కార్యదర్శి కోడం రమణ వివిధ మండలాల నుండి సెస్ అసిస్టెంట్ హెల్పర్లు పాల్గొన్నారు.

# కార్తీక మాసం వన భోజనాలు, శ్రీ సాయి సత్సంగ్ భిక్నూర్.



భిక్నూర్, నవంబర్ 18 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండల కేంద్రంలో గల శ్రీ సాయి సత్సంగ్ భిక్నూర్, తిప్పాపూర్ గ్రామంలో గల మల్లన్న దేవాలయం ప్రాంగణంలో మంగళవారం రోజున భిక్నూర్ మండల కేంద్రం నుండి కార్తీక మాసం పురస్కరించుకొని వనభోజనాలకు వెళ్ళినారు, శ్రీ సాయి సత్సంగ్ గురువర్యులు రాజన్న,శ్రీ సాయి సత్సంగ్ అధ్యక్షులు బొందుగుల సత్యం, కార్యదర్శి అజయ్ విజయ్ కుమార్, ప్రోగ్రాం డైరెక్టర్ శేర్ల లక్ష్మీనారాయణ గౌడ్, పి, రామ్ రెడ్డి, రామస్వామి, శ్రీనివాసు, సిద్ధగిరి, రాజేందర్, సత్రం రాజు, బాపిరెడ్డి, వాణి, మంజుల, స్వప్న, ఉమా, సబిత, తదితరులు పాల్గొని, కార్తీక మాసం పురస్కరించుకొని వనభోజన నాలకు వెళ్లినట్లు తెలిపారు.

# ఎంపీ నిధులతో బోరు మంజూరు



ముస్తాబాద్ నవంబర్ 18(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో పోతుగల్ రోడ్ లో గల స్థానిక జంగమయ్య శివాలయం ఆలయం దగ్గర పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ నిధులతో మంజూరైన బోర్ మోటర్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జంగమయ్య శివాలయ కమిటీ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు క్రాంతి కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్టా వెంకటేశ్వర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,చిట్నీని శ్రీనివాస్ రావు,మీసా శంకర్,మాజీ ఎంపీటీసీ కమిటీకారి పద్మ,బుర్ర శ్రీనివాస్,వరి వెంకటేష్,ఆలయ చైర్మన్ కొండ యాదగిరి,వైస్ చైర్మన్ బండి శ్రీనివాస్,అవధూత శేఖర్(సాక్షి) మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డివైడర్ ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

సదాశివనగర్, నవంబర్18(తెలంగాణ పత్రిక):




మండలంలోని కుప్రియాల్ గ్రామ శివారు 44వ జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి.భూంపల్లి గ్రామానికి చెందిన కమ్మరి నవీన్,కమ్మరి సౌందర్య ఇద్దరు ద్విచక్ర వాహనంపై కామారెడ్డి నుంచి స్వగ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో వాహనం అదుపుతప్పి రోడ్డు డివైడర్ ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి.పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో క్షతగాత్రులను కామారెడ్డి ఏరియా హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు.ప్రమాదం జరిగిన వెనువెంటనే స్పందించిన ఎస్సై పుష్పరాజ్,పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని వైద్యం అందించడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో పోలీసులు మానవత్వాన్ని చాటుకోడాన్ని పలువురు ప్రశంసించారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యం

సదాశివనగర్, నవంబర్18(తెలంగాణ పత్రిక):



మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యమని సదాశివనగర్ మండలం మర్కల్ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృంద సభ్యులు అన్నారు.మాదక ద్రవ్యాల దుర్వినియోగ,అక్రమ రవాణపై ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై మంగళవారం కళాశాలలో అవగాహన నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ...డ్రగ్స్ మాయలో పడి యువత వారి శక్తియుక్తులను వృధా చేసుకోవద్దని సూచించారు.యువత,విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి సీపీ ప్రతిజ్ఞ చేశారు.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 18 నవంబర్ 2025

మంగళవారం రోజు పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అన్యాయం జరగకుండా జాగ్రత్తగా కొనుగోలు కేంద్రాన్ని నడిపించాలని సూచించారు. మ్యాచర్ సరిచూసుకొని కొనుగోలు చేయాలని వారికి సూచిస్తూ, రైతులు సహకరించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ నాయుడు పిఎసిఎస్ చైర్మన్, సీఈవో శివకుమార్, మరియు పిఎసిఎస్ సిబ్బంది, రాములు యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మండల ఇంచార్జి బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీరంగాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, ఏదుట్ల శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఆర్ వెంకటస్వామి, ఆశన్న, పరశురాముడు, యువకులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## ఎస్సీ వసతి గృహాల విద్యార్థుల వస్తువులు,పరికరాలకు టెండర్లు

ఖరారు చేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల నవంబర్ 18(తెలంగాణ పత్రిక)

జిల్లాలోని ఎస్సీ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు అందించేందుకు వస్తువులు,పరికరాల కోసం టెండర్లు పిలువగా,జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమక్షంలో మంగళవారం ఓపెన్ చేశారు.విద్యార్థులకు అందించేందుకు జామెట్రీ బాక్స్,స్కేల్,వరల్డ్ మ్యాప్,వాటర్ బాటిల్,ఆల్ ఇన్ వన్ బుక్స్,స్టడీ చైర్,దుప్పట్లు,మెత్తలు,సీసీ కెమెరాలు,రగ్గులు,మొదలైన వస్తువుల కోసం టెండర్లు ఆహ్వానించి అట్టి దరఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా వస్తువుల నాణ్యతను పరిశీలించి,వాటి ధరను ఫైనల్ చేశారు.వారంలోగా ఆయా వస్తువులు అందించాలని,వాటి నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి,జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి,నాణ్యత కమిటీ సభ్యులుహనుమంతు,స్వప్న,ఏ ఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి,హెచ్డబ్ల్యూఓలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయి

– వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,( తెలంగాణ పత్రిక నవంబర్, 18)



యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఇల్లంద క్లబ్ లో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే వేరువేరుగా మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. యువత వివిధ పోటీల్లో పాల్గొని జిల్లా ప్రతిభను ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. జాతీయ యువజనోత్సవం సందర్భంగా యువత తమలోని ప్రతిభను ప్రదర్శించి కీర్తి పొందాలన్నారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువతులు చేసిన జానపద నృత్యాలు అలరింపజేశాయి. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ, అవగాహనపై ఎంపీ, ఎమ్మెల్యే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 18 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం లీగల్ : హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.. కొత్తగూడెం రామవరం కు చెందిన కోరీ శ్రీకాంత్ ఫిర్యాదు ప్రకారం కొత్తగూడెం 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రుద్రంపూర్ తిలక్ నగర్ ఏరియాలో 10.05.2024 న తన మేనత్త లోద్ దూలారీ బాయి లోద్ శ్యామ్ లాల్ వారి కుమారుడు లోద్ రమేష్ వారి సొంత ఇంటిలో నివాసం ఉంటున్నాడు రమేష్ కు 13 సంవత్సరాలు క్రితం వివాహం జరిగి , ఇద్దరు పిల్లలు,తన భార్య గొడవ పెట్టుకుని వెళ్లిపోయినదని అతను లారీ డ్రైవర్ గా పనిచేస్తూ త్రాగుడుకు బానిస అయ్యాడని గతంలో 2015 సంవత్సరం వీరిద్దరిని చంపే ప్రయత్నం చేయగా టు టౌన్ పోలీస్ వారు కేసు నమోదు చేశారు ఆ కేసులో కోర్టులో రాజీపడినారని తదుపరి 2024.05.10 న రమేష్ చికెన్ తెచ్చి తన అమ్మకు ఇచ్చి చికెన్ వండించగా తనకు ఆ చికెన్ సరిపోలేదని కావాలని గొడవపడి చంపాలని ఉద్దేశంతో వారిద్దరిని రాడ్డు తో కత్తితో దాడి చేయగా దూలారీ బాయి తల కు కాలు



చేతులకు బలమైన దెబ్బలు తగిలినవి, అదేవిధంగా తండ్రి శ్యామ్లాలాల్ ను ఎక్కడపడితే అక్కడ బలం గా కొట్టాడని తీవ్ర రక్త గాయాలైనయని అట్టి గొడవలో అడ్డుగా వెళ్లిన రమేష్ పిల్లలు కుమారుడు గణేష్ మరియు కూతురు గుణవతిని కూడా బలంగా కొట్టాడని వారికి రక్తం కారు చుండగా అది చూసి లోద్ రమేష్ పారి పోయినాడు, అని వెంటనే ఆ నలుగురిని 108 ద్వారా లోద్ శ్యామ్ లాల్ ను దూలారీ బయినీ, గణేష్, గుణవతి లను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ న్నారని ఫిర్యాదు ఇచ్చినారు, తిలక్ నగర్ రుద్రంపూర్ కు చెందిన లోద్ రమేష్ దాడి చేసిన ఘటనలో ఫిర్యాదు అందుకున్న కొత్తగూడెం2 టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఇ.రాజేష్ కేసు నమోదు చేసినారు, 2024.05.14 న చికిత్స పొందుతున్న దులారి బాయి చనిపోయినది, అట్టి కేసు విషయంలో అప్పటి ఇన్స్పెక్టర్ టి రమేష్ కుమార్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు .కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. ఇరుపక్షాల వాదోపవాదాలు విని లోద్ రమేష్ పై నేరం ఋజువు కాగా, భారత శిక్షాస్మృతి 302 ప్రకారం జీవిత ఖైదు ?1000 జరిమానా వేయి రూపాయల చెల్లించని పక్షంలో నాలుగు నెలల కారాగార శిక్ష ,307 ప్రకారము ఐదు సంవత్సరంలో జైలు శిక్ష 500 రూపాయల జారిమానా , జరిమానా చెల్లించనీ యెడల ఒక నెల సాధారణ జైలు 324 ప్రకారం 2 సంవత్సరంలో జైలు శిక్ష 500 రూపాయల జరిమానా చెల్లించనీ యడల ఒక నెల సాధారణ జైలు శిక్షణ విధిస్తూ తీర్పు చెప్పారు..అనంతరం ప్రస్తుత కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి . ప్రతాప్ ఇట్టి కేసు విచారణను ముందుకు సాగించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి లక్ష్మీ ప్రాసిక్యూషన్ నిర్వహించగా, నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు ( కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ) కోర్టు పి.సి. ఎల్. బిక్కు లాల్ లు సహకరించారు.

## ఐకెపి ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి, నవంబర్ 18,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించి కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, నష్టాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధానాన్ని కలెక్టర్ అభినందించారు. రైతులు తెచ్చిన వడ్లను ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసి తూకం వేయడం జరుగుతోందని, ఈ విధానం వల్ల ధాన్యంలో ఉన్న ధూళి, ఇతర అశుద్ధ పదార్థాలు తొలగిపోయి రైతులకు తూకం నష్టాలు గణనీయంగా తగ్గుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు 76 మంది రైతుల నుండి మొత్తం 3,142 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. సేకరించిన ధాన్యాన్ని 13 లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపినట్లు మండల అధికారులు పేర్కొన్నారు. అందులో 9 ట్రక్ షీట్ల ఎంట్రీలు ట్యాబ్ లో పూర్తయ్యాయని మిగిలిన 4 ట్రక్ షీట్ లకు సంబంధించిన ధాన్య రుసుములు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేయడం వల్ల రైతులకు ప్రతీ క్వింటాలు పై 1 కిలో 500 గ్రాముల వరకు ఆదా అవుతుందని రైతులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ విధానం అత్యంత ప్రయోజనకరమని పేర్కొని, ప్రతి రైతు తప్పనిసరిగా చిన్ని పోయడం (ప్యాడి క్లీనర్ వినియోగం) చేయాలని సూచించారు. ఇలాంటి పారదర్శకమైన, విశ్వసనీయమైన విధానంతో పనిచేస్తున్న శాబ్ది పూర్ ప్యాడి కొనుగోలు కేంద్రాన్ని ఇతర కేంద్రాలు ఆదర్శంగా తీసుకోవాలి అని కలెక్టర్ సూచించారు.



పాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసేందుకు రైతులు మరింత ముందుకు రావాలని కోరారు. ఐకేపీ కేంద్రాల్లో ఆధునిక పాడి క్లీనర్లతో వరి సేకరణ రైతులకు లాభాలు, నాణ్యతకు హామీ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో వరి సేకరణ ప్రక్రియ కీలక భూమిక పోషిస్తోంది. ఈ క్రమంలో ఐకెపి కేంద్రాలు పంట సేకరణలో పారదర్శకత, నాణ్యత, రైతు లాభానికి ప్రాముఖ్యతనిస్తూ ఆధునిక సౌకర్యాలను అందిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా 196 ఐకెపి కేంద్రాల్లో పాడి క్లీనర్ల సహాయంతో వరి ధాన్యాన్ని శుభ్రపరచి తూకం వేసి మిల్లర్లకు పంపించే ప్రక్రియ మరింత వేగవంతం అయింది. పాడి క్లీనర్ల వినియోగంతో నాణ్యమైన ధాన్యంపాడి క్లీనర్ల ద్వారా వరిని తూర్పారబట్టడం వల్ల తరుగు తగ్గింపు కల్తీ పదార్థాల తొలగింపు, తూకం నష్టాల నివారణ ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శు భ్రమైన ధాన్యం అందుబాటు వంటి ప్రయోజనాలు లభిస్తున్నాయి. ఈ విధానంతో రైతులకు నష్టాలు తగ్గడంతో పాటు ధాన్య నాణ్యత కూడా పెరుగుతోంది. ప్రతి సంచికి 40.700 కిలోల ఖచ్చితమైన తూకం,ప్రతి ధాన్య సంచిని 40.700 కిలోల స్థిర తూకం ప్రకారం మిల్లర్లకు పంపిస్తున్నారు. ఈ విధంగా తూకం లోపాలు లేకుండా పూర్తిగా పారదర్శకంగా సేకరణ నిర్వహిస్తుండడం రైతుల్లో నమ్మకాన్ని పెంచుతోంది. ప్రభుత్వ మద్దతు ధర %-%క్వింటాలుకు 2,389ప్రస్తుత సీజన్ కు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు 2,389. ఈ ధరను కచ్చితంగా రైతులకు చేరేలా ఐకెపి కేంద్రాలు పనిచేస్తున్నాయి. శుభ్రపరిచిన ధాన్యాన్ని నాణ్యత పరీక్షల అనంతరం ఎం ఎస్ పి ప్రకారం కొనుగోలు చేస్తున్నాయి. రైతుల ఖాతాల్లోనే నేరుగా చెల్లింపు ఐకెపి కేంద్రాల్లో తూకం పూర్తి అయిన వెంటనే ధృవీకరించిన పరిమాణం ప్రకారం రైతుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో నేరుగా చెల్లింపులు జమ అవుతున్నాయి. ఇప్పటి వరకు సేకరణ ప్రక్రియలో పాల్గొన్న రైతుల ఖాతాలలో ఎంఎస్పి ప్రకారం నిధులు జమ కావడం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తోంది. పాడి క్లీనర్ల వినియోగంతో ఐకెపి కేంద్రాల్లో వరి సేకరణ మరింత సమర్థవంతం అవుతోంది. నష్టాలు తగ్గి, నాణ్యత పెరుగుతూ, ఎంఎస్పి ప్రకారం చెల్లింపులు సమయానికి రైతుల ఖాతాలలో జమ అవుతుండటం ప్రభుత్వ లక్ష్యం అయిన రైతు సంక్షేమానికి బాటలు వేస్తోంది. ఆధునిక టెక్నాలజీ వినియోగం ద్వారా రైతులకు మరింత సాయం అందించే దిశగా ఈ చర్యలు శ్లాఘనీయంగా మారాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, ఐకెపి సురేందర్, డి ఎం శ్రీకాంత్, తహసిల్దార్, జనార్ధన్, ఎంపిడిఓ, పంచాయితి సెక్రటరి, జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులే దేశానికి వెన్నుముక నేటిబాలలే రేపటి పౌరులు

-మత్తు పానియాలకు దూరంగా ఉండాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

కామారెడ్డి ,నవంబర్ 18,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రంలోని కళాభారతి స్టేడియంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి విద్యార్థులతో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "విద్యార్థులే దేశానికి వెన్నుముక%౫%నేటి బాలలే రేపటి పౌరులు" అని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధికి




పునాది , ప్రతి విద్యార్థి మత్తు పానియాలు, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల ప్రభావం వ్యక్తిగత జీవితంపై తీవ్రమైన దుష్ప్రభావాలు చూపుతుందని, కుటుంబం,సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగ రాణి, ఏఎస్పిచైతన్య రెడ్డి, ప్రమీల, సంబంధిత జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అయ్యప్ప స్వామి పూజ విధానం బుక్ ను ఆవిష్కరించిన దేశ్ పాండే గురు స్వామి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 18:



పెబ్బేరు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి 14వ వార్షికోత్సవం పురస్కరించుకొని అయ్యప్ప స్వామి పూజ విధానం బుక్ ను ముఖ్య అతిథిగా హాజరైన దేశ్ పాండే గురుస్వామి చేతుల మీదుగా అయ్యప్ప స్వామి పూజా విధానం తోపాటు అయ్యప్ప స్వామి సహస్రనామావళి, లింగాష్టకం, బిల్వాష్టకం, కాలభైరవాష్టకం, హనుమాన్ చాలీసా, నవగ్రహ ధ్యాన శ్లోకాలతో పూజా విధానం బుక్ ను అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు రాజ్ దేశ్ పాండే గురుస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ బుక్ ప్రధాన దాతలుగా శ్రీ లక్ష్మీనరసింహ సిమెంట్ షాపు యాజమాన్యం కే.హనుమంత్ రెడ్డి (గురుస్వామి), కనకదుర్గ ట్రాన్స్పోర్ట్ కే.శ్రీనివాస్ గౌడ్, (గురుస్వామి), కిషోర్ కుమార్ (గురుస్వామి), పవన్ కుమార్ (గురుస్వామి), ఎద్దుల శ్రీనివాసరెడ్డి (గురు స్వామి), టిఎన్ ఎల్లారెడ్డి గురుస్వాములు ముందుకు వచ్చి అయ్యప్ప స్వాములు అందరికీ పూజా విధానం కోసం బుక్ ను ఆవిష్కరించి స్వాములకు అందజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి ,నవంబర్ 18, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రం లోని శాబ్దీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిని పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు చింతల సుమలత శ్రీనివాస్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. కలెక్టర్ ఇంటి నిర్మాణ పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకుంటూ పనులు ఎలా కొనసాగుతున్నాయి, బ్యాంక్ నుండి ఎంత రుణం పొందారు, ఇప్పటి వరకు ఎంత వ్యయం చేశారు,ఇసుక సరఫరా పరిస్థితి, నిర్మాణానికి అవసరమైన ఇతర సౌకర్యాల లభ్యత వంటి విషయాలను తెలుసుకున్నారు. త్వరితగతిన పని పూర్తి చేసి, అర్హులైన ప్రతి కుటుంబం తమ



స్వగృహంలో అడుగుపెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధి దారు సుమలత మాట్లాడుతూ 2 లక్షలు రుణం తీసుకోవడం జరిగిందనీ, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, స్లాబ్ వేయడం జరిగిందనీ, పనులు కొనసాగుతున్నాయని అన్నారు. అదేవిధంగాసంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఉద్దేశించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మేస్త్రీలతో సమావేశాలు నిర్వహించారా, ప్రస్తుతం ఉన్న నిర్మాణ టార్గెట్ ఎంత, మంజూరు చేసిన ఇళ్ల సంఖ్య ఎంత,క్యాన్సల్ చేసిన ఇళ్ల వివరాలు, కారణాలు,మార్క్ వుట్ చేసిన ఇళ్ల సంఖ్య, మార్క్ వుట్ అయిన వాటిలో ఇంకా నిర్మాణం ప్రారంభం కానివి ఎన్ని అనే అంశాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి అర్హత గల కుటుంబం ప్రయోజనం పొందేలా పారదర్శకంగా, వేగవంతంగా పనులు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఇసుక ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయ్ పాల్ రెడ్డి, ఎంపిడిఓ,ఎంపీఓ, పంచాయితి సెక్రటరి, తదితరులు ఉన్నారు

# 27న బీడీ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్**

నవంబర్ 18, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ముఖ్యుల సమావేశంలో చంద్రశేఖర్ మంగళవారం పాల్గొని మాట్లాడుతూ ఈనెల 27న జిల్లా కేంద్రంలో జరిగే బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని బీడీ కార్మికులకు ప్యాకర్స్ కు చాటన్ బట్టి వాలా టేకేదారులకు అందరికీ విజ్ఞప్తి చేశారు ఈ మహాసభలకు బీడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమగారు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు బీడీ యూనియన్




మహాసభలు జరిగి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గతంలో ఇప్పటికీ బీడీ యూనియన్ అభివృద్ధి చెందిందని కార్మికుల సమస్యల మీద వారు ఎదుర్కొంటున్న కంపెనీల యొక్క వేధింపుల పైన అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ప్రధానంగా దేశాయి బీడీ కంపెనీ అట్లాగే శివాజీ టెలిఫోన్ ల0గర్ బీడి కార్మికుల సమస్యల మీద ప్యాకర్స్ టేకేదార్ సమస్యల మీద సంఘం పని చేసిందని తెలియజేశారు రాబోయే మూడు సంవత్సరాల కోసం ఈ మహాసభల్లో దిశా నిర్దేశం చేసుకోవాల్సి ఉంటుందని బీడి కార్మికుల పట్ల ప్రభుత్వ విధానాలు కంపెనీల దోపిడీ పైన పోరాటాలు ఇంకా ఉదృతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఏదైతే ఆకుపైన తంబాకు పైన 28 శాతం జీఎస్టీ విధించిందో దాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బీడీ యూనియన్ జిల్లా నాయకులు కర్రల సత్యం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బారీగా కోతలు

**-బారీగా నష్టపోతున్నాం అని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**

**- రైతుల ఆవేదనను పట్టించుకోరా? : మాజీ ఎంపీ వినోద్ కుమార్**

గంగాధర నవంబర్ 18 (తెలంగాణ పత్రిక):

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తీవ్ర జాప్యం రైతుల్లో ఆందోళనకు దారితీస్తోందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మండిపడ్డారు. గంగాధర మండలం వెంకంపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు.

కేంద్రంలో వడ్లు పోసి ఇరవై రోజులు దాటినా కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో పలువురు రైతులు తమ సమస్యలను నేతలకు వివరించారు. ఈ నేపథ్యంలో మాట్లాడుతూ వినోద్ కుమార్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా



విమర్శించారు. “కేంద్రమంతా వరి కుప్పలతో నిండిపోయి ఉంది. కొనుగోలు మొదలుపెట్టక రైతులను నిరీక్షింపజేయడం విచారకరం. కేసీఆర్ పాలనలో రైతుకు ఇలాంటి ఇబ్బందులు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు మాత్రం తాలు, తేమ పేరుతో బస్తాకు నాలుగు%-%ఐదు కిలోల వరకు కట్ చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారు” అని అన్నారు. అంతేకాక, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఆలస్యమవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్దకు వెళ్లాల్సి వస్తోందని, దళారులు దీనిని అవకాశంగా మార్చుకుని వడ్లను తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ కేంద్రాల్లో క్వింటాల్‌కు ?2,000 పైగా ధర లభించాల్సి ఉండగా, బయట కేవలం ?1,600కే అమ్ముకోవాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కల్లోల నుంచి కొనుగోలు కేంద్రాలకు వరి తరలింపు, ట్రాక్టర్, కార్మిక చార్జీలతో రైతులకు భారీ భారం పడుతోందని పేర్కొన్నారు. కోతలకు ముందే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, టోకెన్ సిస్టమ్ ప్రవేశపెట్టాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ “కొనుగోలు కేంద్రాలను మొక్కుబడిగా ప్రారంభించి, వరి కొనుగోలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. దళారులకు మేలు చేసే ఉద్దేశంతోనే బోనస్ ?500 ఎగ్గొట్టడానికి కొనుగోళ్లు నిలిపివేశారు” అని ఆరోపించారు.

# త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక

**-కొత్తగూడెం లో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రికి తుమ్మల ఆహ్వానంలి**

**-డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు**

**-పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు**

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 18, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు.మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని పేర్కొన్నారు.

**డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు**

మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైంది. ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశం సీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ



సెక్రటరీ శ్రీధర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్లు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు.300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్‌లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్**

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు.

**యువతకు ఉపాధి – జిల్లాకు అభివృద్ధి**

వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు,యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య%-%పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు..

# దేశ ఐక్యతకు వల్లభాయ్ పటేల్ విశేష కృషి

**రాబోయే తరాల్లో ఇదే స్ఫూర్తి కొనసాగాలి**

**అన్ని రంగాల్లో దేశ అభివృద్ధి**

**కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**యూనిటీ మార్చ్,నషా ముక్త్ భారత్ కార్యక్రమాలు**

**హాజరైన ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి,ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బీ గీతే**



రాజన్న సిరిసిల్ల నవంబర్ 18(తెలంగాణ పత్రిక)

దేశ ఐక్యతకు మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకొని యూనిటీ మార్చ్,నషా ముక్త్ భారత్ కార్యక్రమం చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద,కొత్త చెరువు వద్ద జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్,జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా,ముఖ్య అతిథిగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి,ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి,ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గీతే హాజరయ్యారు.ముందుగా మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ నుంచి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి,ఎమ్మెల్సీ,విద్యాలయాల విద్యార్థులు,ఎన్ సీ సీ,ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో కొత్త చెరువు వద్దకు యూనిటీ మార్చ్ లో భాగంగా తరలివెళ్లారు.కొత్త చెరువు పార్కులో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమం వద్ద నషా ముక్త్ భారత్ పై సిరిసిల్ల మెడికల్ కాలేజీ విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ సందర్భంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడారు.దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 500 లకు పైగా ఉన్న సంస్థానలను సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకం చేసి,దేశ ఐక్యతకు కృషి చేశారని కొనియాడారు.నిజాం ప్రాంతాన్ని దేశంలో కలిపారని గుర్తు చేశారు.పటేల్ స్ఫూర్తితో యువత దేశ ఐక్యతకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వికసిత్ భారత్ – 2047 లో భాగంగా అన్ని రంగాలను ప్రధాని వృద్ధిలోకి తీసుకువెళు న్నారని తెలిపారు.యువత,విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపు ఇచ్చారు.దేశంలో 5కోట్ల 70 లక్షల మంది డ్రగ్స్ బారిన పడి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.యువత రాజకీయాల్లోకి రావాలని,దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు.ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ దేశ ఐక్యత,అభివృద్ధికి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని కొనియాడారు.పటేల్ కృషితోనే దేశంలో వివిధ సంస్థానాలు కలిశాయని వివరించారు.

**వివిధ శాఖల సమన్వయంతో డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి**

విద్యాశాఖ,ఇంటర్,డిగ్రీ కళాశాలలు,జిల్లా సంక్షేమ శాఖ,పోలీసుల సమన్వయంతో జిల్లాను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.డ్రగ్స్ తో కలిగే నష్టాలు ఇబ్బందులపై అవగాహన కలిగించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు.దేశ ఐక్యత,అభివృద్ధికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అందించిన సేవలను కొనియాడారు.

**సమాచారం ఇవ్వాలి**

జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ వ్యాప్తి చేస్తున్న సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ మహేష్ బి గితే పేర్కొన్నారు.డ్రగ్స్ రహిత జిల్లా కోసం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నామని తెలిపారు.వైద్య కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ భరోసా ఇచ్చారు.ఏమీ కావాలో తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఫ్లాష్ మాబ్ ద్వారా ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి,అడిషనల్ ఎస్పీ చంద్రయ్య,సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు,ఎన్ వై కే కో ఆర్డినేటర్ రాంబాబు,డీవైఎస్ఓ రాందాస్,డీఐఈఓ ప్రసాద్,మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-రాజీవ్ నగర్ బస్తీ దవాఖాన,అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీల్లో ఆకస్మిక తనిఖీ





**రాజన్న సిరిసిల్ల నవంబర్ 18(తెలంగాణ పత్రిక)**

ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ బస్తీ దవాఖాన,అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల్లో ఓపీ రిజిస్టర్,ల్యాబ్,ఫార్మసీ,ఇమ్యూనైజేషన్ గది,ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు,ఆవరణ పరిశీలించారు.వైద్య సేవలకు వచ్చిన రోగులతో మాట్లాడారు.ఏ ఏ పరీక్షలు చేశారు? వైద్యం పై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు.వైద్యులు,సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని,మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు.గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ఇక్కడ వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ..

-పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి..
-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**హుజురాబాద్ నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నశాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత నిర్మూలనకై ప్రతిజ్ఞ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం పాత మున్సిపల్ ఆవరణలో మెప్మా ఆర్పీలు ఓబీలు సంఘ సభ్యులు పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని పాఠశాలలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులు సక్రమంగా వెళ్తున్నారా..? లేదా అని దానిపై పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్ మత్తులో పడి బానిసలుగా మారుతున్నారని అలాంటి వారి వారి పట్ల అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. నేను డ్రగ్స్ కు దూరం దూరంగా ఉంటానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు సరఫరా చేసే వారి పట్ల సమాచారం తెలిసిన యెడల అధికారులు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జూనియర్ అకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏ ఈ వికాస్, టిపిబిఓ దీపిక, సీనియర్ అసిస్టెంట్ లు వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అపూర్వలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

-అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**నవంబర్, 18 జోగులంబ/అల్లంపూర్ (తెలంగాణ పత్రిక)**

అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అలంపూర్ నందు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినఅలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ కనీసం మద్దతు ధర క్వింటాలకు రూ. 2400 నిర్ణయించడం జరిగింది. మొక్కజొన్న పంట కోసిన తర్వాత రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎమ్మెల్యే రైతులకు వివరించడం జరిగినది. మొక్కజొన్నను వలిచిన తర్వాత బాగా ఎండలో ఆరబెట్టాలి. తెగులు సోకిన రంగు మారిన ముడుచుకుపోయిన గింజలను సాధ్యమైనంతవరకు ఏరివేయాలి అని రైతులకు తెలియజేయడం జరిగిందిబయట దళారులకు తక్కువ వరకు ఇచ్చి నష్టపోకుండా PACS సెంటర్ నందు అమ్మి అధిక ఆదాయం పొందగలరు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఆయుష్మాన్ ఆరోగ్యం దావఖాన ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**అనంతగిరి : నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)**

సూర్యాపేట జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో మరియు రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాడ్వాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను పల్లె దవాఖానలుగ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. నూతన భవనాలు ప్రజల వినియోగానికి అందుబాటులోకి రావడంతో, ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించగలమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీశైలం, డిప్యూటీ డీఎంహెచ్ఓ కోదాడ డివిజన్ వేణుగోపాల్ నాయక్, డాక్టర్ వినయ్, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, డిపిఓ ఉమా రాణి మరియు వైద్య సిబ్బంది, మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

# నాగరాల-1 సెంటర్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 18 నవంబర్ 2025**

మంగళవారం మండల పరిధిలోని నాగరాల ఫస్ట్ సెంటర్ లో ఐకెపి మరియు పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులకు ఎవరికీ ఇబ్బంది కలగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకొని జాగ్రత్తగా కొనుగోలు కేంద్రాన్ని నడిపించాలని అధికారులకు మరియు ఐకెపి సిబ్బందికి సూచించారు. రైతులకు పావు కిలో వరి ధాన్యం కూడా వృధా కాకుండా కాపాడాలని తెలిపారు. సరైన మ్యాచర్ వచ్చిన తర్వాత కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన తర్వాత రైతులను ఇబ్బంది పెడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రైతులు వారికి సహకరించాలని కోరారు. అలాగే నాగరాల గ్రామానికి పునరావాసం 23 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కోదండరాం రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ పెబ్బేర్, కవిత నాగరాల గ్రామ సంఘం అధ్యక్షురాలు, నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు, ఎల్ల స్వామి మాజీ ఎంపిటిసి, కోమారి అంజి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, శంకర్ పెబ్బేరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్, రమేష్ ,ఎస్ నరసింహ, జయమ్మ మరియు మహిళా సంఘాల సభ్యులు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

**నాగరాల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి**

వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తర్వాత పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో ఉపాధ్యాయుల యొక్క విద్య బోధన గురించి, అందరూ సక్రమంగా విధులకు హాజరవుతున్నారా లేదా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రధాన ఉపాధ్యాయులతో మాట్లాడారు. వారు చెప్పిన విధంగా ఒక టీచర్ తక్కువగా ఉండటం వలన ఇబ్బంది కలుగుతుంది అనే అంశాన్ని గమనించి వెంటనే డీఈవోతో ఎమ్మెల్యే మాట్లాడడం జరిగింది. వెంటనే ఆ టీచర్ ను అలాట్మెంట్ చేయవలసిందిగా డీఈవోకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

# రెడ్ల కుంట ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోదాడ: నవంబర్ 18 (తెలంగాణ పత్రిక).**

తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోని గిట్టుబాటు ధర పొందాలని రెడ్ల కుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగవరపు లక్ష్మణరావు అన్నారు మంగళవారం కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మణరావు, ఏపిఎం రణపొంగు వెంకన్న పాల్గొని మహిళ సంఘాల నాయకులతో కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు పండించిన ధాన్యం గ్రేడింగ్ చేసి తీసుకువచ్చి మంచి ధరను పొందాలని తెలిపారు ధాన్యం తూకాలైన మూడు రోజులకే రైతుల ఖాతాలో డబ్బులు జమయితాయని ఎలాంటి ఇబ్బందులకు తావు లేదని తెలిపారు గ్రామాలలో ఉన్న దళారుల మోసపు మాటల నమ్మీ దాన్యం అమ్మి నష్టపోవద్దని తెలిపారు నేరుగా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాల వద్దకు ధాన్యం తీసుకువచ్చి మంచి గిట్టుబాటు ధర పొందాలని ఐకెపి కేంద్రాలలో ఎలాంటి మోసాలు ఉండవని తెలిపారు గ్రామ పరిధిలో ఉన్న రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ధరకు ధాన్యం అమ్ముకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిఎం రణపంగు వెంకన్న, సి సి బానోతు చిన్ని, ఈవోఏ ,పి సువర్ణ (ల్యాబ్ ఆపరేటర్) మార్కెట్ కమిటీ సభ్యులు నాగమణి, విజయరాణి, సౌజన్య, మౌనిక, రైతులు మల్లెల నిరంజన్ రావు ,కర్ణయ్య, ప్రసాదరావు, రామారావు, సత్యనారాయణ,మల్లయ్య, చిత్తలూరి పిచ్చయ్య, రవి అంబరీష్,పొందూరు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# శత జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రచార జాతా

**భీమదేవరపల్లి మండల ప్రతినిధి నవంబర్ 18 (తెలంగాణ పత్రిక)**

ముల్కనూర్ లోని ఎల్లమ్మ దేవాలయం నుండి బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్దకు కమ్యూనిస్టు కళాబృందాలు సిపిఐ కార్యకర్తలు ప్రజలు డప్పు చప్పులతో కళాబృందాల ఆటపాటలతో చేరుకోవడం జరిగింది.దసిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయస్థాయిలో ముగింపు ఉత్సవాలను ఖమ్మంలో జరుపుకో బోతున్నామని కొమురం భీం సమాధి అయినటువంటి జోడేఘాట్ నుండి ప్రారంభమైన మన జాతా భద్రాచలం ఖమ్మం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. 100 సంవత్సరాల పాటు నిస్వార్థంగా పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కొట్లాడి పార్టీ ఒక భారత కమ్యూనిస్టు పార్టీనే చాలావరకు ఈ వంద సంవత్సరాల లో చాలా పార్టీలు పుట్టుకొచ్చాయి కనుమరుగైపోయాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు అధికారం కోసం కుర్చీల కోసం కొట్లాడే పార్టీలని కేవలం పేద ప్రజల కోసం కొట్లాడే పార్టీ పేద వారికి భూమి కోసం కొట్లాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని మన దేశం స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేటికీ మనదేశంలో ఆరు కోట్ల మంది చిన్న పిల్లలు బాల కార్మికులుగా ఉన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని ప్రైవేట్ విద్యను ప్రోత్సహించకుండా ఉండాలని ప్రైవేట్ స్కూలు కోట్ల రూపాయలు దోచుకుంటున్నాయని విద్య ఒక వ్యాపారం అయిపోయిందని ఈ దేశంలో పుట్టిన పేదవాడికి సమానంగా ప్రభుత్వ విద్య అందించాలని కొట్లాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని



కొట్లాడిన పార్టీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కొట్లాడే పార్టీ ఎర్రజెండా పార్టీ అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సంపూర్ణ స్వాతంత్రం కావాలని కొట్లాడి నటువంటి మొట్టమొదటి పార్టీ కమ్యూనిస్టు పార్టీ పరాయి పాలన వద్దు స్వపరిపాలనే ముద్దని ఆనాడు కొట్లాడిందని తెలిపారు. ఇప్పుడు ఉన్నటువంటి పార్టీలు సిపిఐ కి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు లేరని ఎద్దేవా చేస్తున్నాయని ఇప్పటివరకు దేశంలో కమ్యూనిస్టులు పరిపాలించి నటువంటి కేరళ రాష్ట్రం పూర్తి అక్షరాస్యత సాధించిన రాష్ట్రమని అక్కడ ప్రజలకి ఇండ్లు మరియు విద్య వైద్యాన్ని అందించి పేదరికం లేకుండా చేశామని దేశంలో పేదరికం లేని ఒకే ఒక్క రాష్ట్రం కేరళ దాని పరిపాలన చేసింది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఇన్ని దశాబ్దాలుగా పరిపాలిస్తున్న పార్టీలు పేదరికం లేకుండా ఒక్క రాష్ట్రాన్ని చేయలేక పోయాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇందుర్తి మరియు హుస్నాబాద్ ను సాగునీరు కోసం గౌరవెల్లి గండిపల్లి రిజర్వాయర్ల కోసం శంకుస్థాపన చేసి కొట్లాడం జరిగిందని తదనంతరం వచ్చినటువంటి ఎమ్మెల్యేలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా 16 సంవత్సరాలనుండి సాగునీటిని అందించలేకపోయాయని పేర్కొన్నారు. సాగునీరు తాగునీరు రైతులకు గిట్టుబాటు ధర కార్మికులకు వేతనాల గూర్చి నిరుపేదలకు ఇండ్ల స్థలాల గూర్చి పోరాటం చేసే ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలవేన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మారుపాక అనిల్ కుమార్ డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి ఆదరి శ్రీనివాస్ నేదునూరి జ్యోతి కరుణాకర్ తోట బిక్షపతి మద్దె ఎల్లేష్ సదాలక్ష్మి ఉట్కూరి రాములు సంతోష్ లక్ష్మణ్ ఆదిరి రమేష్ మంచాల రమ బోడ బాలరాజు రావుల తిరుపతి సుంచు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.